మన సమగ్ర

# ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | ఆదివారం | 28.06.2026 | సంపుటి : 01 | సంచిక : 173 | పేజీలు : 12 | వెల : 2/- |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| RAJANNA SIRICILLA | SUNDAY | 28.06.2026 | Volume : 01 | Issue : 173 | Pages : 12 | Cost : 2/- |







### ప్రపంచాన్ని ఆకర్శిస్తున్న

## తెలంగాణ రైజింగ్

**• నైపుణ్యాభివృద్ధి ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు: • సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్,జూన్ 27 :** తమ ప్రభుత్వం చేపట్టిన 'తెలంగాణ రైజింగ్' విజన్ దేశీయ, అంతర్జాతీయ సంస్థల దృష్టిని ఆకర్షిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణలో శిక్షణ పొందిన యువతకు ప్రముఖ బహుళజాతి సంస్థల్లో ఉద్యోగాలు లభిస్తున్నా యని వివరించారు. ఈ మేరకు సీఎం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఇటీవల జరిగిన

మిగతా2లో...

### పౌరసత్వానికి, పాస్‌పోర్టుకు

## తేడా తెలియదా?

**• బాధ్యతాయుత పదవిలో ఉన్న ఎంపి ఇలాగేనా వ్యాఖ్యలు**

**• అసదుద్దీన్ వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



**హైదరాబాద్,జూన్ 27 :** ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ భారత పాస్‌పోర్టులు, పౌరసత్వంపై ఇటీవల చేసిన వ్యాఖ్యలు చట్టపరంగా తప్పుదారి పట్టించేవిగా ఉన్నాయని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒక ప్రజాప్రతినిధిగా, న్యాయవాదిగా ఉన్న అసదుద్దీన్‌కు పాస్‌పోర్టుకు, పౌరసత్వానికి మధ్య ఉన్న చట్టపరమైన తేడాలు తెలిసి ఉండాలని ఆయన హితవు పలికారు. రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్నవారు బాధ్యతాయుతంగా మాట్లాడాలని పేర్కొన్న కిషన్ రెడ్డి.. ప్రజలను తప్పుదారి పట్టించే ముందు అసదుద్దీన్ ఒవైసీ పౌరసత్వ చట్టం1955, పాస్‌పోర్ట్ చట్టం1967లను మరోసారి క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సూచించారు. అసదుద్దీన్ వ్యాఖ్యలు చట్టంపై ఆయనకున్న అవగాహన లోపాన్ని, రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్లో

మిగతా2లో...

### పుంజుకుంటున్న

## నైరుతి రనుతుపవనాలు

**- చురకుగా కదులుతున్నాయన్న వాతావరణ శాఖ**



**హైదరాబాద్,జూన్ 27 :** నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించి రోజులు గడుస్తున్నా వర్షాలు లేక తీవ్రమైన ఎండ, ఉక్కపోతతో అల్లాడుతున్న తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం చల్లని కబురు అందించింది. రుతుపవనాలు ఆలస్యంగా పుంజుకోవడంతో రాష్ట్రంలో వర్షపాతం కొరత ఏర్పడింది. అయితే తాజాగా రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయని, దీని ప్రభావంతో తెలంగాణవ్యాప్తంగా రానున్న ఏడు రోజులపాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం ప్రకటించింది. ముఖ్యంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని స్పష్టంచేసింది.

వాతావరణ కేంద్రం తాజా అంచనాల ప్రకారం.. ఇవాళ ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఈ రెండు జిల్లాలకు 'ఎల్లో అలర్ట్' జారీచేశారు. వీటితోపాటు హనుమకొండ,

మిగతా2లో...



## నేడు పల్స్ పోలియో కార్యక్రమం

**చిన్నారులకు పోలియో చుక్కలకు ఏర్పాట్లు**

**హైదరాబాద్,జూన్ 27 :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 28వ తేదీ ఆదివారం పల్స్ పోలియో నిర్వహించనున్నారు. అయిదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పల్స్‌పోలియో చుక్కలు వేయించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 28వ తేదీ నుంచి నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు

మిగతా2లో...

### 14 నైబర్‌హుడ్ సెంటర్లకు

## ఉచిత రవాణా

**- ఈ- ఆటోలను ప్రారంభించిన మంత్రి సీతక్క**



**హైదరాబాద్,జూన్ 27 :** దివ్యాంగుల కోసం రాష్ట్రంలోని 14 నైబర్‌హుడ్ సెంటర్లకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించే లక్ష్యంతో ఈ-ఆటోల పంపిణీని తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది.

మిగతా2లో...



### గోదావరి వరదలపై

## అప్రమత్తం కండి

**గతానుభవాలతో ముందస్తు నష్టనివారణ చర్యలు**

**పుష్కరాల సందర్భంగా గోదావరి తీరం పరిశుభ్రంగా ఉండాలి**

**అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల ఆదేశాలు**

**భద్రాద్రి కొత్తగూడెం,జూన్ 27 :** గోదావరి వరదల వల్ల ప్రజానష్టం, పంట నష్టం లేకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. గోదావరి పరివాహక ప్రాంతం భద్రాచలం, పినపాక

మిగతా2లో...

### అర్హుల ఓట్లు తొలంగించకుండా

## చూసుకోవాలి

**• సర్ కార్యక్రమాన్ని సీరియస్‌గానే తీసుకోవాలి • బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**రంగారెడ్డి,జూన్ 27 :** కార్యకర్తలే కథానాయకులై కదం తొక్కితే ప్రతి బూత్‌లో బీఆర్ఎస్ పార్టీకే మెజారిటీ వస్తదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం,ఎస్ఐఆర్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని కార్యకర్తలు అత్యంత సీరియస్‌గా తీసుకోవాలన్నారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. డిజిటల్ రూపంలో పార్టీ సభ్యత్వ నమోదును పెద్దఎత్తున విజయవంతం చేయండిప్రతి కార్యకర్తకు పార్టీ తరఫున ప్రత్యేక గుర్తింపు కార్డును ఇస్తామన్నారు. ఈ గుర్తింపు కార్డుతో కార్యకర్తలు ఎక్కడికెళ్లినా

మిగతా2లో...



### ఆర్టీసీ కార్మికుల హామీలను

## నెరవేరుస్తున్నాం

**వాస్తవాలను వక్రీకరించే ప్రయత్నం తగదు**

**మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ**

**హైదరాబాద్,జూన్ 27 :** తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శనివారం ఉదయం మీడియాతో మాట్లాడుతూ... 32 డిమాండ్లలో 29 పరిష్కారానికి చర్యలు పూర్తి

మిగతా2లో...

## రెండేళ్లలో 500 నగరాలకు భారత్ ట్యాక్సీ సేవలు

**- గుజరాత్‌లో ట్యాక్సీ సేవలు ప్రారంభించిన అమిత్ షా**




**గాంధీనగర్,జూన్ 27 :** రెండేళ్లల్లో 500 నగరాలకు ఈ ట్యాక్సీ సేవలు విస్తరిస్తాయని హోం మంత్రి అమిత్ షా చెప్పారు. గుజరాత్‌లో తాజాగా భారత్ ట్యాక్సీ సేవలను ఆయన ప్రారంభించారు. కోఆపరేటివ్ మోడల్‌లో డ్రైవర్లే భాగస్వాములుగా ఉండే ఈ యాప్ ప్రారంభ వేడుకల్లో హోం మంత్రి ప్రసంగిస్తూ ట్యాక్సీ సేవలు ప్రస్తుతం నిత్యావసరంగా మారాయని అన్నారు. భారత్ ట్యాక్సీలో ఇలాంటి శ్రమదోపిడీ ఉండదని హోం మంత్రి హామీ ఇచ్చారు. ఒక న్యాయమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తుందని అన్నారు. ఇటీవల కాలంలో ఈ రంగం గణనీయంగా విస్తరించిందని అన్నారు. ప్రస్తుతం ద్విచక్రవాహనాలు కూడా బైక్ ట్యాక్సీలుగా కుంభమేళా లాంటి భారీ ఈవెంట్స్‌లో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా ప్రైవేటు రైడ్ హెయిలింగ్ యాప్స్‌పై

మిగతా2లో...



## సీషెల్స్ చేరుకున్న ప్రధాని మోడీ

**ఘనంగా స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు**

**న్యూఢిల్లీ,జూన్ 27 :** భారత ప్రధాని మూడు రోజుల పర్యటన నిమిత్తం సీషెల్స్ వెళ్లారు. శనివారం సాయంత్రం సీషెల్స్ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. అక్కడ ఆయనకు ఘన స్వాగతం లభించింది. ప్రవాస భారతీయులు.. భారతీయ సంప్రదాయ నృత్యాలతో ఆ యనకు స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్టులోని

మిగతా2లో...

## మరో పేపర్ లీక్ బట్టబయలు

**• మహారాష్ట్రలో 24 గంటలముందే టెట్ పేపర్ లీక్**

**• నేటి టెట్ పరీక్షను రద్దు చేసిన అధికారులు**



**ముంబై,జూన్ 27 :** దేశంలో పరీక్ష పేపర్ల లీకేజీల పర్వం కొనసాగుతూనే ఉంది. తాజాగా మహారాష్ట్రలో 'ఉపాధ్యాయ అర్హత పరీక్ష' టెట్ పేపర్.. పరీక్షకు 24 గంటల ముందే లీక్ కావడం కలకలం రేపింది. ఆదివారం జరగాల్సిన ఈ పరీక్షను పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు మహారాష్ట్ర పరీక్షల మండలి ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. పరీక్షల ప్రక్రియలో పారదర్శకత, నమ్మకత్వాన్ని కాపాడేం దుకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు మండలి స్పష్టం చేసింది. విశ్వసనీయ సమాచా రం ప్రకారం.. థానే రీజియన్ పరిధిలో టెట్ క్వశ్చన్ పేపర్ లీక్ అయినట్లు

మిగతా2లో...

## పౌరసత్వానికి, పాస్‌పోర్టుకు తేడా తెలియదా?

(మొదటి పేజీ తరువాయి)

అయోమయం సృష్టించే ప్రయత్నాన్ని సూచిస్తున్నాయని మండిపడ్డారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇచ్చిన వివరణను కొందరు తప్పుగా చిత్రీకరిస్తున్నారని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. విదేశాంగ శాఖ వివరణ ప్రకారం భారత పాస్‌పోర్టు విలువలేనిదని అర్థం కాదని, పాస్‌పోర్టు ఒక్కటే భారత పౌరసత్వానికి తుది, ఖచ్చితమైన ఆధారం కాదని మాత్రమే ప్రభుత్వం పేర్కొందని ఆయన వివరించారు. భారత పౌరసత్వం అనేది ఎల్లప్పుడూ భారత రాజ్యాంగం , పౌరసత్వ చట్టం1955 ప్రకారమే నిర్ణయించబడుతుందని స్పష్టం చేశారు. పాస్‌పోర్ట్ చట్టం1967 ప్రకారం పాస్‌పోర్టు అనేది ప్రధానంగా విదేశీ ప్రయాణాల కోసం ఉపయోగించే ఒక పత్రం మాత్రమేనని కేంద్ర మంత్రి తెలిపారు. ఆ చట్టంలోని సెక్షన్ 20 ప్రకారం.. ప్రజాహితం దృష్ట్యా భారత పౌరుడు కాని వ్యక్తికి కూడా కేంద్ర ప్రభుత్వం పాస్‌పోర్టు లేదా ట్రావెల్ డాక్యుమెంట్‌ను జారీ చేసే ప్రత్యేక అధికారాన్ని కలిగి ఉంటుందని గుర్తుచేశారు.

గతంలో కూడా ఇటువంటి ప్రత్యేక సందర్భాలు ఉన్నాయని, అందువల్ల పాస్‌పోర్టును మాత్రమే పౌరసత్వానికి తుది ప్రాతిపదికగా పరిగణించలేమని చెప్పారు. ఇది ఇప్పటికప్పుడు తెచ్చిన కొత్త నిబంధన కాదని, 1967లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఈ చట్టం అమల్లోకి వచ్చిందని తెలిపారు. దాదాపు 60 ఏళ్లుగా అమల్లో ఉన్న చట్టపరమైన అంశాన్ని ఇప్పుడు మోదీ ప్రభుత్వంపై నెట్టడం అవగాహన లోపమో, లేదా వాస్తవాలను దాచిపెట్టే కుట్రో అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పౌరసత్వ చట్టం1955 ప్రకారం ఒక వ్యక్తికి భారత పౌరసత్వం అనేది జననం, వంశపారం పర్యం, నమోదు లేదా నేచురలైజేషన్ పక్రియల ద్వారా మాత్రమే లభిస్తుందని కిషన్ రెడ్డి వివరించారు. గతంలో 2013లో బొంబాయి హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ.. పాస్‌పోర్టు, జనన ధృవీకరణ పత్రం వంటి పత్రాలు మాత్రమే పౌరసత్వాన్ని నిరూపించడానికి పూర్తిగా సరిపోవని న్యాయస్థానం స్పష్టం చేసిందని, దేశంలోని ఇతర హైకోర్టులు కూడా ఇదే సూత్రాన్ని అనుసరించాయని గుర్తుచేశారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎలాంటి కొత్త విధానాన్ని లేదా నిబంధనను ప్రకటించలేదని, దేశ చట్టాలు, న్యాయస్థానాలు ఇప్పటికే స్పష్టం చేసిన పాత అంశాన్నే మరోసారి పునరుద్ఘాటించిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## పుంజుకుంటున్న నైరుతి రనుతుపవనాలు

(మొదటి పేజీ తరువాయి)

జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, కుమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి తదితర జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు పడతాయని తెలిపింది. ఈ సమయంలో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షసూచన నేపథ్యంలో వాతావరణ శాఖ తెలంగాణకు 'ఆరెంజ్ అలర్ట్' జారీచేసింది. జూలై 2వ తేదీ వరకు వర్షాలు కొనసాగుతాయని పేర్కొన్నది. ఉత్తర, మధ్య, తూర్పు తెలంగాణ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, ఒకటి రెండు ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. అదే సమయంలో దక్షిణ తెలంగాణ జిల్లాల్లో మాత్రం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలే నమోదయ్యే సూచనలు ఉన్నాయని వివరించింది. ఇక రాజధాని హైదరాబాద్‌లోనూ వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై ఉండటంతో ఉక్కపోత నుంచి నగరవాసులకు ఉపశమనం లభించింది. ఇవాళ మధ్యాహ్నం తర్వాత తేలికపాటి జల్లులతో ప్రారంభమై, సాయంత్రం 6 గంటల తర్వాత వర్షం తీవ్రత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రాత్రి వేళ నగరంలో భారీ వర్షం కురిసే సూచనలు ఉన్నాయని పేర్కొన్నారు. వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, ప్రధాన రహదారులపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, ప్రయాణాలను ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని సూచించారు.

## అర్హుల ఓట్లు తొలగించకుండా చూసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

గౌరవం లభిస్తదన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల యుద్ధానికి? ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహేశ్వరంలో బీఆర్ఎస్ కార్యకర్తల జోష్ చూస్తుంటే.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచిపోయిన భావన కలుగుతోందని.. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయిపోయారని అనిపిస్తోందన్నారు. మహేశ్వరంలో మరోసారి సబితమ్మ గెలుపు తథ్యమని తేలిపోయింది. అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడొచ్చినా.. కాంగ్రెస్ బంగాళాఖాతంలో కలిసేది పక్కా . బ్రహ్మాండంగా బీఆర్ఎస్ గెలిచేది పక్కా.. రాష్ట్రంలో గులాబీ జెండా ఎగిరేది పక్కా తెలంగాణ నలుదిశలా ఒకే నినాదం మారుమోగుతోంది. అదే కాంగ్రెస్ పోవాలె.. కేసీఆర్ రావాలే. రాష్ట్రంలో వికాసం పోయింది.. విధ్వంసం, విషాదం మాత్రమే మిగిలిందన్నారు. కేసీఆర్ కిట్ పోయింది.. కరెంటు కోతల కాలం వచ్చింది.రైతుబంధు పోయింది.. రాహుల్ బంధు వచ్చింది. రాష్ట్రంలో సంక్షేమ పథకాల పాతర.. కుంభకోణాల జాతర నడుస్తోంది. సీఎంగా రేవంత్ ఉన్నా.. ప్రజలు కేసీఆర్ తలుచుకుంటున్నరని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణలో ఉద్యమంలో మహేశ్వరం ముద్దుబిడ్డ సిరిపురం యాదయ్య ఓయూ వద్ద రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేశారు. ఎంతోమంది అమరవీరుల త్యాగాల స్ఫూర్తితోనే.. పదేళ్ల పాలన సాగింది. ప్రజాసంక్షేమం.. ప్రగతిపథం.. రెండు జోడెడ్లలా ముందుకు సాగాయి. ఇవాళ బీఆర్ఎస్ ఓడిపోవడం వల్ల ఎవరు నష్టపోయారో ఆలోచించండి. కేసీఆర్‌కు పదవులు కొత్త కాదు. ఎన్నో పదవులను

## గోదావరి వరదలపై అప్రమత్తం కండి

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గాల్లో వరదల పట్ల జిల్లా యంత్రాంగాన్ని సన్నద్ధం చేశామని తెలిపారు. కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గోదావరి వరదల నేపథ్యంలో ముందస్తు ప్రణాళికపై శనివారం జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.వరదల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. గోదావరి వరదల సన్నద్ధతపై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశంలోపలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాను పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గత వరదల అనుభవాలను పరిగణలోకి తీసుకుని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని దిశానిర్దేశర చేశారు. వరదల వల్ల రహదారులు బ్లాక్ అయ్యే గ్రామాలను గుర్తించాలని సూచించారు. అత్యవసర వైద్యసేవలు, నిత్యావసర వస్తువుల రవాణాకు అడ్డంకులు లేకుండా యాక్షన్ ఎ÷-లాన్ ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుధ్య పనులను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. తాగునీరు, వైద్యం వంటి అత్యవసర సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ సమీక్షకు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏపీఓ రాహుల్, మేయర్ మూడ్ గణెళిశ్, ప్రభుత్వ శాఖల అధికారులు హాజరయ్యారు.

## ఆర్టీసీ కార్మికుల హామీలను నెరవేరుస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

అయ్యాయన్నారు. 11శాతం పీఆర్సీ జులై జీతాల నుంచే అమలు చేయనున్నట్లు తెలిపారు. గుర్తింపు సంఘాల ఎన్నికలను త్వరలో నిర్వహిస్తామన్నారు. విలీన కమిటీలో కార్మిక ప్రతినిధులకు చోటు కల్పిస్తామని చెప్పారు. గుర్తింపు సంఘం ఎన్నికల తర్వాతే విలీన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. విలీన పక్రియపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళ్తుందన్నారు. కార్మికులను తప్పుదోవ పట్టించే ప్రచారాలను నమ్మొద్దన్నారు. ఎన్నికల నోడల్ అధికారిగా జేఎల్‌సీ సునీత నియామకం జరిగిందన్నారు. ఏపీ తరహా ఇబ్బందులు రాకుండా విలీన విధివిధానాలను రూపొందించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కొంతమంది కార్మిక సంఘాల నాయకులు వాస్తవాలను వక్రీకరిస్తూ కార్మికులను, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం బాధాకరమని ఆయన అన్నారు. ఆర్టీసీ సమ్మె సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ , శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో లతో కలిసి చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు తో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారులు ÷నాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్, లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిషోర్ , ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి ,ఇతర ఆర్టీసీ ఉన్నతాధికారులు, ప్రతి కార్మిక సంఘం నుంచి ఇద్దరు చొప్పున దాదాపు 30 మంది కార్మిక సంఘాల ప్రతినిధులతో సుదీర్ఘంగా 14 గంటల పాటు చర్చించి అందరి ఆమోదంతో ఏకగ్రీవ నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి గుర్తుచేశారు. సమావేశంలో మొత్తం 32 డిమాండ్లలో 29 అంశాలు ఆర్టీసీ యాజమాన్యం పరిధిలో, మూడు అంశాలు ప్రభుత్వ పరిధిలో ఉన్నట్లు నిర్ణయించడం జరిగిందన్నారు. యాజమాన్యం పరిధిలో ఉన్న 29 అంశాల పరిష్కారానికి ఈడి ల కమిటీ ద్వారా ఇప్పటికే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పరిధిలో ఉన్న మూడు కీలక అంశాలైన ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికలు, 2021 పీఆర్సీ, ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం. పీఆర్సీ విషయంలో ప్రభుత్వం ప్రకటించిన 11 శాతం జూలై నెల జీతాల నుంచే అమల్లోకి రానుందని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల మొదటి డిమాండ్ ఆర్టీసీ గుర్తింపు సంఘాలు ఎన్నికలు అని ఇప్పుడు మాట మార్చి ప్రజలను,కార్మికులను పక్కదోవ పట్టించడం సరికాదన్నారు. ఆర్టీసీ విలీనానికి సంబం ధించి విధివిధానాలు రూపొందించే అధికారుల కమిటీలో కార్మిక ప్రతినిధులు తప్పనిసరిగా ఉండాలని సమావేశంలో కార్మికులు ఏకగ్రీవంగా నిర్ణయించారని మంత్రి పేర్కొన్నారు. అయితే ఆ కమిటీలో ఉండే కార్మిక నాయకులు గుర్తింపు పొందిన సంఘం నుంచి ఉండాలంటే ముందుగా గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించాలనే నిర్ణయం అందరి సమక్షంలో తీసుకున్నామని వెల్లడించారు.

## అజిత్ రెడ్డికి మెట్రో అడిషన్ ఎండిగా అదనపు బాధ్యతలు

### - ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం



**హైదరాబాద్,జూన్ 27 :** సీనియర్ ఐఏఎస్ అధికారి అజిత్ రెడ్డికి తెలంగాణ ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుతం ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓగా కొనసాగుతున్న ఆయనను హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ అదనపు మేనేజింగ్ డైరెక్టర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తాజా ఉత్తర్వుల ప్రకారం.. ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓగా తన బాధ్యతలను కొనసాగిస్తూనే హైదరాబాద్ మెట్రో రైల్ అదనపు ఎండీగా కూడా అజిత్ రెడ్డి విధులు నిర్వర్తించనున్నారు. అజిత్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి బదిలీ చేసిన విషయం తెలిసిందే. బదిలీ అనంతరం తాజాగా ఆయనకు హైదరాబాద్ మెట్రో రైల్‌లో కీలక అదనపు బాధ్యతలు అప్పగించడం ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా.. ప్రస్తుతం హెచ్ఎంఆర్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్‌గా సర్ఫరాజ్ అహ్మద్ కొనసాతున్నారు. మెట్రో రైల్ ప్రాజెక్టుల నిర్వహణ, విస్తరణ పనులు వేగవంతం చేయడంతో పాటు పరిపాలనా వ్యవహారాల్లో సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఈ నియామకం దోహదపడుతోందని ప్రభుత్వం భావిస్తోంది.

## ప్రపంచాన్ని ఆకర్శిస్తున్న తెలంగాణ రైజింగ్

(మొదటి పేజీ తరువాయి)

నియామకాల్లో ష్నైడెర్ ఎలక్ట్రిక్ సంస్థలో 47 మంది యువకులు ఉద్యోగాలు పొందారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పుణెలోని టాటా మోటార్స్ యూనిట్‌లో 36 మంది విద్యార్థులు ఎంపికయ్యారని చెప్పుకొచ్చారు. అలాగే ఫాక్స్‌కాన్ సంస్థకు చెందిన ఆపిల్ ఐఫోన్ విభాగంలో 14 మంది మహిళా విద్యార్థినులు ఉద్యోగాలు సాధించారని తెలిపారు. బ్లూ కాలర్ ఉద్యోగాల రంగంలో తెలంగాణను దేశానికే కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ అందిస్తూ, ఉద్యోగ కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో అందుబాటులో ఉన్న నైపుణ్యవంతమైన మానవ వనరులు, పారిశ్రామిక అనుకూల విధానాలు, మెరుగైన మౌలిక వసతులు ప్రపంచస్థాయి సంస్థలను ఆకర్షిస్తున్నాయని సీఎం తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టి ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశముందని సీఎం రేవంత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## నేడు పల్స్ పోలియో కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి)

పూర్తయ్యాయి. రాష్ట్రంలోని నవజాత శిశువులు మొదలుకుని 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. జూన్ 28న రాష్ట్రవ్యాప్తంగా పోలియో బూత్‌లలో డ్రాప్స్ వేస్తారు. ఈ నెల 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి మిగతా చిన్నారులకూ పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లో పట్టణ ప్రాంతాలు అధికంగా ఉండటంతో జులై 1న అదనంగా మరో రోజు కార్యక్రమం కొనసాగుతుంది. ఇకపోతే కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇప్పటికే ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలోని 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఒక్కరు కూడా మిగిలిపోకుండా బూత్‌లు, మొబైల్ బృందాలు, ఇంటింటి సర్వేల ద్వారా పోలియో డ్రాప్స్ అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వలస కార్మికుల పిల్లలు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లోని బస్తీలు, కొత్త కాలనీలు, , గిరిజన ప్రాంతాల్లోని చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమం, మున్సిపల్, పంచాయతీరాజ్, విద్యాశాఖ, ఆర్టీసీ తదితర శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. తెలంగాణలో చివరి పోలియో కేసు 2007లో నమోదైందని, పోలియో రహిత హోదాను ఉమ్మడి రాష్ట్రంలోనే సాధించామని ఈ సందర్భంగా అధికారులు గుర్తు చేశారు.

## 14 నైబర్‌హుడ్ సెంటర్లకు ఉచిత రవాణా

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. హెలెన్ కెల్లర్ జయంతి సందర్భంగా దివ్యాంగుల రవాణా సదుపాయాలను మెరుగుపరిచే లక్ష్యంతో ఈ-ఆటోలను పంపిణీ చేయడం శుభపరిణామమని మంత్రి సీతక్క అన్నారు. దివ్యాంగులు జీవితాన్ని సవాల్‌గా స్వీకరిస్తే అసాధారణ విజయాలను సాధించగలరని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, వారి అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. 'వైకల్యం అనేది కేవలం శారీరక లోపమే. మానవత్వంలేని వారే అసలైన దివ్యాంగులు. ఇతరులను అవమానించే అహంకారం కూడా ఒక రకమైన వైకల్యమే. పుట్టుకతో వచ్చిన లోపాలను తల్లిదండ్రుల ప్రోత్సాహం, సరైన శిక్షణ, సమాజం సహకారంతో అధిగమించవచ్చు. చూపు, వినికిడి లేకపోయినా హెలెన్ కెల్లర్ ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచారు' అని అన్నారు.'దివ్యాంగులను చీదరించకుండా వారికి అవకాశాలు కల్పిస్తే అన్ని రంగాల్లో అద్భుతంగా రాణిస్తారు. బ్రెయిలీ వంటి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అనేక మంది దివ్యాంగులు తమ లక్ష్యాలను చేరుకుంటున్నారు. తల్లిదండ్రులపై ఉన్న ఆర్థిక, రవాణా భారాన్ని తగ్గించడానికే ఈ-ఆటోల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాం' అని సీతక్క చెప్పారు. ఈ సందర్భంగా ఐఓసీఎల్‌కు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సీషెల్స్ చేరుకున్న ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

జనం మోదీ, మోదీ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సీషెల్స్ ఎయిర్‌పోర్టులో తనకు లభించిన ఘన స్వాగతంపై ప్రధాని మోదీ ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. పోస్టులో.. 'అద్భుతమైన సాంస్కృతిక అనుబంధం. సీషెల్స్ ఎయిర్‌పోర్టులో లభించిన స్వాగతంలో కచ్ డ్యాన్స్ కూడా భాగమైంది. మన ప్రవాస భారతీయులు భారతదేశంలోని వివిధ ప్రాంతాల సంస్కృతులను కాపాడుకుంటున్న తీరు నిజంగా అభినందనీయం' అని పేర్కొన్నారు.

ఇక, పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య జరిగిన పలు ఒప్పందాలపై ప్రధాని మోదీ సంతకాలు చేశారు. అనంతరం బొటానికల్ గార్డెన్‌కు వెళ్లారు. 194 ఏళ్ల తాబేలును వీక్షించారు. ఆ తర్వాత ప్రవాస భారతీయులతో మోదీ సమావేశం అయ్యారు.

## రెండేళ్లలో 500 నగరాలకు భారత్ ట్యాక్సీ సేవలు

(మొదటి పేజీ తరువాయి)

కూడా విమర్శలు గుప్పించారు. కార్పొరేట్ యాప్‌లు ఒక క్రమపద్ధతితో శ్రమదోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. రవాణా ఆపరేటర్లను డ్రైవర్లుగా పిలవడం కంటే సారథులని పిలుస్తానని చెప్పారు. ప్రైవేటు ఆపరేటర్లే అధిక శాతం లాభాలు దండుకుని వర్కర్లను వేధించిన ఘటనలు ఉన్నాయని అన్నారు. వినియోగదారులు, డ్రైవర్లకు ఎలాంటి నష్టం చేకూర్చని వ్యవస్థ ఇదేనని అన్నారు. ఇప్పటికే 7 లక్షల మంది డ్రైవర్లు ఈ యాప్‌లో భాగస్వాములయ్యారని అన్నారు. సుస్థిర ఆర్థిక భద్రతను సొంతం చేసుకున్నారని అన్నారు. భారత్ ట్యాక్సీలో రేట్లు ఎక్కువగా ఉన్నాయన్న వాదనలను కూడా హోం మంత్రి కొట్టిపారేశారు. ప్రత్యర్థి యాప్‌లు కావాలనే వ్యూహాత్మకంగా తమ ధరలను తగ్గిస్తున్నాయని కూడా హోం మంత్రి ఆరోపించారు. ఈ యాప్‌ను మార్కెట్ నుంచి తప్పించేందుకు ఈ వ్యూహాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. 'వాళ్లు ఇలా ఎంతకాలం చేయగలరు? భారత్ ట్యాక్సీ అలసిపోదు, యుద్ధ మైదానాన్ని వీడదు. నిలిచి పోరాడుతుంది. విజయం సాధిస్తుంది' అని అన్నారు. భారత్ ట్యాక్సీ దీర్ఘకాలిక అభివృద్ధికి సారథులు (డ్రైవర్లు), వినియోగదారులే బాధ్యులని అన్నారు. ఇతర కోఆపరేటివ్ సంస్థలు విజయం సాధించిన వైనాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు.

## మరో పేపర్ లీక్ బట్టబయలు

(మొదటి పేజీ తరువాయి)

శనివారం తెల్లవారుజామున పోలీసులకు ముందస్తు సమాచారం అందింది. దీనిపై వెంటనే స్పందించిన భివండీ పోలీసులు ఒక రహస్య స్థావరంపై దాడి చేశారు. అక్కడ కొందరు వ్యక్తులు సీల్డ్ టెట్ క్వశ్చన్ పేపర్ ప్యాకెట్‌కు సంబంధించిన పేజీలను కలిగి ఉండడాన్ని గుర్తించారు. వెంటనే పరీక్షల మండలి అధికారులను పిలిపించి ఆ పేజీలను అసలు ప్రశ్నపత్రంతో సరిపోల్చి చూశారు. అవి లీక్ అయిన ఒరిజినల్ పేపరేనని తేలడంతో భివండీ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారంలో పోలీసులు పలువురిని అదుపు లోకి తీసుకుని విచారిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,028 కేంద్రా లలో రేపు (ఆదివారం) జరగా ల్సిన ఈ పరీక్ష కోసం సుమారు 4.28 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్ష కోసం అన్ని ఏర్పాట్లు చేసుకుని, కేంద్రాలకు బయలుదేరే సమయానికి పేపర్ లీక్ కారణంగా పరీక్ష వాయిదా పడడంతో లక్షలాది మంది అభ్యర్థులు తీవ్ర నిరాశకు, ఆందోళనకు గురవుతున్నారు.

## జోగిపేట నూతన ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



**మన సమగ్ర ప్రజావాణి జూన్ 27 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** జోగిపేట పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై గిరిశ్రీకాంత్ ను చింతకుంట గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాదయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మల్లయ్య, మైనారిటీ కాంగ్రెస్ నాయకుడు చోటు ఖాన్, కాంగ్రెస్ నాయకుడు రాజు,ఇతర నాయకులు పాల్గొని ఎస్సైకి శాలువాతో సన్మానించి మిఠాయిలు అందజేశారు.ఈ సందర్భంగా నూతన ఎస్సైకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## లో వోల్టేజ్ సమస్యతో కోదాడ 22వ వార్డు ప్రజల అవస్థలు.. పట్టించుకోని విద్యుత్ అధికారులు!



**కోదాడ, జూన్ 27/ప్రజావాణి ప్రతినిధి** సూర్యాపేట జిల్లా కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు లో శక్తి సాగర్ వాటర్ ప్లాంట్ వీధిలో గత కొన్ని రోజులుగా తీవ్రమైన లో వోల్టేజ్ సమస్య వేధిస్తోందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరెంట్ వోల్టేజ్ ఎప్పుడు చూసినా చాలా తక్కువగా ఉండటం వల్ల ఇళ్లలో కనీసం ఫ్యాన్లు, లైట్లు కూడా తిరగడం లేదని వారు వాపోతున్నారు.ముఖ్యంగా రాత్రి సమయాల్లో వోల్టేజ్ మరీ పడిపోతుండటంతో ఉక్కపోత భరించలేక చిన్న పిల్లలు, వృద్ధులు, రోగులు నిద్రలేక తీవ్ర నరకం చూస్తున్నారని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వోల్టేజ్ హెచ్చుతగ్గుల కారణంగా ఇళ్లలోని ఫ్రిడ్జ్లు, టెలివిజన్లు, వాటర్ మోటార్లు వంటి విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోతున్నాయని, దీనివల్ల తమకు వేల రూపాయల నష్టం వాటిల్లుతోందని ఆవేదన చెందుతున్నారు.ఈ తీవ్రమైన సమస్యపై స్థానిక విద్యుత్ శాఖ అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ, వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు. తమ వీధికి అదనంగా ఒక కొత్త హై-కెపాసిటీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి, ఈ లో వోల్టేజ్ సమస్య నుండి శాశ్వత విముక్తి కల్పించాలని 'ప్రజావాణి' పత్రిక ద్వారా ప్రభుత్వాన్ని మరియు విద్యుత్ శాఖ అధికారులను వేడుకుంటున్నారు.

## శని త్రయోదశి సందర్భంగా శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్



**ప్రజావాణి వేములవాడ టౌన్ 27 జూన్ 2026** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో శని త్రయోదశి సందర్భంగా విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్. ఆలయానికి విచ్చేసి శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ కు,ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభంతో, స్వస్తివాచనంతో ఘన స్వాగతం పలికారు.శని త్రయోదశి సందర్భంగా ఆలయంలోని నవగ్రహ మండపంలో శనీశ్వర స్వామివారికి నువ్వుల నూనెతో తైలాభిషేకం నిర్వహించారు. అనంతరం నల్ల వస్త్రం సమర్పించి, నవధాన్యాలతో ప్రత్యేక పూజలు చేసి శని దోష నివారణ కోసం ప్రత్యేక అర్చనలు నిర్వహించారు.అనంతరం ఆలయ మండపంలో అర్చకులు, వేద పండితులు ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ కు,స్వామివారి తీర్థప్రసాదం, శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని అందించి వేదాశీర్వచనాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) శ్రీమతి రమాదేవి గారు, సహాయ కార్యనిర్వహణాధికారులు (ఏఈఓలు) జి. శ్రావణ్ కుమార్, జి. అశోక్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, నూగూరి నరేందర్, ఆలయ ఉద్యోగులు, అర్చకులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

## 30 ఏళ్ల కల నెరవేరింది.

- రెండో వార్డ్ ప్రజల సంతోషం.
- సర్పంచ్ కృష్ణవేణి నరేష్ రావు.



**మన ప్రజావాణి. మంతిని ప్రతినిధి.** మంతిని మండలం దుబ్బ పల్లి గ్రామంలోని రెండో వార్డులో 30 సంవత్సరాలు నుండి రోడ్డు లేక వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ముఖ్యంగా వర్షాకాలం వస్తే చాలు దారి మొత్తం బురదమయంగా మారి నడిచి వెళ్లడం చాలా కష్టంగా మారింది విద్యార్థులు వృద్ధులు గర్భిణీలు ప్రతిరోజు నడవాలంటే ఇబ్బందులు పడుతున్నారు వర్షం పడితే చాలు ప్రతిసారి రహదారిపై నీరు నిల్వ ఉండడంతో వాహనాలు రాకపోకలు కూడా అంతరాయం కలుగుతుంది ఈరోజు ఐటీ మినిస్టర్ సహకారంతో గ్రామ సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి నరేష్ రావు రెండో వార్డులో సీసీ రోడ్డు ప్రారంభించారు రోడ్డు ప్రారంభించేసరికి ప్రజలు సర్పంచ్కు కృతజ్ఞతలు తెలియజేశారు 30 సంవత్సరాల మా బాధను అర్థం చేసుకొని మాకు రోడ్డు వేసినందుకు రెండోవాడు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు

## పెద్దపల్లిలో స్మోకింగ్ జోన్లపై ప్రత్యేక తనిఖీలు

- సి ఐ ప్రవీణ్ కుమార్






**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి** పెద్దపల్లి సీఐ ఆధ్వర్యంలో, పెద్దపల్లి పట్టణంలోని స్మోకింగ్ జోన్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించబడ్డాయి.ప్రజా ప్రదేశాల్లో ధూమపానం చేస్తున్న వ్యక్తులపై కాట్ప (సిగరెట్స్ అండ్ ఒథెర్ తోభాకో ప్రొడక్ట్స్ యాక్ట్ నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేసి జరిమానాలు విధించారు.అదేవిధంగా, సంబంధిత దుకాణాల యజమానులకు పొగాకు ఉత్పత్తుల విక్రయం, ప్రజా ప్రదేశాల్లో ధూమపాన నిషేధం, చట్టపరమైన నిబంధనలపై అవగాహన కల్పిస్తూ కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ తనిఖీల్లో పెద్దపల్లి టౌన్ పోలీసు సిబ్బంది, పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ పునరుద్ధరణ పనులు ప్రారంభం..

- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాస్త్రోక్తంగా పనులు చేపట్టాలి.
- భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు -- జిల్లా కలెక్టర్ అంకిత్













**భద్రాచలం మన ప్రజావాణి (జూన్ 27):** భారతదేశంలో దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం పునరుద్ధరణ పనులు ఆగమ శాస్త్ర ప్రకారం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఘనంగా ప్రారంభించడం జరిగిందని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అంటారు. శనివారం రోజు భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఆలయ పునరుద్ధరణ పనులు జిల్లా కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట, వేద పండితుల మంత్రోచ్చారణలతో శాస్త్రోక్తంగా ఉదయం 7.30 గంటలకు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ప్రసిద్ధిగాంచిన భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి దేవస్థానం మాడవీధులు భక్తులకు సౌకర్యంగా ఉండేలా నిర్మాణాలు చేపట్టి, దేవస్థానమును టెంపుల్ సిటీగా రూపొందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 540 కోట్ల రూపాయలను మంజూరు చేసి, శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం జరిగిన రోజునే రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులు మీదుగా శంకుస్థాపన చేయించడం జరిగిందని, మొదటి విడతగా 350 కోట్లు విడుదల కాగా ప్రస్తుతం 200 కోట్లతో పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన ఈ దేవస్థానానికి భక్తులు అధికంగా వస్తున్నందున వారు ఎటువంటి ఆటంకాలు లేకుండా దర్శనం చేసుకునేలా సౌకర్యాలు కల్పిస్తూ, పునరుద్ధరణ పనులు జరిపించడం జరుగుతుందని, 2027 జూన్ మాసంలో ప్రారంభమయ్యే గోదావరి పుష్కరాల నాటికి పూర్తిస్థాయిలో, దేవస్థానం పునరుద్ధరణ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవంగా వెలుగొందుతున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయం ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని అన్నారు. ఆలయ పునరుద్ధరణ పనులను ఆగమ శాస్త్ర నిబంధనలకు అనుగుణంగా, సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్త పద్ధతిలో నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పునరుద్ధరణ పనుల సందర్భంగా ఆలయ పవిత్రతకు, ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ఎలాంటి భంగం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి నిర్మాణ ప్రక్రియను వేద పండితులు, ఆగమ శాస్త్ర నిపుణుల సూచనల మేరకు చేపట్టాలని పేర్కొన్నారు. అదేవిధంగా, పనుల కారణంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. స్వామివారి దర్శనం, నిత్య పూజలు, అర్చనలు, ఇతర సేవలు నిరంతరాయంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తుల రాకపోకలు, క్యూ లైన్లు, తాగునీరు, పరిశుభ్రత, భద్రత తదితర అంశాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పునరుద్ధరణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ, నిర్ణీత గడువులో పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర రావు, ఇరిగేషన్ ఈఈ జానీ, భద్రాచలం డిప్యూటీ తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, సర్పంచ్ పూణేం కృష్ణ, ఈవో గ్రామపంచాయతీ శ్రీనివాస్, వేద పండితులు, దేవస్థానం అధికారులు, ఇంజినీరింగ్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి వరదలపై ముందస్తు చర్యలు చేపట్టాలి.. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

- గోదావరి వరదల సన్నద్ధతపై జిల్లా అధికారులతో సమీక్ష
- పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాను పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దాలని పిలుపు
- వరదల సన్నద్ధతలో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉన్నాయి.. జిల్లా కలెక్టర్ అంకిత్









**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (జూన్ 27):** గోదావరి నదిలో వరదల నేపథ్యంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శనివారం రోజు ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి గోదావరి వరదల సన్నద్ధతపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ అంకిత్ వరదల సన్నద్ధతలో భాగంగా జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలను మంత్రికి వివరించారు. జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు ఈ ఏడాది నుంచి మండల స్థాయిలో తహసీల్దార్ కార్యాలయాల్లో మండల ఎమర్జెన్సీ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో వరదల సమయంలో చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలను గుర్తించి, వైద్యం, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, ఇరిగేషన్, ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ తదితర శాఖల ద్వారా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు. అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా ఆదేశాలు జారీ చేసి, క్విక్ రెస్పాన్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ గోదావరి వరదల సమయంలో ప్రజల ప్రాణ,ఆస్తి రక్షణకు పోలీసు శాఖ పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉందన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, రెవెన్యూ,ఎస్‌డీఆర్ఎఫ్,ఎన్‌డీఆర్ఎఫ్ తదితర శాఖలతో సమన్వయంగా సహాయక చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజలు అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎలినోవో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రతి శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వరదల అనంతరం అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుధ్య చర్యలను ముమ్మరం చేయాలని, వైద్యశాఖ అధికారులు అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. భద్రాచలం పట్టణంలో గోదావరి నీరు చేరకుండా, వర్షపు నీరు వేగంగా నదిలోకి వెళ్లేలా పంపింగ్ మోటార్లను సిద్ధంగా ఉంచాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. తాగునీరు, వైద్యం వంటి అత్యవసర సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు వ్యవసాయ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు అందించాలని అన్నారు. గిరిజన రైతులు ఉద్యానవన పంటల సాగుపై దృష్టి సారించేలా అవగాహన కల్పించాలని, ఎరువులు, ముఖ్యంగా యూరియా వినియోగంపై శాస్త్రీయ అవగాహన కల్పించాలని సూచించారు. వనమహోత్సవంలో భాగంగా జాతీయ రహదారుల వెంట విస్తృతంగా మొక్కలు నాటాలని, వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాను పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లాలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి పనులు, పుష్కరాల ఏర్పాట్లు ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్నందున అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా మంత్రి భద్రాచలం--కూనవరం రహదారిపై చేపడుతున్న కరకట్ట నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను ఆరా తీశారు.మూడు సంవత్సరాలుగా పనులు పూర్తికాక పోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సారపాక జాతీయ రహదారిపై ఐటీసీ ఈస్ట్ గేట్ సమీపంలో గోదావరి వరదల సమయంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఆ ప్రాంతంలో జాతీయ రహదారి ఎత్తును పెంచేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసి చర్యలు చేపట్టాలని జాతీయ రహదారుల శాఖ అధికారులను ఆదేశించారు. భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ వరదల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖలు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వరదలకు ముందు, వరదల సమయంలో, అనంతరం చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర సన్నద్ధతతో ఉండాలని, వర్షపాతం, వరద పరిస్థితులపై ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని కోరారు.పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. గోదావరి వరదల సమయంలో బూర్గంపాడు, అశ్వాపురం ప్రాంతాలు అధికంగా ప్రభావితమవుతాయని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. వరదల సన్నద్ధతలో పరిశ్రమల సహకారాన్ని కూడా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు ఈ సమావేశంలో ఐటిడిఎ పిఓ రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్, వైద్య, పంచాయతీ రాజ్, మున్సిపల్, విద్యుత్, అటవీ, అగ్నిమాపక, ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బద్ది పోచమ్మ ఆలయంలో అక్రమ వసూళ్లపై విచారణ జరపాలి:

● తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు. దండు వినోద్



**ప్రజావాణి వేములవాడ టౌన్ 27** జూన్ 2026 వేములవాడలోని శ్రీ బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల నుండి సాగుతున్న అక్రమ వసూళ్లపై తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆలయ కార్యనిర్వహణాధికారి ఈఓ కి ఆయన లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దండు వినోద్ మాట్లాడుతూ ఆలయంలో కొబ్బరికాయలు కొట్టే చోట, ఇతర సేవల వద్ద ఎలాంటి అధికారిక రుసుము పట్టికలు లేకుండా భక్తుల నుండి ఇష్టారాజ్యంగా డబ్బులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ అక్రమాలపై దినపత్రికల్లో ఆధారాలతో సహా కథనాలు వచ్చినప్పటికీ ఆలయ అధికారులు స్పందించకపోవడం విచారకరమన్నారు. రశీదులు లేకుండా సాగుతున్న ఈ వసూళ్లు భక్తులకు తీవ్ర ఇబ్బంది కలిగించడమే కాకుండా ఆలయ ప్రతిష్టను మసకబారుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయ ఈఓకు సమర్పించిన వినతిపత్రంలో పత్రికా కథనాలపై తక్షణమే నిష్పక్షపాత విచారణ జరపాలని, కొబ్బరికాయలు కొట్టే ప్రాంతంతో పాటు ఆలయ ప్రాంగణమంతా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే భక్తుల ఫిర్యాదుల కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్‌ను అందుబాటులోకి తీసుకురావాలని, అధికారిక కౌంటర్ల ద్వారా రశీదులతో కూడిన రుసుములను మాత్రమే వసూలు చేయాలని కోరారు. ఆలయ సేవల ధరల పట్టికలను భక్తులకు కనిపించేలా బోర్డులపై స్పష్టంగా ప్రదర్శించాలని, అక్రమ వసూళ్లపై తీసుకున్న చర్యలను బహిరంగపర్చి భక్తుల్లో నమ్మకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఆలయ పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు ఈ సమస్యపై అత్యవసరంగా స్పందించి తగిన చర్యలు చేపట్టాలని దండు వినోద్ ఆలయ అధికారులను కోరారు.

# రూ.40 లక్షలతో పాఠశాల అదనపు తరగతి గదుల ప్రారంభం..

● ప్రభుత్వ విప్ చింతకుంట విజయరామణారావు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జూన్ 27:**ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయరమణరావు జూలపల్లి మండలంలోని చీమలపేట గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన ప్రాథమికోన్నత పాఠశాల అదనపు తరగతి గదులను ప్రారంభించారు. అనంతరం రూ.10 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రహదారుల పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన 10 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.10,01,160 విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.తదుపరి స్వర్గీయ చింతకుంట సుధాకర్ రావు స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని విజేతలు, రన్నరప్ జట్లకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ, తన సోదరుడు స్వర్గీయ చింతకుంట సుధాకర్ రావు జ్ఞాపకార్థం టోర్నమెంట్ నిర్వహించిన నిర్వాహకులు, చీమలపేట ఉపసర్పంచ్ తొంటి మధుకర్, యువకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.చీమలపేట గ్రామంతో తమ కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని, తన సోదరుడిపై గ్రామ ప్రజలకు ఉన్న అభిమానంతో పాటు తనపై ఉంచిన నమ్మకంతో గతంలో జడ్పీటీసీ ఎన్నికల్లో గెలిపించారని గుర్తు చేసుకున్నారు.1997-98లో జన్మభూమి కార్యక్రమంలో పాఠశాల గదుల నిర్మాణం చేపట్టామని, గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి బోరు ఏర్పాటు చేశామని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రస్తుతం రూ.40 లక్షలతో రెండు అదనపు తరగతి గదులను నిర్మించి ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన రెండున్నరేళ్లలో చీమలపేట గ్రామానికి దాదాపు రూ.1 కోటి విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం త్వరలో పూర్తవుతుందని, అంగన్‌వాడీ భవన మరమ్మతులకు రూ.2 లక్షలు, గ్రామపంచాయతీ భవనం మరమ్మతులకు రూ.5 లక్షలు మంజూరు చేశామని చెప్పారు.రైతుల సమస్యలను రాజకీయ లబ్ధి కోసం ప్రతిపక్షాలు ఉపయోగించుకోవాలని చూస్తున్నాయని ఆరోపించారు. గతంలో వడ్ల కొనుగోళ్లలో కోతలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేసిన వారు ఇప్పుడు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు.మహిళా సంఘాల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. జూలపల్లి మండలంలో 2025-26 సంవత్సరానికి 507 మహిళా సంఘాలకు రూ.31 లక్షల బ్యాంకు లింకేజీ, రూ.4.42 కోట్ల స్త్రీనిధి రుణాలు అందించామని చెప్పారు. అలాగే 2024-25 సంవత్సరానికి చెందిన 565 మహిళా సంఘాలకు రూ.1.14 కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్లు వెల్లడించారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. మండలంలో రేషన్ కార్డుల పంపిణీ, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తయిందన్నారు.ప్రభుత్వం కాల్వల ద్వారా నిరంతరాయంగా సాగునీరు అందించడంతో ఈసారి రైతులకు ఎకరాకు 35 నుంచి 45 క్వింటాళ్ల వరకు వరి, మక్క దిగుబడులు వచ్చాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతాంగానికి మేలు జరుగుతోందన్నారు.గత ప్రభుత్వం పదేళ్లపాటు ఇళ్లు ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ పథకం కింద రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని నాలుగు విడతల్లో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు.అలాగే ఈ నెల 30 నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేయనున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మ పోచాలు, పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్ తొంటి మధుకర్, తహసీల్దార్ (ఎంఆర్వో), ఎంపీడీవో దత్తు ప్రసాద్, అధికారులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు లోక జలపతి రెడ్డి, బొజ్జ శ్రీనివాస్, పుల్లరి వేణుగోపాల్ రావు, దరబోను నర్సింగ్ యాదవ్, మెతుకు కాంతయ్య, శ్రీకొండ కొంరయ్య, కందుకేరు అంజయ్య, బండి స్వామి, మహిళా సంఘాల సభ్యులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలు, ప్రీ-స్కూళ్ల భద్రత, పై ప్రజా ప్రయోజన ప్రాతినిధ్యం



**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా 27 జూన్ ( ప్రజావాణి ) గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి** తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలు, ప్రీ-స్కూళ్లు, ప్రారంభ బాల్య విద్యా కేంద్రాల నిర్వహణలో చట్టబద్ధ గుర్తింపు, భవన భద్రత, అగ్నిమాపక భద్రత, మౌలిక వసతులు,ఇతర తప్పనిసరి నిబంధనల అమలుపై సమగ్రంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ అడ్వకేట్ వి. రవికృష్ణ రాష్ట్ర ప్రభుత్వానికి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు ప్రజా ప్రయోజన ప్రాతినిధ్యాన్ని సమర్పించారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21A ప్రకారం విద్య ప్రతి చిన్నారి యొక్క ప్రాథమిక హక్కు అని, అలాగే ఆర్టికల్స్ 14, 21, 39(ట), 45 మరియు 46 పిల్లల భద్రత, సమానత్వం మరియు విద్యా అభివృద్ధికి రాష్ట్రంపై రాజ్యాంగబద్ధ బాధ్యతను విధిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.విద్యాసంస్థలు ప్రారంభించే ముందు అమలు చేయాల్సిన చట్టబద్ధ గుర్తింపు, భవన భద్రత, అగ్నిమాపక అనుమతులు, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, అర్హత కలిగిన ఉపాధ్యాయులు, ఇతర తప్పనిసరి ప్రమాణాలు అన్ని విద్యాసంస్థల్లో సమర్థవంతంగా అమలవుతున్నాయా అనే అంశాన్ని ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పరిశీలించాలని ఆయన కోరారు. దేశంలోని పలు ప్రాంతాల్లో విద్యాసంస్థలు, కోచింగ్ సెంటర్లలో జరిగిన అగ్ని ప్రమాదాలు అమాయక విద్యార్థుల ప్రాణనష్టానికి దారితీసిన సంఘటనలను ప్రస్తావిస్తూ, అలాంటి విషాదాలు తెలంగాణలో పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అత్యవసరమని పేర్కొన్నారు.ఈ ప్రాతినిధ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రైవేట్ పాఠశాలలు, ప్రీ-స్కూళ్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం, చట్టబద్ధ గుర్తింపు పొందిన విద్యాసంస్థల జిల్లా వారీ జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచడం, అవసరమైన భద్రతా ప్రమాణాల అమలును నిర్ధారించడం, సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయడం,అవసరమైన చోట చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రజా ప్రయోజన ప్రాతినిధ్యాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం, ప్రధాన కార్యదర్శి, పాఠశాల విద్యాశాఖ, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీరాజ్ శాఖ, ఫైర్ సర్వీసెస్, ఆరోగ్య శాఖ, తెలంగాణ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్, సమగ్ర శిక్ష, ఇతర సంబంధిత అధికారులకు పంపినట్లు తెలిపారు.

# ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

● ప్రిన్సిపాల్ ఎన్. భాస్కర్





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 27:**2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి కరీంనగర్‌లోని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రవేశాల కోసం అర్హత కలిగిన అంధ బాలబాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పాఠశాలలో 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో, 10వ తరగతిలో తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలో విద్య అందించబడుతుందని తెలిపారు.ప్రవేశానికి దరఖాస్తు చేసుకునే విద్యార్థులు 6 నుంచి 14 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణకు చెందిన అంధ బాలబాలికలు మాత్రమే అర్హులని, ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, హైదరాబాద్, వరంగల్ జిల్లాలకు చెందిన వారికి ప్రవేశాల్లో ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు.విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాం, పాదరక్షలు, వసతి గృహం, భోజన సౌకర్యాలు ఉచితంగా కల్పించబడతాయని తెలిపారు.ఆసక్తి గల విద్యార్థులు సదరం/వైకల్య ధ్రువీకరణ పత్రం (దిశబిలిటీ సర్టిఫికెట్ ), స్టడీ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో కూడిన దరఖాస్తులను ప్రిన్సిపాల్, ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల, మల్యాలపూర్ రోడ్, శాతవాహన విశ్వవిద్యాలయం ఎదురుగా, విజయపురి కాలనీ, కరీంనగర్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.మరిన్ని వివరాలకు కార్యాలయ పనివేళల్లో 9701190127, 9440338424 నంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ ఎన్. భాస్కర్ తెలిపారు

# ఎక్లాస్ పూర్ లో ఇంటింటి సర్వే.



**మన ప్రజావాణి. మంతిని ప్రతినిధి.** మంథని మండలం ఏ క్లాస్ పూర్ గ్రామంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మంతని నియోజకవర్గం అధ్యక్షులు మంతని సత్యం ఆధ్వర్యంలో 101 వ బూతులు స్పెషల్ ఇంటెన్స్ వ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలు సేకరిస్తూ సర్వే నిర్వహించడం జరిగింది ప్రతి అర్హత ఓటరు పేరు ఓటర్ జాబితాలో సక్రమంగా నమోదయి ఉండేలా బి ఎల్ ఏ లు బి ఎల్ ఓ తో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ప్రజలందరూ సహకరించి అవసరమైన వివరాలు అందించాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బూడిద రంజిత్ ఆర్ల నారాయణ మంతిని సదానందం గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# సీసీ కెమెరాల ఏర్పాటుకు ఎస్సైకి 25000 వేల చెక్ అందజేసిన సర్పంచ్, ఉప సర్పంచ్,



**ప్రజావాణి శాయంపేట** మండలం పత్తిపాక గ్రామంలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పత్తిపాక గ్రామపంచాయతీ సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకొచ్చింది. గ్రామంలోని ముఖ్య కూడళ్లు, సెంటర్లలో ముఖ్యమైన పరిసరాల్లో సీసీ కెమెరాలు అమర్చేందుకు గ్రామపంచాయతీ తరపున సర్పంచ్ గజ్జి ఐలయ్య,ఉప సర్పంచ్ తుడుం రాజు లు స్థానిక ఎస్సై పరమేశ్వర్ కు రూ. 25,000 అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై పరమేశ్వర్ మాట్లాడుతూ, "గ్రామస్తుల భద్రత కోసం పంచాయతీ పాలకవర్గం తీసుకున్న నిర్ణయం అభినందనీయం. సీసీ కెమెరాల నిఘా వల్ల దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయవచ్చు. త్వరలోనే కెమెరాలు అమర్చి పర్యవేక్షణ ప్రారంభిస్తాం" అని తెలిపారు.అనంతరం సర్పంచ్ ఐలయ్య మాట్లాడుతూ, గ్రామ భద్రతే మా ప్రథమ కర్తవ్యం. పోలీసు శాఖ సహకారంతో పత్తిపాకను నేరరహిత గ్రామంగా తీర్చిదిద్దుతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కోర్రె రాజారాం, తుడుం క్రాంతి గ్రామ పోలీసు అధికారి రామానాదం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మామిళ్ల లక్ష్మీనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం





**దేవరకొండ ప్రజావాణి జూన్ 27** గుడిపల్లి మండలం చిలకమర్రి గ్రామంలోని ఇమిడి శంకర్ కళ్యాణి దంపతుల నూతన ఇందిరమ్మ గృహప్రవేశాన్ని ప్రారంభించిన గుడిపల్లి మండలం తొలి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిళ్ల లక్ష్మీనారాయణ యాదవ్ గారు. ఈ సందర్భంగా మామిళ్ల లక్ష్మీనారాయణ యాదవ్ మాట్లాడుతూ 'ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సహకారం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి నాణ్యమైన ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం. ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా, ప్రతి కుటుంబం సంతోషంగా ఉండేలా కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుంది."అని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చిలకమర్రి గ్రామ పెద్దలు చిత్ర దయాకర్ రెడ్డి, ఇల్లు లబ్ధిదారులు ఇమ్మడి శంకర్ కళ్యాణి, కాంటెస్టెడ్ సర్పంచ్ యుగంధర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాలకృష్ణ ,చౌహన్, నరేందర్ ,రవి ,డీలర్ భాస్కర్ రెడ్డి లోహిత్య జగన్, కొండల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభిమానులు చిలకమర్రి గ్రామ ప్రజలు పాల్గొనే గృహప్రవేశం చేసిన కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజాప్రతినిధికి అవమానం.. సర్పంచ్ భర్త, కుమారుడిపై కేసు నమోదు



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 27:** పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామ పంచాయతీలో ప్రజాప్రతినిధులకే రక్షణ లేని పరిస్థితులు నెలకొన్నాయని గ్రామ 5వ వార్డు సభ్యుడు బోలం వినయ్ ఆరోపించారు. గ్రామాభివృద్ధి అంశాలపై ప్రశ్నించినందుకు సర్పంచ్ భర్త, కుమారుడు తనపై దౌర్జన్యానికి పాల్పడ్డారని శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.వినయ్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 1న జరిగిన గ్రామ పంచాయతీ సాధారణ సమావేశంలో గ్రామాభివృద్ధి పనులు, భోజన్న చెరువుకు సంబంధించిన సమస్యలను చర్చకు తీసుకువచ్చిన సందర్భంగా, ఎటువంటి అధికారిక హోదా లేని సర్పంచ్ భర్త నర్ల పోల్‌రాజ్, కుమారుడు నర్ల సాయి సమావేశంలో జోక్యం చేసుకుని తనను అడ్డుకున్నారని ఆరోపించారు. అంతేకాకుండా సమావేశంలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ అధికారులను అసభ్య పదజాలంతో దూషించడంతో పాటు రాష్ట్ర మహిళా మంత్రి సీతక్క, స్థానిక ఎమ్మెల్యేపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారని తెలిపారు.ఈ ఘటనపై తాను పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయగా, పోలీసులు నర్ల పోల్‌రాజ్, నర్ల సాయిలపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు వినయ్ వెల్లడించారు.ప్రజాప్రతినిధులపై దాడులు చేయడం, ప్రభుత్వ అధికారులను అవమానించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్న ఆయన, నిందితులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరారు.

# ఆడిదల సాంబలక్ష్మి దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించిన చందుపట్ల కీర్తిరెడ్డి



**ప్రజావాణి శాయంపేట** మండలంలోని కొప్పుల గ్రామంలో ఇటీవల కాలంలో పరమపదించిన ఆడిదల సాంబలక్ష్మి దశదినకర్మ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి , సత్యపాల్ రెడ్డి హాజరై మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి మనోధైర్యం కలగాలని, పరమాత్మ మృతురాలి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీరాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెల్లంపల్లి పాపన్న , పార్లమెంట్ కో-కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు , సీనియర్ నాయకులు గంగుల రమణారెడ్డి , మహిళా మోర్చా నాయకురాలు వంగాల శిరీష రెడ్డి , సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు

● దేవులపల్లి యాదగిరి, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్





**ప్రజావాణి,నంగునూరు, జూన్ 27:**అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తుందని నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి తెలిపారు. నంగునూరు మండలం సిద్ధన్నపేటలో శనివారం ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలు అందరికీ ఇల్లు నిర్మించి ఇవ్వడంలో భాగంగానే ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిందని చెప్పారు. గత ప్రభుత్వం పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ సర్పంచి గోక మహిపాల్ రెడ్డి, సిద్ధన్నపేట ఉప సర్పంచి చిలుకల తిరుపతి రెడ్డి, వార్డు సభ్యుడు కందికట్ల రాజు, సిద్ధన్నపేట కారోబార్ పరకాల కనకారెడ్డి, ఇందిరమ్మ గృహ లబ్ధిదారు అనరాజుల కన్నయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు బంగారి నర్సింలు, పంగ రాజశేఖర్ రెడ్డి, ఆదిమూలం మహేశ్, మూల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

● బీఆర్ఎస్వి నియోజకవర్గ నాయకుడు పోతు అనిల్ కుమార్



**ప్రజావాణి వేములవాడ టౌన్ 27 జూన్ 2026** వేములవాడ పట్టణంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని, అలాంటి విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వి నియోజకవర్గ నాయకుడు పోతు అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ రూ. 25 వేల నుంచి రూ. 1 లక్ష వరకు ఫీజులు వసూలు చేయడమే కాకుండా, పాఠశాలల్లోనే పుస్తకాలను విక్రయిస్తూ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. షిఫ్టింగ్‌కు సంబంధించి అనుమతులు లేకుండానే కొన్ని పాఠశాలలు కొత్త భవనాల్లో తరగతులు నిర్వహిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ అంశంపై ఫిర్యాదు చేసేందుకు రెండుసార్లు మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) కార్యాలయానికి వెళ్లినా అధికారి అందుబాటులో లేకపోవడం బాధాకరమన్నారు. వెంటనే ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయకుడు లింగం రాకేష్ పాల్గొన్నారు.

# లక్ష్మీనారాయణ కాలనీ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి జూన్ 27 ( ప్రజావాణి )** ఉప్పల్ డివిజన్ లోని లక్ష్మీనారాయణ కాలనీ లో 90 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు మాజీ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి దృష్టికి ఇటీవల కాలనీలవాసులు రోడ్డు సమస్యలను తెచ్చారు. దీనిపై స్పందించిన మాజీ కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడి సీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టారు. శనివారం సీసీ రోడ్డు పనులను ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పనులను పరిశీలించారు ఈ కార్యక్రమం లక్ష్మీనారాయణ కాలనీ అధ్యక్షుడు లూకాస్, సురేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మురళి రెడ్డి, నాగరాజు, సుధాకర్, హరి, అశోక్ గౌడ్, నిరంజన్, నాగేశ్వరరావు, రవి వర్మ, దుర్గాప్రసాద్, రామారావు, వల్లూరి శీను, అచ్చిరెడ్డి, పెద్ద ప్రసాద్, చిన్న ప్రసాద్, మధుబాబు, పరమేష్, మీసాల రాములు, బ్రహ్మాచారి, బిక్షపతి, నరసింహ చారి, శ్రీహరి చారి, పాండురంగాచారి, రాజు, కృష్ణ, మోహన్ బాబు, నాగేష్, ఇస్మాయిల్, ఖాదర్ వల్లి, మదర్, భాస్కర్ దాస్, వేణు, వెంకటేష్, సిహెచ్ కుమార్, నాగేశ్వరరావు, సి సి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, సందీప్, భాస్కర్, కాలనీవాసులు పాల్గొన్నారు

# డాకూర్ గ్రామంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహణ





సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం డాకూర్ గ్రామంలో ఈరోజు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ ఘనంగా నిర్వహించబడింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆయిల్ పామ్ విస్తరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంపొందించేందుకు ఈ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ చేపట్టబడింది. ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించి, అధిక విస్తీర్ణంలో మొక్కల నాటకాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ఈ సందర్భంగా డాకూర్ గ్రామానికి చెందిన రైతు డాకూరి వెంకటేష్ పొలంలో 5 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ మొక్కలను నాటడం జరిగింది. 2026-27 సంవత్సరానికి సంగారెడ్డి జిల్లాలో 3,000 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించగా, ఆ లక్ష్య సాధన దిశగా జిల్లాలోని వివిధ మండలాల్లో రైతులు ఆయిల్ పామ్ మొక్కల నాటకం చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి మరియు మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఆయిల్ పామ్ పంటను కొనుగోలు చేసే సౌకర్యం ఉన్నందున రైతులు ఈ పంట సాగు వైపు మరింతగా ముందుకు రావాలని కోరారు. ఆయిల్ పామ్ రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే లాభదాయకమైన పంట అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి పి. సోమేశ్వరరావు ఉద్యాన అధికారి టి. సమత హెచ్ ఈ ఓ సంగయ్య స్వామీ, గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ ఏరియా మేనేజర్ శ్రీ ఈశ్వర్ రెడ్డి మరియు ఇతర కంపెనీ ప్రతినిధులు శివరామ్, హర్ష మరియు అదేవిధంగా అందోల్ మండలానికి చెందిన రైతులు కిరణ్, వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులతో క్రిశాంక్ పోరాటాన్ని ఆపలేరు.. సోషల్ మీడియా వారియర్స్‌కు ఆయనే స్ఫూర్తి

● బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 27:**కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతి వ్యవహారాలను సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నందుకే బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ డాక్టర్ మన్నె క్రిశాంక్‌పై అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు పంపారని, అయితే జైలు గోడలు ఆయన పోరాట స్ఫూర్తిని ఆపలేవని బీఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్ అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని స్ఫూర్తి దివ్యాంగుల కేంద్రంలో ఉప్పు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ మన్నె క్రిశాంక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసి, వారికి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఉప్పు రాజ్‌కుమార్ మాట్లాడుతూ, ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకుడిగా మలిదశ తెలంగాణ ఉద్యమంలో క్రిశాంక్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ (టీఎస్ఎండీసీ) చైర్మన్‌గా సమర్థవంతంగా పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. రాజకీయాలతో పాటు విద్యారంగంలోనూ రాణించి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. అధికార పార్టీ చేస్తున్న తప్పులను ప్రజల ముందుకు తీసుకొస్తున్నారనే కక్షతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను వేధించాలని ప్రయత్నించినప్పటికీ, జైలుకు వెళ్లి బెయిల్‌పై విడుదలైన మరుసటి రోజు నుంచే తిరిగి ప్రజా సమస్యలపై పోరాటం ప్రారంభించడం ఆయన నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆలోచనా విధానాన్ని ముందుకు తీసుకెళ్తూ తెలంగాణలోని లక్షలాది మంది బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్‌కు క్రిశాంక్ స్ఫూర్తిగా నిలుస్తున్నారని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పోరాడుతున్న క్రిశాంక్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లవన్ కుమార్, పల్లె మధు, ప్రేమ్ కుమార్, పెంచాల శ్రీకాంత్, పూదరి అనిల్ కుమార్, బైరం నటరాజ్, కుక్క మనోజ్, నారగోని శివ, మహేష్ కుమార్, మనోజ్ కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# చల్మెడ సొంత గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్‌గా గెలవడమే నేను చేసిన పాపమా?

- నా ఎదుగుదలను ఓర్వలేకే మాజీ ఎంపీపీ చంద్రయ్య కుట్రలు
- కుంభకోణంలో తప్పు నిరూపిస్తే సర్పంచ్ పదవికి రాజీనామాకు సిద్ధం!
- నిజాయితీ ఉంటే మ ల్కపేట ప్రజా క్షేత్రంలో తేల్చుకుందాం.. చంద్రయ్యకు దేవరాజు సవాల్
- బీఆర్ఎస్ నేతలు లీక్ చేసిన వీడియో.. అసలు నిజాలు వెల్లడించిన కాంగ్రెస్ సర్పంచ్
- సాక్ష్యాధారాలు ఉండాలనే ఉద్దేశంతో తానే స్వయంగా వీడియో తీయించా
- ధాన్యం అక్రమ రవాణాతో నాకు ఎలాంటి సంబంధం లేదు..
- రాజకీయ దురుద్దేశంతోనే నాపై బురదజల్లుతున్నారు
- వేములవాడ మీడియా సమావేశంలో మల్కపేట సర్పంచ్ బోయిని దేవరాజు కీలక వ్యాఖ్యలు



**ప్రజావాణి వేములవాడ టౌన్ 27 జూన్ 2026**కోనరావుపేట మండలంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ధాన్యం అక్రమ రవాణా వ్యవహారం అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య తీవ్ర సవాల్ ప్రతిసవాళ్లకు దారితీసింది. రాజకీయ దురుద్దేశంతో,ఒక యువకుడిగా తాను ప్రజల్లో ఎదుగుతుండటాన్ని ఓర్వలేకనే బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీపీ చంద్రయ్య తనపై కుట్రలు పన్నుతూ అసత్య ఆరోపణలతో బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని కోనరావుపేట మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, మల్కపేట గ్రామ సర్పంచ్ బోయిని దేవరాజు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు చెలిమడ లక్ష్మీనరసింహారావు సొంత గ్రామంలో తాను కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్‌గా గెలుపొందడాన్ని జీర్ణించుకోలేకనే స్థానిక బీఆర్ఎస్ నాయకులు తనను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. వేములవాడ పట్టణంలోని బింగి మహేష్ ఫంక్షన్ హాల్‌లో శనివారం కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శులు షేక్ ఫిరోజ్ పాషా, చేపూరి గంగాధర్, ఫ్యాక్స్ చైర్మన్ బండ నరసయ్య మరియు పలు గ్రామాల కాంగ్రెస్ సర్పంచులతో కలిసి ఆయన శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఈ వ్యవహారానికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. మల్కపేట గ్రామం నుంచి సుమారు 89 బస్తాల లోడుతో వెళ్తున్న ఒక లారీని పోలీసులు పట్టుకుని సీజ్ చేసేందుకు ప్రయత్నించిన క్రమంలో, గ్రామానికి చెందిన బుట్టం ప్రభాకర్ అనే వ్యక్తి తనకు ఫోన్ చేసి సర్పంచ్ హోదాలో అక్కడికి రావాలని కోరడంతోనే తాను సాయంత్రం 6: 24 నిముషాలకు ఘటనా స్థలానికి వెళ్లినట్లు దేవరాజు స్పష్టం చేశారు. ఒక ప్రజా ప్రతినిధిగా బాధితుడి తరఫున పోలీసులతో మాట్లాడటం మినహా తాను చేసిన తప్పేమీ లేదన్నారు. అక్కడ ఏం జరుగుతుందో సాక్ష్యాధారాలు ఉండాలనే ఉద్దేశంతో తానే స్వయంగా వీడియో తీయించానని, ఆ వీడియో ఫుటేజీని బయటపెట్టింది కూడా తానేనని వివరించారు. నిజాలు ఇలా ఉంటే, బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో, ప్రెస్‌మీట్లలో తనపై కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం దొంగతనం కేసులో జైలుకు వెళ్లిన జంగిటి శ్రీనివాస్ అనే వ్యక్తితో తనకు ఎలాంటి వ్యాపారాలు గానీ, రూపాయి డబ్బుల లావాదేవీలు గానీ లేవని ఖరాఖండిగా చెప్పారు. చట్టం దృష్టిలో అందరూ సమానులేనని, ఎవరు తప్పు చేసినా శిక్ష అనుభవించాల్సిందేననే ఉద్దేశంతోనే, దొంగతనానికి పాల్పడిన సదరు వ్యక్తిని రిమాండ్‌కు పంపించడం జరిగిందని పేర్కొన్నారు. రాజకీయంగా తనను తొక్కేయడానికి బీఆర్ఎస్ నాయకులు ఎంతటి నీచానికైనా ఒడిగడుతున్నారని, జైలుకు వెళ్లిన వ్యక్తి తల్లి వద్దకు వెళ్లి పది లక్షల రూపాయల ఆశ చూపిస్తూ తనపై తప్పుడు ఆరోపణలు చేయాలని ప్రలోభపెడుతూ కుట్రలు పన్నుతున్నారని దేవరాజు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిపక్ష నేతలకు బహిరంగ సవాల్ విసిరారు. మల్కపేట గ్రామ సర్పంచ్‌గా తన ఊర్లో తాను ఏ చిన్న తప్పు చేసినట్లు నిరూపించినా, ఏ శిక్షకైనా అర్హుడినేనని, తన పదవికి రాజీనామా చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. తనకు అంతటి నిజాయితీ ఉంటే మాజీ ఎంపీపీ చంద్రయ్య మల్కపేట గ్రామానికి వచ్చి ప్రజా క్షేత్రంలో నిలబడి మాట్లాడాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో ఒక సంచలన ఆడియో కాల్ రికార్డు కూడా వెలుగు చూడటంతో జిల్లా వ్యాప్తంగా ఈ ఉదంతం తీవ్ర సంచలనంగా మారింది. బీఆర్ఎస్ నాయకులు ఆడుతున్న ఈ రాజకీయ నాటకాలను, కుట్రలను ప్రజలంతా గమనిస్తున్నారని, వాస్తవాలను గ్రహించాలని మల్కపేట సర్పంచ్ బోయిని దేవరాజు కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ముఖ్య నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు..

# మంథనిలో ఫర్టిలైజర్ షాపుల ఇష్టారాజ్యంపై ఆందోళన

● వ్యాపారుల ఆస్తులు, లావాదేవీలపై విచారణ జరపాలని డీవైఎఫ్ఐ డిమాండ్







**మంథని నియోజక వర్గం, జూన్ 27, ప్రజావాణి:** మంథని మండలంలోని కొన్ని ఫర్టిలైజర్ దుకాణాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ ఆరోపించారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో రైతులు పత్తి, వరి విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేస్తున్న తరుణంలో కొందరు వ్యాపారులు అధిక లాభాల కోసం రైతులకు అవసరం లేని ఉత్పత్తులను విక్రయిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దీంతో చిన్న, సన్నకారు రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతుండగా, వ్యాపారులు మాత్రం భారీగా ఆస్తులు కూడబెట్టుకుంటున్నారని ఆరోపించారు. కొందరు రియల్ ఎస్టేట్, వ్యవసాయ భూముల కొనుగోళ్లతో పాటు ఇతర పెట్టుబడులు పెడుతున్నప్పటికీ, వారి లావాదేవీలపై సంబంధిత శాఖల పర్యవేక్షణ లేదని విమర్శించారు. ఫర్టిలైజర్ వ్యాపారుల లావాదేవీలు, ఆదాయ వనరులు, ఆస్తులపై వ్యవసాయ శాఖ, టాస్క్ ఫోర్స్, ఆదాయపు పన్ను శాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని డీవైఎఫ్ఐతో పాటు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

**ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం: ఏవో నవ్య**

మంథని మండలంలో నకిలీ విత్తనాలు, పురుగుమందులు అమ్ముతున్నట్లు తమ దృష్టికి రాలేదని మండల వ్యవసాయ అధికారి నవ్య తెలిపారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లు ఫిర్యాదు చేస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

**నకిలీ విత్తనాలు అమ్మితే మేమే ఫిర్యాదు చేస్తాం: ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ సెక్రటరీ మలహర్ రావు**

మంథని మండలంలో సుమారు 25 ఫెర్టిలైజర్ షాపులు కొనసాగుతున్నాయని ఫర్టిలైజర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మలహర్రావు తెలిపారు. ఎవరైనా నకిలీ విత్తనాలు, పురుగుమందులు అమ్మినట్లు తమ దృష్టికి తీసుకువస్తే అసోసియేషన్ తరపున వ్యవసాయ అధికారులకు, పోలీసులకు తామే ఫిర్యాదు చేస్తామని ఆయన అన్నారు. నిరాధారమైన ఆరోపణలను ఆయన ఖండించారు.

# ఫీజు రి ఎంబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదలచేయాలని జూన్ 30న న కలెక్టరేట్, వద్ద ధర్నా





**సంగారెడ్డి మన సమగ్ర ప్రజావాణి జూన్ 27:**ఫీజు రి ఎంబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని జూన్ 30న న కలెక్టరేట్, వద్ద ధర్నా . తెలంగాణా రాష్ట్రం లో కళాశాల విద్యార్థులకు చెల్లించావల్సిన ఫీజు రి ఎంబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ జూన్ 30 న జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా లో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులతో కలెక్టరేట్ ఆర్ డి ఓ తహసీల్దార్ కార్యాలయల వద్ద నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని తెలంగాణా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి ప్రభుగౌడ్ తెలిపారు ఇట్టి కార్యక్రమం లో బిసి సంఘాల నాయకులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఫీజు రి ఎంబర్స్ మెంట్ పై నిర్వహించే ధర్నా నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో తెలంగాణా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్వతి కృష్ణ, జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్ పాటిల్, ఉపా అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర అధికార ప్రతినిధి కుమ్మరి సాయిలు, కోశాధికారి సుధాకర్ గౌడ్,సలహాదారులు జగ్గాసింగ్ కార్యదర్శి శ్రీనివాస్, బిసి విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు సాయి బాషా,మహిళా అధ్యక్షురాలు మంజుల మంగ గౌడ్, వడ్ల మానస, వీరమణి మౌనిక నాయకులు గోలేశ్వర్, వీరేష్ గౌడ్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో పల్స్ పోలియో కి అన్ని ఏర్పాట్లు పూర్తి

- మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా వైద్యాధికారిణి డా సి ఉమాగౌరి



**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 27** గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ఈ నెల 28న 0--5 సంవత్సరాల చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సి. ఉమా గౌరి, తెలిపారు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం--2026 నిర్వహణకు అన్ని శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సి. ఉమా గౌరి తెలిపారు. జిల్లాలో ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించకుండా మిగిలి పోకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు వారు వెల్లడించారు.28 న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో జిల్లాలోని 0 నుండి 5 సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలియో బూత్‌లలో పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. అనంతరం జూన్ 29 మరియు 30 తేదీలలో ఇంటింటికీ వెళ్లి మొదటి రోజు బూత్‌లకు రాని చిన్నారులను గుర్తించి వారికి కూడా పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు అన్ని లైన్ డిపార్ట్‌మెంట్ల సమన్వయంతో కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. అలాగే ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మొత్తం జనాభా 48,28,324 కాగా, సుమారు 14,46,993 గృహాలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల లోపు 5,31,328 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలనే లక్ష్యంతో ప్రణాళిక రూపొందించినట్లు పేర్కొన్నారు. ఇందులో 300 అధిక ప్రమాద వలస,సంచార నివాస ప్రాంతాల్లో నివసిస్తున్న 10,717 మంది చిన్నారులకు ప్రత్యేక బృందాల ద్వారా సేవలు అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం కోసం జిల్లాలో 1,203 పల్స్ పోలియో బూత్‌లు, 40 మొబైల్ బృందాలు, 31 ట్రాన్సిట్ పాయింట్లు మరియు 32 కోల్డ్ చైన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి రోజు కార్యక్రమం ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు నిర్వహించబడుతుందని వెల్లడించారు.మొదటి రోజు ప్రతి పోలియో బూత్‌లో నలుగురు సభ్యులతో కూడిన బృందాలు పనిచేస్తాయని, అనంతరం ఇంటింటి సర్వే నిర్వహించే రెండో, మూడో రోజులలో ప్రతి బృందంలో ఇద్దరు సభ్యులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, నర్సింగ్ మరియు పారామెడికల్ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మహిళా మండళ్ల సభ్యులు, ఇతర వాలంటీర్లు తమ సేవలను అందిస్తున్నారని తెలిపారు.అదే విధంగా జిల్లాలోని ప్రభుత్వ వైద్యశాలలు , ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లు, కార్పొరేట్ ఆసుపత్రులు కూడా ఈ మహత్తర ప్రజారోగ్య కార్యక్రమంలో భాగస్వాములవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు 9 మంది జిల్లా స్థాయి పర్యవేక్షణ అధికారులు మరియు 120 మంది రూట్ సూపర్వైజర్లు నియమించబడ్డారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం అమలుకు 2,406 ఇంటింటి బృందాలు, 4,812 బూత్ వ్యాక్సినేటర్లు, 124 ట్రాన్సిట్ పాయింట్ వ్యాక్సినేటర్లు, 80 మొబైల్ టీమ్ వ్యాక్సినేటర్లు, 271 ఏఎన్ఎంలు, 1,260 ఆశా కార్యకర్తలు, 771 అంగన్‌వాడీ కార్యకర్తలు, 2,714 మంది వాలంటీర్లు కలిపి మొత్తం 5,016 మంది సిబ్బంది సేవలందించనున్నారని తెలిపారు. కార్యక్రమం కోసం 29,166 పోలియో వ్యాక్సిన్ వయల్స్ సిద్ధంగా ఉంచినట్లు వెల్లడించారు. జిల్లాలోని ప్రతి తల్లిదండ్రులు తమ 0 నుండి 5 సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి జూన్ 28న సమీపంలోని పల్స్ పోలియో బూత్‌లో తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. సి. ఉమా గౌరి, జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డా. కౌశిక్ విజ్ఞప్తి చేశారు. ఇంతకుముందు పలుమార్లు పోలియో చుక్కలు వేయించినప్పటికీ, ప్రతి జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో మరోసారి పోలియో చుక్కలు వేయించడం చిన్నారులను పోలియో వ్యాధి నుండి సంపూర్ణంగా రక్షించడానికి అత్యంత అవసరమని తెలిపారు.

# మండల ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి





**వీర్నపల్లి జూన్ 27 ప్రజావాణి:**వీర్నపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య అన్నారు. సర్పంచ్ మల్లారపు జో?్యస్న అరుణ్ కుమార్ మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,సీనియర్ నాయకులు, స్థానిక కార్యకర్తలతో కలసి కార్యక్రమన్ని ప్రారంభించారు. కార్యక్రమన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ మల్లారపు జో?్యస్న అరుణ్ కుమార్ మాట్లాడుతూ, పేద ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం ఎంతో ఉపయోగకరమైందని పేర్కొన్నారు.మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కంటి పరీక్షలు చేయించుకుని అవసరమైన చికిత్స పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొండూరు సంకేత్ రావు వీర్నపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమం



**మన సమగ్ర ప్రజావాణి జూన్ 27 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** జోగిపేట పట్టణంలోని అన్ని పోలింగ్ బూతుల వారీగా ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం జరుగుతుంది ఈరోజు 206 మరియు 207 పోలింగ్ బూత్ ఏరియాలో బి ఎల్ ఓ లతో కలసి పాల్గొన్న భారత రాష్ట్ర సమితి పార్టీ బి.ఎల్.ఎ లు చాపల వెంకటేశం, మహ్మద్ రఫీక్ మరియు ఖలీల్ పాల్గొన్నారు బి ఎల్ ఓ ల ద్వారా ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓటరు నమోదు ప్రక్రియను బీఎల్‌ఓలు ఇంటింటికి వెళ్లి సమర్థవంతంగా నిర్వహించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఓటరు జాబితాలో ఖచ్చితత్వం ఉండేలా అవసరమైన వివరాలను సేకరించాలని తెలిపారు.ప్రజలు బీఎల్‌ఓల ద్వారా అందించే ఎన్యుమరేషన్ ఫారంను సక్రమంగా నింపి సమర్పించాలని, 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# కార్పొరేట్ శక్తుల కబంధహస్తాల్లో సరస్వతి నిలయాలు

- విద్యా వ్యవస్థలో విలువలకు గండి
- చదువు హక్కా... వ్యాపార వస్తువా?



**మంథని నియోజకవర్గం, జూన్ 27, (ప్రజావాణి):**ఒకప్పుడు విద్య అంటే వ్యక్తిత్వ వికాసం, మానవీయ విలువలు, సమాజ సేవకు మార్గదర్శకంగా భావించేవారు. గురుకులాలు, ఆశ్రమాలు విద్యార్థుల్లో జ్ఞానంతో పాటు నైతిక విలువలను పెంపొందించే కేంద్రాలుగా నిలిచేవి. అయితే కాలక్రమేణా విద్యారంగంలో చోటుచేసుకున్న మార్పులతో విద్య సేవా రంగం నుంచి వ్యాపార రంగంగా మారిందనే అభిప్రాయం ప్రజల్లో బలపడుతోంది.

తల్లిదండ్రులకు ఫీజుల భారం

నేడు కార్పొరేట్ విద్యాసంస్థలు ఆధునిక సౌకర్యాలు, ఆకర్షణీయమైన ప్రకటనలు, ప్రత్యేక కోర్సుల పేర్లతో తల్లిదండ్రులను ఆకర్షిస్తూ భారీ ఫీజులు వసూలు చేస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు లక్షల రూపాయల ఫీజులు విధించడం మధ్యతరగతి, పేద కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారంగా మారుతోంది. చదువు అనేది హక్కు కంటే కొనుగోలు చేసే వస్తువుగా మారిందనే ఆవేదన వ్యక్తమవుతోంది.

విలువలు కనుమరుగు

అడ్మిషన్ల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల వరకూ చేరుకోవడం, ఐఐటీ, ఒలింపియాడ్, టెక్నో వంటి పేర్లతో విద్యార్థులను ఆకర్షించడం, మార్కులు, ర్యాంకులకే ప్రాధాన్యం ఇవ్వడం వల్ల విద్యలో విలువలు క్రమంగా కనుమరుగవుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. విద్యార్థులపై అధిక ఒత్తిడి, తల్లిదండ్రులపై ఆర్థిక భారం రోజురోజుకూ పెరుగుతోంది.

ఉద్యోగ భద్రత ఏది?

మరోవైపు కార్పొరేట్ విద్యాసంస్థల్లో పనిచేసే బోధన, బోధనేతర సిబ్బంది కూడా సరైన వేతనాలు, ఉద్యోగ భద్రత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. విద్యను సమాజాభివృద్ధికి ఉపయోగపడే సాధనంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉన్నప్పటికీ, అది లాభాల కోసం నడిచే వ్యాపారంగా మారడం ఆందోళన కలిగిస్తోంది.

తనిఖీలు నిర్వహించాలి

విద్యారంగంలో ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం సమగ్ర విధానం రూపొందించడంతో పాటు కార్పొరేట్ విద్యాసంస్థలపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలి. విద్యను వ్యాపారంగా కాకుండా సామాజిక బాధ్యతగా భావించే విధానాలను అమలు చేస్తేనే విద్యార్థుల్లో విలువలు పెంపొందడమే కాకుండా భవిష్యత్ తరాలకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 27 ( ప్రజావాణి )** గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి జిల్లాలో రేపు ఉదయం 7:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డా సౌశిల్యారాణి తెలిపారు ఈ కార్యక్రమంలో నవజాత శిశువుల నుండి 5 సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయబడతాయి.పిల్లలకు సాధారణ టీకాల కార్యక్రమం ద్వారా అన్ని టీకాలు పూర్తిగా వేసినప్పటికీ, పల్స్ పోలియో కార్యక్రమంలో ఇచ్చే అదనపు పోలియో చుక్కలు కూడా తప్పనిసరిగా వేయించాలి.పోలియో చుక్కలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు బస్తీ దవాఖానాలు , మెట్రో స్టేషన్లు, బస్ స్టాండ్లు మరియు ఇతర ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయి.తల్లిదండ్రులు తమ పిల్లలను సమీపంలోని పోలియో కేంద్రానికి తీసుకువెళ్లి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు

# గ్రామీణ రవాణ సౌకర్యాలే లక్ష్యంగా రూ. 16.13 కోట్ల పనులకు శంకుస్థాపన

- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొనే రవాణా సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.శనివారం పాలేరు నియోజకవర్గ పరిధిలోని కూసుమంచి మండలంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి, చిరుజల్లులను సైతం లెక్కచేయకుండా దుబ్బతండా, లాల్‌సింగ్ తండా, జీళ్ళచెరువు గ్రామాల్లో మొత్తం రూ. 16.13 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్లు, వంతెనల నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో తండాలు, గ్రామాల ప్రజలు బురద రోడ్లు, ఉధృతంగా ప్రవహించే వాగుల కారణంగా పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ పనులను మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రహదారులు, వంతెనలు నిర్మించడం ద్వారా ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు అత్యవసర సేవలు, విద్య, వ్యవసాయ కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకం లేకుండా ఉంటుందని అన్నారు.వర్షాలు కురుస్తున్నప్పటికీ ప్రజా ప్రయోజనాల కోసం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు ఆగవని స్పష్టం చేశారు. అధికారులు నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.పర్యటనలో భాగంగా దుబ్బతండా గ్రామంలో జెడ్పీ రోడ్డు గైగోళ్లపల్లి నుంచి దుబ్బతండా వరకు రూ. 2.10 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అలాగే జెడ్పీ రోడ్డు నుంచి కొత్తూరు--ఎర్రగడ్డ తండా మీదుగా దుబ్బతండా వరకు రూ. 4.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం లాల్‌సింగ్ తండా నుంచి నేరేడువాయి వరకు రూ. 2.03 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. జీళ్ళ చెరువు గ్రామంలో జీళ్ళచెరువు మీదుగా కొండాపురం నుంచి మోటాపురం వెళ్లే ప్రధాన రహదారిపై రూ. 7.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న రెండు వంతెనల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, పిడి హౌజింగ్ భూక్యా శ్రీనివాస్, కూసుమంచి మండల తహసీల్దార్ సైదులు, వివిధ శాఖల జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 27** గరిడేపల్లి మండలం గరిడేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల పల్స్ పోలియో పై అవగాహన ర్యాలీ తీయటం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ మాట్లాడుతూ సున్నా నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని గ్రామ ప్రజలు రేపు ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో పోలియో చుక్కలు వేయనున్నారు కాబట్టి అందరూ తప్పకుండా పోలియో చుక్కలు వేయించుకొని పోలియో రహిత సమాజం ఏర్పాటుకు కృషి చేయాలని ప్రజలకు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాతంగి సంజీవ గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నరేష్ పిహెచ్ ఎన్ రంగమ్మ ఏఎన్ఎంలు కవిత అంజలీ ఎల్టి సురేష్ బిల్ కలెక్టర్లు రావుల వెంకన్న, సూది రెడ్డి నర్సిరెడ్డి ఆశా కార్యకర్తలు సైదమ్మ ఉమ ఉపేంద్ర అంజమ్మ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనటం జరిగిందిద

# విత్తన మేళాను పరిశీలించిన జిల్లా కలెక్టర్

- జిల్లా కలెక్టర్ & మేజిస్ట్రేట్ స్నేహ శబరిష్





**దంతాలపల్లి జూన్ 27 (ప్రజావాణి)**మండలం కేంద్ర లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వారం రోజుల పాటు చేపట్టిన విత్తన మేళా లోని స్టాల్స్ ని శనివారం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ స్నేహ శబరిష్ సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ వారం రోజులపాటు ఈనెల 23 నుండి 30వ వరకు రైతు వేదికల లో విత్తనమేళను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ విత్తనమేలను దంతాలపల్లి మండల రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా ప్రతి రైతు తప్పకుండా యూరియా వాడకన్ని తగ్గించి నానో యూరియా వాడకాన్ని అలవాటు చేసుకోవాలని వారు తెలిపారు . అనంతరం కలెక్టర్ రైతులతో మాట్లాడి రైతులకు సంబంధించిన సమాచారం వ్యవసాయ శాఖ వాట్సాప్ గ్రూపులో అందుతున్నాయా అనే అంశాన్ని పరిశీలించి, రైతుల నుంచి వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది.ఎలినినో ప్రభావంతో దేశ వ్యాప్తంగా ముఖ్యంగా తెలంగాణ లో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉందని, దీంతో రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మెట్ట పంటలు వేయాలని కోరారు.కార్యక్రమంలో ఏడిఐ ఇన్చార్జి శ్రీదేవి, మండల తహశీల్దార్ సునీల్ రెడ్డి మండల వ్యవసాయ అధికారి వాహిని , ఏ ఈ ఓ హర్షవర్ధన్ , విత్తన డీలర్లు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కంచర్ల గ్రామంలో SIR-2026 ఓటరు సవరణ



**వీర్నపల్లి జూన్ 27 ప్రజావాణి:** మండలంలోని కంచర్ల గ్రామంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ SIR-2026 కార్యక్రమంలో భాగంగా బి ఎల్ ఓ తో కలిసి గ్రామ సర్పంచ్ సామల్ల దేవరాజ్

ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ దేవరాజు మాట్లాడుతూ,18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఫారం-6 ద్వారా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని,చనిపోయిన వారి పేర్లు ఫారం-7 తో తొలగించాలని,తప్పులు ఫారం-8 తో సరిచేసుకోవాలని కోరారు.బి ఎల్ ఓ లు ఇంటింటికి వస్తున్నారని, ఆధార్,ఓటరు కార్డు జిరాక్స్ ఇచ్చి ప్రజలందరూ సహకరించాలని తెలిపారు.ఈ ప్రక్రియ పూర్తిగా ఉచితమని,అదే విధంగా ఆన్‌లైన్‌లో http://voters.eci.gov.in లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. గ్రామ ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు

# యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

● ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్




**ఆర్మూర్ టౌన్, జూన్ 27(ప్రజావాణి)** :దూర ప్రాంతాల్లో గుర్తింపు లేని సంస్థల్లో ఉద్యోగాలు లభిస్తాయనే ఆశతో యువత మోసపోవద్దని, అలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ సూచించారు. శనివారం ఆర్మూర్ పట్టణంలోని స్మార్ట్ విజన్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఈరవత్రి రాజశేఖర్, యువతకు లభిస్తున్న ఉపాధి, ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాల పేరుతో జరుగుతున్న మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సరైన సమాచారం తెలుసుకుని మాత్రమే ఉద్యోగ అవకాశాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. నైపుణ్యాలను పెంపొందించుకుంటూ వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే విజయాన్ని అందుకోవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఆర్ ఫౌండేషన్ సభ్యులు రామ్ ప్రసాద్, అర్గుల్ సురేష్, రామ్ చందర్, నూకల శేఖర్, వినోద్, దినేష్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# పరిగిలో శ్రీ ధర్మశాస్త అయ్యప్ప స్వామి విగ్రహ ఊరేగింపు..



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,జూన్27:** పరిగి పట్టణంలోని అయ్యప్ప కాలనీలో ఉన్న శ్రీ ధర్మశాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో జూలై 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు శ్రీ ధర్మశాస్త అయ్యప్ప స్వామి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు.ఈ మహోత్సవాల సందర్భంగా నిర్వహించిన శ్రీ ధర్మశాస్త అయ్యప్ప స్వామి విగ్రహ ఊరేగింపు కార్యక్రమం భక్తుల నడుమ ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి వారి సతీమణి ఉమా రామ్మోహన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారి ఆశీస్సులు పొందారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో విగ్రహ ఊరేగింపును విజయవంతం చేశారు.జూలై 1 నుంచి 5 వరకు జరగనున్న ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాల్లో వివిధ ఆధ్యాత్మిక,వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# కీసర లో సర్ ప్రక్రియ ను పర్యవేక్షించిన అదనపు కలెక్టర్



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 27 ( ప్రజావాణి )** గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ఓటర్ల జాబిత ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా శనివారం కీసర మండలంలోని యాద్గార్ పల్లిలో జరుగుతున్న సర్ ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పర్యవేక్షించారు. బిఎల్ఓ లు ఇంటింటికి అందిస్తున్న ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ని ఎన్రోల్ మెంట్ పత్రాలు ఇచ్చారని, ఒక్కొక్కరికి ఎన్ని ఎన్రోల్ మెంట్ పత్రాలు ఇస్తున్నారని, ఎన్రోల్ మెంట్ యాప్ ద్వారా ఆప్ లోడ్ చేసే ప్రక్రియను బిఎల్ఓ ను అడిగి తెలుసుకున్నారు. ఒక్కొక్కరికి రెండు పత్రాలు అందజేస్తున్నామని, సెల్ ఫోన్ లో క్యూఆర్ కోడ్ ద్వారా అప్ లోడ్ చేస్తున్నామని బిఎల్ ఓలు వివరించారు. పత్రాలు ఇచ్చిన తరువాత తప్పనిసరిగా యాప్ లో అప్ లోడ్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో కీసర తహాసీల్దార్ యాదగిరి రెడ్డి, ఆర్ఐ మహేందర్, బిఎల్ ఓలు, పార్టీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షునికి ఘన సన్మానం



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి జూన్ 27(ప్రజావాణి):** జగిత్యాల జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు, 16వ వార్డు కౌన్సిలర్ దుమాల రాజ్‌కుమార్‌ను ఉమ్మడి వెల్గటూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు, మాజీ ఉపసర్పంచ్ చెన్న కుమారస్వామి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. జగిత్యాలలోని రాజ్‌కుమార్ నివాసంలో జరిగిన ఈ భేటీలో, ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా చెన్న కుమారస్వామి మాట్లాడుతూ... ఒక సాధారణ కార్యకర్త స్థాయి నుండి తన కష్టాన్నే నమ్ముకుని, నేడు జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా దుమాల రాజ్‌కుమార్ ఎదిగిన తీరు ఎంతోమందికి ఆదర్శనీయమని కొనియాడారు. వార్డు కౌన్సిలర్‌గా ప్రజలకు నిరంతరం సేవలందిస్తూనే, మరోవైపు పార్టీ బలోపేతానికి ఆయన అహర్నిశలు పాటుపడుతున్నారని ప్రశంసించారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు

# స్వీట్‌వన్ స్వీట్ షాప్‌ను ప్రారంభించిన

● ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 27 ( ప్రజావాణి )** గాడిపల్లిపరమేశ్వర్ జిల్లాప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గం లోని డాక్టర్ ఏ.ఎస్.రావు నగర్‌లోని శ్రీరామ్ నగర్, రాధికా థియేటర్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వీట్‌వన్ స్వీట్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై షాప్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్థానిక యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తూ కొత్త వ్యాపారాలను ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. నాణ్యమైన స్వీట్లు, సరసమైన ధరలకు ప్రజలకు అందిస్తూ వ్యాపారాన్ని విజయవంతంగా కొనసాగించాలని ఆకాంక్షించారు.షాప్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల నైబర్‌హుడ్ సెంటర్లకు ఎలక్ట్రిక్ ఆటోల బాహుకరణ...

● ప్రారంభించిన మంత్రి సీతక్క..ప్రభుత్వ విప్ ఐలయ్య.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 27** హెలెన్ కిల్లర్ జయంతి సందర్భంగా దివ్యాంగుల సాధికారతను ప్రోత్సహించే ఉద్దేశంతో ఇండియన్ ఆయిల్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారం తో దివ్యాంగుల నైబర్‌హుడ్ సెంటర్లకు ప్రత్యేక ఎలక్ట్రిక్ ఆటో వాహనాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి , పంచాయతీరాజ్ శాఖ మంత్రి సితక్క , ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిలుగా హాజరై హైదరాబాద్ లోని ప్రగతి భవన్ లో ఆటో వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని , వారికి అవసర మైన సేవలను గ్రామస్థాయి లో అందించేందుకు నైబర్‌హుడ్ సెంటర్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ ఆటో వాహనాల ద్వారా దివ్యాంగులకు గ్రామస్థాయి లో సేవలను మరింత వేగంగా , సమర్థవంతంగా అందించే అవకాశం కలుగు తుందని అధికారులు పేర్కొన్నారు. ఇండియన్ ఆయిల్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ అందించిన సహకారాన్ని ఈ సందర్భంగా వక్తలు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివ్య దేవరాజన్ , జిల్లా ఓపీలు , మండల సమైక్య ఓపీలు , డీపీఎంలు , ఏపీఎంలు , సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మారెడ్డి గూడెంలో శ్రీ ఆభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

● ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





**ప్రజావాణి వేములపల్లి జూన్27** వేములపల్లి మండలం తిమ్మారెడ్డి గూడెం గ్రామంలో నిర్వహించినశ్రీ ఆభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠమరియుధ్వజస్థంభ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులతో కలిసి మహోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సనాతన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు గ్రామ ప్రజలు ఐకమత్యంతో ఈ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు శ్రీ ఆభయాంజనేయ స్వామి వారి కటాక్షం ప్రతి కుటుంబంపై ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ పుట్టల వినోద్, కృపయ్య, మాజీ సర్పంచ్లు పాల్వాయి శంకర్, ఆలయ కమిటీ సభ్యులు వల్లపు దాస్ వెంకన్న,వల్లపు దాస్ సైదులు, కుక్కమూడి వెంకటేష్, పుట్టల సందీప్, బచ్చల కురి సతీష్, వంగూరు చంటి, బచ్చలకూరి హరీష్, సురపల్లి వెంకటేష్, కుక్కమూడి శ్రీను, చిర్ర మారయ్య, చిర్రా వెంకటేశ్వర్లు, మేకల వెంకట్ రెడ్డి, తండు కోటేష్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ , మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సదుపాయాలు మెరుగుపర్చాలి

● సిపిఎంరాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



**ప్రజావాణి మాడుగుల పల్లి జూన్ 27** మాడ్గులపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పీహెచ్సీ లలో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ,కోరారు.శనివారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సీపీఎం పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాడ్గులపల్లి మండలం ఏర్పడి 10 సంవత్సరాలు అవుతున్నప్పటికి నేటికీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయకపోవడం బాధాకరం అన్నారు.మండలంలోని ప్రతి ఉప కేంద్రానికి స్వంత భవనాలు నిర్మించాలని అన్నారు.తోపుచర్ల,పాములపహాడ్, ఆగామోత్కూర్,ఇందుగుల ఉప కేంద్రాలలో అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు.మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు ఉప కేంద్రాలలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అన్నారు.ఆగామోత్కూర్ గ్రామంలో గత 4 సంవత్సరాల క్రితం పల్లె దావఖానా మంజూరు చేసి నిర్మాణం ప్రారంభించినప్పటికీ నేటికీ పూర్తి కాలేదన్నారు. ఉన్నత వైద్యాధికారులు వెంటనే ఆ భవనాన్ని పరిశీలించి నిర్మాణం పూర్తి అయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా అన్ని ఉప కేంద్రాలలో కరెంటు,టాయిలెట్స్,మంచి నీరు,తదితర సమస్యలు లేకుండా అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.పాములపహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్ మరియు ఇతర సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలు మరియు ఆసుపత్రి మౌళిక సదుపాయాలు గురించి తెలుసుకున్నారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.వారి వెంట సీపీఎం పార్టీ మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్,మండల నాయకులు దేవి రెడ్డి అశోక్ రెడ్డీ,పుల్లెంల శ్రీఖర్,పఠాని శ్రీను,తంగెళ్ళ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# సర్ పై బిఎల్‌ఏలతో ఎమ్మెల్యే కుంభం సమీక్ష...





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 27** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ సర్ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహిం ,అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరి రక్షణకు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పని చేయాలని భువన గిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వలిగొండ మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు , బూత్ లెవల్ ఏజెంట్లు , కార్య కర్తలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వలిగొండ లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జూన్ 25 నుంచి జూలై 24 వరకు జరుగుతున్న సర్ ప్రక్రియలో ప్రతి బూత్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని, జూలై 30న విడుదల కానున్న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో ఎలాంటి లోపాలు లేకుండా ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలని సూచించారు. బూత్ లెవల్ అధి కారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు సేకరి స్తున్నందున , కొత్తగా అర్హత పొందిన ఓటర్ల నమోదు , చిరునామా మార్పులు , ఇతర సవరణల విషయంలో ప్రజలకు పూర్తి సహకారం అందిం చాలని బిఎల్‌ఏలకు సూచించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు ఓటర్ల జాబితాలో పేర్లు లేకపోవడం,వివరాల్లో పొరపాట్లు లేదా ఇతర లోపాలు కనిపిస్తే వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిచేయించాలని , ప్రతి బూత్‌లో పార్టీ నాయకులు , బూత్ కమిటీలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్న ఎమ్మెల్యే , ప్రజల ఓటు హక్కును కాపాడడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ వ్యక్తం చేస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ , ఇతర రాష్ట్రాల్లో తలెత్తిన వివాదాల తరహా పరి స్థితులు తెలంగాణలో పునరావృతం కాకుండా అప్రమత్తంగా వ్యవ హరించాలని సూచించారు.

# చట్టాలపై అవగాహన పెంచుకోండి, వ్యసనాలకు దూరంగా ఉండండి..

- మత్తుతో జీవితాలను అంధకారం చేసుకోవద్దు..
- డ్రగ్స్ బారిన పడితే భవిష్యత్తు అంధకారమే..
- సీనియర్ సివిల్ జడ్జి సురేష్..
- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య..
- సనా ఇంజనీరింగ్ కళాశాల, తేజ విద్యాలయాలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన సదస్సు..



**కోదాడ, జూన్ 27/ ప్రజావాణి** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని తేజ విద్యాలయ, సనా ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా తేజ విద్యాలయా నందు సీనియర్ సివిల్ జడ్జి సురేష్, సనా ఇంజనీరింగ్ కళాశాల నందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య లు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.విద్యార్థి దశ నుంచే చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమన్నారు. యువత మాదకద్రవ్యాల వంటి వ్యసనాలకు దూరంగా ఉండి, తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల వినియోగం, రవాణా వల్ల ఎదురయ్యే చట్టపరమైన కఠిన శిక్షలను, వివిధ న్యాయపరమైన అంశాలను ఆమె విద్యార్థులకు వివరించారు. కష్టపడి చదువుకొని తల్లిదండ్రులు కన్న కలలను నెరవేర్చాలన్నారు. మాదకద్రవ్యాల జోలికి వెళ్ళమంటూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సదస్సులో రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి,బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, కళాశాల ప్రిన్సిపల్ గోపిరెడ్డి, యడ్లపల్లి వెంకటేశ్వర్లు, యశ్వంత్ రామారావు, ఉయ్యాల నరసయ్య, పెద్దబ్బాయి,నవీన్, హుస్సేన్, శరత్ కుమార్, రియాజ్, కళాశాల అధ్యాపకులు, న్యాయశాఖ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# భూవరాహ యజ్ఞంలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల

- కల్పవృక్ష నారసింహుని దయతో ప్రతి రైతు కుటుంబం సుభిక్షంగా ఉండాలి
- రైతు సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న డా.కృష్ణ చైతన్య స్వామి సేవలు అభినందనీయం.. మంత్రి తుమ్మల
- భూవరాహ యజ్ఞం భద్రగిరిలో నిర్వహించడం అభినందనీయం. ఎమ్మెల్యే తెల్లం









**భద్రాచలం/మన ప్రజావాణి (జూన్ 27):** నేలతల్లిని నమ్మిన ఏఒక్క రైతు కంటనీరు పెట్టకూడదని, దేశానికి అన్నం పెట్టే రైతే రాజు కావాలని, భద్రాద్రి పుణ్యక్షేత్రంలోని కల్పవృక్ష నారసింహ స్వామి వారి దివ్య సన్నిధిలో నృసింహ ఉపాసకులు డా. కృష్ణ చైతన్య స్వామి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన భూవరాహ మహాయజ్ఞం ఆధ్యాత్మికత, వ్యవసాయ సంస్కృతి, రైతు సంక్షేమానికి ప్రతీకగా నిలిచింది. భూమిని భరించి రక్షించిన భూవరాహ స్వామి అనుగ్రహంతో ప్రతి రైతు కుటుంబం సిరిసంపదలతో వర్ధిల్లాలని, పంటలు పుష్కలంగా పండాలని వేలాది మంది రైతులు భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ "కల్పవృక్ష నారసింహుని దయతో ప్రతి రైతు కుటుంబం సుభిక్షంగా ఉండాలని, నేలతల్లిని నమ్ముకున్న ఏ ఒక్క రైతు కన్నీరు పెట్టకూడదని, దేశానికి అన్నం పెట్టే రైతే నిజమైన రాజు అని రైతు బాగుంటేనే రాష్ట్రం, దేశం బాగుంటాయని అన్నారు. రామయ్య నడయాడిన పుణ్యక్షేత్రంలో ఇంత గొప్పగా భూవరాహ యజ్ఞం నిర్వహించడం ఎంతో అభినందనీయమని, ఈ యజ్ఞం రైతుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపి ప్రకృతి అనుగ్రహంతో పంటల సమృద్ధిగా పండాలని ప్రతి రైతు కుటుంబం సుభిక్షంగా ఉండాలని, కోరారు యజ్ఞానంతరం పంపిణీ చేసిన మృత్తికా ప్రసాదం కోసం ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వేలాది మంది రైతులు, భక్తులు తరలివచ్చారు. ఈ పవిత్ర మట్టిని తమ తమ పంట పొలాలలో జల్లుకొని సిరుల పంటలు పండించుకోవాలని రైతు ప్రగతే దేశ ప్రగతి అని అన్నారు. భూమిని దైవంగా భావించే భారతీయ సంస్కృతిలో రైతు కేవలం అన్నదాత మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును నిర్మించే యజ్ఞకర్త అని, భూవరాహ స్వామి కృపతో ప్రతి పొలం పచ్చగా కళకళలాడాలని, ప్రతి రైతు ఇంట ఆనందం నిండాలని, రైతే రాజుగా వెలిగే స్వర్ణయుగం రావాలని భద్రగిరి నుంచి చేసిన ఈ మహా ప్రార్థన దేశమంతటా సస్యశ్యామలాన్ని విరజిమ్మాలని అన్నారు. యజ్ఞవేదిక వద్ద నెలకొన్న ఆధ్యాత్మిక వాతావరణం ప్రతి ఒక్కరినీ భక్తి పారవశ్యంలో ముంచెత్తింది రైతు చెమటతోనే దేశ ఆర్థిక వ్యవస్థ నిలబడుతుందని కల్పవృక్ష నారసింహ స్వామి వారి దయతో ప్రతి రైతు కుటుంబం సుఖశాంతులతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు చేశారు. భూవరాహ మహాయజ్ఞం ద్వారా వెలువడిన సందేశం ఒక్కటే ప్రతి పొలం బంగారు పంటలతో కళకళలాడాలని, ఏ రైతు అప్పుల బాధతో కన్నీరు పెట్టుకోని సమాజం నిర్మితమవాలని, రైతే రాజుగా వెలిగే స్వర్ణయుగం ఆవిష్కృతం కావాలని భద్రగిరి గడ్డపై జరిగిన ఈ మహా యజ్ఞం దేశమంతటికీ స్ఫూర్తిగా నిలిచింది. నేటి ఆధునిక కాలంలో రైతు శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించి 32 దివ్య క్షేత్రాలు నుండి మట్టిని సేకరించి ప్రత్యేక పూజలు చేసి భూ వరాహ యజ్ఞం చేసి ఆ మట్టి ప్రసాదాన్ని రైతులకు అందించిన నృసింహ ఉపాసకులు డా.కృష్ణ చైతన్య స్వామిని ప్రత్యేకంగా తుమ్మల అభినందించారు. భూ వరాహ యజ్ఞం కొరకు ముఖ్య అతిథిగా వచ్చిన మంత్రిని ఆలయ మర్యాదలతో స్వాగతించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు టిపిసిసి జనరల్ సెక్రటరీ నాగ సీతారాములు పార్టీ శ్రేణులు కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల డీఎస్పీ ఆకస్మిక తనిఖీ

- వెల్గటూర్ పోలీస్ స్టేషన్‌లో రికార్డుల పరిశీలన





**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, వెల్గటూర్ జూన్ 27 (ప్రజావాణి):** వెల్గటూర్ పోలీస్ స్టేషన్‌ను జగిత్యాల డీఎస్పీ కె. పురుషోత్తం రెడ్డి వార్షిక తనిఖీల్లో భాగంగా ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్‌లోని రికార్డులు, సీసీటీఎన్ఎస్, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని, మహిళలు, వృద్ధుల ఫిర్యాదులపై మానవీయ కోణంలో స్పందించాలని సూచించారు. సైబర్ నేరాలు, గంజాయి, అక్రమ రవాణాపై కఠిన నిఘా ఉంచాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం సిబ్బందితో సమీక్ష నిర్వహించి, ప్రజల విశ్వాసాన్ని పెంపొందించేలా పారదర్శకంగా విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి, స్థానిక ఎస్సై ఉదయ్ కుమార్, ధర్మపురి ఎస్సై మహేష్, బుగ్గారం ఎస్సై సతీష్, గొల్లపల్లి ఎస్సై కృష్ణసాగర్ రెడ్డి, వెల్గటూర్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బందిఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరల పంపిణీ

- ముఖ్య అతిథులుగా సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్ యాదవ్





**రామచంద్రాపురం,జూన్ 27 (ప్రజావాణి):** రామచంద్రాపురం జీహెచ్ఎంసీ కార్యాలయంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల (డ్వాక్రా) మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సింధు ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, మహిళల ఆర్థిక సాధికారత, సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను స్వయం సహాయక సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకుని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ స్వాతి రెడ్డి, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్, కమ్యూనిటీ ఆర్గనైజర్ జ్యోతి, డ్వాక్రా స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణలో కాంగ్రెస్ కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలి

- టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తొర్రూర్ జూన్ 27(ప్రజావాణి)** ఓటర్ జాబితా సవర్ణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం తొర్రూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక సర్పంచులు, పార్టీ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. అనంత రం ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంపై పార్టీ శ్రేణులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు పార్టీ శ్రేణులందరూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, పార్టీ శ్రేణులు సంబంధిత బి ఎల్ ఓ లతో సమన్వయం చేసుకుంటూ ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాల సవరణ, ధృవీకరణ ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు.
ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటం మనందరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ఓటు హక్కును పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆయా గ్రామాల సర్పంచులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జారె చొరవతో చెరువులకు మహర్దశ

- కృతజ్ఞతలు తెలిపిన నాయుడుపేట గ్రామ రైతులు



**దమ్మపేట, ప్రజావాణి న్యూస్, జూన్ 27:** దమ్మపేట, మండల పరిధిలోని నాయుడుపేట గ్రామంలో ఎన్నో ఏళ్లుగా మరమ్మత్తులకు నోచుకోని బుడుగుల చెరువు అలుగు శాసనసభ్యులు జారె ఆదినారాయణ ప్రత్యేక చొరవతో పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, చెరువు కింద సాగు చేసే రైతులు రాష్ట్ర ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాదాల నాగబాబు మాట్లాడుతూ చెరువు కింద సాగు చేసే రైతులకు మరమ్మత్తుల వల్ల ఎంతో మేలు జరుగుతుందని, గతంలో అలుగులు కాలవల నిర్వహణ లేకపోవడం వల్ల అవి క్షీణించి పోయాయన్నారు. స్థానిక శాసనసభ్యులు ప్రత్యేక చొరవతో ఇందిరమ్మ చెరువు బాట కార్యక్రమం ద్వారా అలుగులకి, గట్టు మరమ్మత్తులు, కోతకు గురైన వాటిని సరి చేయించడం సంతోషకరమని, నీటిని విడుదల చేయడానికి తూములు కాలువలు మరమ్మత్తులు చేయడం శుభ పరిణామం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాదాల చంద్రరావు , కందుల వెంకటేశ్వరరావు, స్వర్ణాల శ్రీనివాసరావు, ఆయకట్టు రైతులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గోదావరి నది కరకట్ట విస్తరణ పనులపై సమీక్ష

- కరకట్ట పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని మంత్రి ఆదేశాలు





**భద్రాచలం/మన ప్రజావాణి (జూన్ 27):** గోదావరి వరద 70 అడుగులకు పైగా వరద వచ్చిన భద్రాచలం పట్టణంలోకి వరద నీరు రాకుండా కరకట్ట విస్తరణ పనులు ఇరిగేషన్, నేషనల్ హైవే అధికారులు సమన్వయంతో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. శనివారం రోజు భద్రాచలంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న కరకట్ట పనులను ప్రత్యక్షంగా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1986వ సంవత్సరంలో భద్రాచలంలో ఉన్న గోదావరి జలప్రళయాన్ని పరిగణలోకి తీసుకొని నూతనంగా కరకట్ట నిర్మాణం చేపట్టామని, ఉమ్మడి రాష్ట్రంలో భద్రాచలం వద్ద గోదావరి కరకట్ట నిర్మాణం చేపట్టడం వలన భద్రాచలం పట్టణం, పరివాహక ప్రాంతాలను గోదావరి వరద తాకిడికి గురికాకుండా చాలా వరకు నియంత్రించగలిగామని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గోదావరి కరకట్ట విస్తరణకు 38 కోట్లు మంజూరి చేయగా, విస్తరణ పనులు చేపట్టామని అన్నారు. భద్రాచలం పట్టణానికి కరకట్ట శ్రీరామరక్షగా నిలిచిందని అన్నారు. నూతనంగా నిర్మించే కరకట్ట పైనుంచి క్రాసింగ్ అయ్యే జాతీయ రహదారి బ్రిడ్జి డిజైన్ జాప్యం వల్ల కరకట్ట నిర్మాణం పనులు కొంత ఆలస్యమైందని అన్నారు. కరకట్ట నిర్మాణం పనులకు ఎటువంటి ఆటంకాలు సందేహాలు లేనందున నీటిపారుదల శాఖ అధికారులు, జాతీయ రహదారుల శాఖ ఇంజనీర్లతో కలిసి నిర్మాణ పనుల పురోగతి పనులను పరస్పర సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే గోదావరి వరదలను దృష్టిలో ఉంచుకొని ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని సూచించారు. గోదావరి వరదల సమయంలో భద్రాచలం పరిసర ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించే విధంగా కరకట్ట నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పీవో బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట, నీటిపారుదల శాఖ అధికారులు, జాతీయ రహదారుల శాఖ ఇంజనీర్లు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేటలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ :

- ఎమ్మెల్యే జారే ఆదేశాల మేరకు పంపిణి చేసిన మండల కాంగ్రెస్ నాయకులు



**అశ్వారావుపేట,ప్రజావాణి న్యూస్, జూన్ 27'** అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు అశ్వారావుపేట మున్సిపల్ పరిధికి చెందిన రాజేష్ కుమార్‌కు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్న రాజేష్ కుమార్‌కు ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను అందించి, ఈ పథకం పేద కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తోందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ,అశ్వారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు జూపల్లి ప్రమోద్ బాబు, అశ్వారావుపేట కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు నంద్రు రమేష్, సూరపనేని ఫణి, రాజు, అల్లాడి రామారావు, గుమ్మల్ల గోపి తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారుడు రాజేష్ కుమార్ అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కి మరియు సహకరించిన అశ్వారావుపేట కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# 1141 సర్వే నెంబర్ గల మట్టిని అభివృద్ధి కోసమే వాడుతున్నాం

- ప్రతిపక్ష పార్టీ నిజానిజాలు తెలవకుండా బురద జల్లడం మంచిది కాదు



**మన సమగ్ర ప్రజావాణి జూన్ 27 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** ఈరోజు అందోల్ జోగిపేట కు సంబదించిన 1141 సర్వే నెంబర్ లో గల మట్టిని అభివృద్ధి కోసం అజ్జమర్రి బండపోతుగల్ నుండి జోగిపేట అంబేద్కర్ చౌరస్తా వరకు అద్భుతమైన రవాణా సౌకర్యం కలుగజేస్తున్న తెలంగాణ మంత్రివర్యులు దామోదర రాజనరసింహ అక్కడ రోడ్డుకు సంబంధించి గ్రావెల్ మట్టి అవసరం పడుతుంది కాబట్టి మైనింగ్ అధికారులకు మే 22 రోజున అప్లికేషన్ పెట్టుకోవడం జరిగింది ఈ విషయం ఆర్డీవో మరియు ఎమ్మార్వో కు తెలపడం జరిగింది. అధికారులు అందోల్ జోగిపేట అభివృద్ధి కోసమే పర్మిషన్ ఇవ్వడం జరిగింది. ఈ మట్టిని ఎవరింటికి గాని దళారులకు గాని పంపించడం లేదు కేవలం అజ్జమర్రి రోడ్డు అభివృద్ధి కోసమే మట్టిని వడడం జరుగుతుంది. ప్రతిపక్ష పార్టీ వాళ్లు చేసిన ఆరోపణలు మేము కాంగ్రెస్ పార్టీ తరపున ఖండిస్తున్నాం ఆరోపణలు చేసేముందు నిజా నిజాలు తెలుసుకోవాల్సిందిగా హెచ్చరిస్తున్నాం అభివృద్ధి కోసం అందరం పాటుపడుతాం అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ప్రదీప్ గౌడ్, హరికృష్ణ గౌడ్, కౌన్సిలర్ తోట్ల రామకృష్ణ ,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ కౌన్సిలర్లు జ్యోతి ప్రదీప్ గౌడ్, కల్పన హరికృష్ణ గౌడ్,మాధవి శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# ముగిసిన మొహరం వేడుకలు.



**కమాన్ పూర్,మన సమగ్ర ప్రజావాణి జూన్ 27.**కమాన్ పూర్ మండలంలో మొహరం వేడుకలు ఘనంగా ముగిశాయి.కమాన్ పూర్ మండల కేంద్రంలో పాటు గుండారం,రొంపి కుంట,పేరా పల్లి,రాజాపూర్ గ్రామాల్లో మొహరం వేడుకలు ఘనంగా ముగిశాయి.గత పది రోజులుగా గ్రామాల్లో ఆయా ఆశిర్ ఖానాల్లో పీర్లను కూర్చోబెట్టారు.అనంతరం చిన్న సర్గతి,శనివారం సర్ గతి తో వేడుకలను ముగించారు.ఉదయం నుండి గ్రామాల్లో పీర్లను డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపు నిర్వహించారు.భక్తులు పీర్లకు దట్టిలు కట్టి కూడుకలు సమర్పించారు.గ్రామాల్లో కులమతాలకు అతీతంగా ఈ వేడుకలను నిర్వహించారు.

# మతసామ్రాస్యానికి నిలువెత్తు నిదర్శనం...మొహరం

- డీసీసీ కార్యదర్శి గాండ్ల మోహన్.



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూన్ 27**పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో మొహరం పండుగ సందర్భంగా డీసీసీ కార్యదర్శి గాండ్ల మోహన్ పీరీలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. మత సమరస్యంతో హిందువులు,ముస్లింలు కలిసి నిర్వహించుకునే ఈ గొప్ప పండుగలో పాల్గొన్న గాండ్ల మోహన్ మాట్లాడుతూ...మా కుటుంబానికి చిన్ననాటి నుండి మొహరం పీరీలతో అనుబంధం ఉంది.ప్రతి సంవత్సరం ఆనవైతిగా మొక్కులు చెల్లించడం మా కుటుంబ ఆచారం.ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది.మతాలకు అతీతంగా అందరం కలిసిమెలిసి జీవించాలి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు యూసుఫ్ లల్లు,కమాన్ పూర్ గౌడ సంఘం అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నగునూరి నరసయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి



**కమాన్ పూర్,మన సమగ్ర ప్రజావాణి జూన్ 27.**నూతన రైతులు రైతు భరోసా కొరకు దరఖాస్తు చేసుకోవాలని కమాన్ పూర్ మండల వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ రైతులను కోరారు.ఈ యొక్క వర్షాకాలం సీజన్ గాను రైతు భరోసా నమోదు కొరకు అవకాశం కలదు.కావున కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు అదేవిధంగా బ్యాంక్ అకౌంట్ మార్పు చేయదలచుకున్న రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని సూచించారు.కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకములు,ధరణి, భూభారాతి లో తేదీ 2026.06.15 వరకు నమోదు అయినటువంటి రైతు సోదరులు దరఖాస్తు చేసుకోవాలి అని కోరారు. అదేవిధంగా బ్యాంకు నెంబరు మార్పు చేదల్చుకున్న రైతులు సంబంధిత విస్తరణ అధికారి వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.రైతు భరోసా కొరకు సమర్పించవలసిన పత్రాలు,దరఖాస్తు ఫారం, బ్యాంకు పుస్తకము జిరాక్స్,పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్ .గతంలో రైతు భరోసా పొందుతున్న రైతులు మరల దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదని దీన్ని గత రైతులు గుర్తించాలని పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే కుంభం నివాసంలో సర్ ఎన్యూమరేషన్ పూర్తి...

- అధికారులకు సహకరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 27:**ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శనివారం రోజు వలిగొండ లోని తమ నివాసంలో ఓటరు వివరాల ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులకు , బూత్ లెవల్ సిబ్బందికి తమతో పాటు కుటుంబ సభ్యుల వివరాలను అందజేసి నమోదు చేయించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ వివరాలను పరిశీలించి , ఎన్యూమరేషన్ ప్రక్రియకు సహకరించాలని స్థానిక శాసనసభ్యులు ప్రజలకు పిలుపునిచ్చారు.

# బిల్లు లువిడుదల చేయాలని నిరసన

- నాలుగేళ్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి
- ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం హెచ్1 అధ్యక్ష కార్యదర్శులు డిమాండ్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** తెలంగాణ వైద్య మరియు ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం హెచ్ వన్ యూనియన్ యూనియన్ ఖమ్మం జిల్లా పక్షాన జాతీయ క్షయ నివారణ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ ఉద్యోగులకు గత నాలుగు సంవత్సరాలుగా పిఓఎల్ పెట్రోల్ ఎలవెన్సెస్ మరియు డేటా ఎలివేన్స్ ఎఫ్ టి ఏ తదితర బిల్లులు రాకపోవడం నీ నిరసిస్తూ శనివారం డిస్టిక్ టీబీ కంట్రోల్ ఆఫీస్ నందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. తదానంతనం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు కి వినతి పత్రం అందించడం జరిగింది ఈ సందర్భంగా తక్షణం ప్రభుత్వం స్పందించి పిఓఎల్ లేదా ఇతర బిల్లులు విడుదల చేయని యెడల నిరవధిక నిరసన కార్యక్రమాలు చేపడతామని జిల్లా వైద్యాధికారి కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వి కృష్ణారావు కార్యదర్శి ఎన్ సందీప్ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ ట్రెజరర్ శివ సభ్యులు ఉపేందర్, విజయ్ కుమారి, ఇందిరా, ఇమామ్, మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న స్వామికి ఘనంగా వసంతోత్సవ సేవ...

- ఆహా ఏమి ఈ భాగ్యము.. శ్రీనివాసుడు నిత్య కళ్యాణ మహోత్సవము.
- స్వర్ణగిరి మాడవీధుల్లో శ్రీవారి తిరువీధి ఉత్సవ సేవ.
- నాయనానందకరంగా జల నారాయణుడికి నక్షత్ర హారతి.









**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 27**తెలంగాణలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవ స్థానంలో శనివారం రోజు ఉదయం 7 గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి మనీ మాయ శోభిత స్వర్ణ భరణములతో పరిమళ భరిత పుష్ప మాలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ అష్ట లక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పంచామృతాలు అనగా పసుపు సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను నయనానందకరంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ఆలయ అర్చక స్వాములు కర్పూర మంగళ హారతులను స్వామి వారికి సమర్పించారు. ఉదయం 10:30కు శ్రీవారికి పట్టు పితంరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్ప మాలతో అలంకరించి నిత్య కళ్యాణం మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణ్ స్వామి దివ్య కరములచే అంగరంగ వైభవంగా నిర్వహించగా భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. స్వామివారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు నేటి సాయంత్రం ఆలయ తిరు మడ వీధులలో స్వర్ణగిరీష్యుని ఊరేగించగా స్వర్ణగిరి మాడవీధులు గోవింద నామాలతో మారు మోగాయి. శనివారం సందర్భంగా ఆలయానికే ఆకర్షణీయంగా నిలిచిన జల నారాయణుడికి నక్షత్ర మంగళహారతులను ఆలయ అర్చక స్వాములు సమర్పించారు. ఈరోజు శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించు కున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# రేగళ్ల పెద్దతండా గ్రామంలో ముమ్మరంగా "సర్" కార్యక్రమం

- అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యం
- సర్పంచ్ లావుడ్య పూర్ణ



**లక్ష్మీదేవిపల్లి/మన ప్రజావాణి (జూన్ 27):** రేగళ్ల పెద్దతండా గ్రామ పంచాయతీ పరిధిలో "సర్" (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ లావుడ్య పూర్ణ ఆధ్వర్యంలో ముమ్మరంగా నిర్వహించారు. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించాలనే లక్ష్యంతో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, సర్ నమోదు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లావుడ్య పూర్ణ మాట్లాడుతూ "భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ప్రసాదించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు ఓటు హక్కు, ప్రతి అర్హుడు తన ఓటు హక్కును తప్పనిసరిగా నమోదు చేసుకుని పరిరక్షించుకోవాలి. ఇంటింటికీ అందజేస్తున్న సర్ ఫారాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తిగా నింపి, సంబంధిత బిఎల్ఓకి అందజేయాలి. అప్పుడు మాత్రమే మీ ఓటు హక్కు భద్రంగా ఉంటుందని తెలిపారు. అలాగే, గ్రామ ప్రజలకు ఫారాలు నింపడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామ పంచాయతీ తరఫున ఐదుగురు విద్యావంతులైన యువకులను నియమించి, ప్రతి ఇంటికి వెళ్లి ఫారాలు సక్రమంగా నింపేందుకు సహాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును కాపాడుకోవాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉ బిఎల్ఓ ఇస్మాయిల్, పంచాయతీ సిబ్బంది వీరన్న, గ్రామ ప్రజలు, ఇతరులు పాల్గొన్నారు. గ్రామంలో సర్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు గ్రామ పంచాయతీ ప్రత్యేక చర్యలు చేపడుతోంది.

# ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమానికి సహకరించాలి

- బోడుప్పల్లో చురుకుగా సాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ
- ఎస్ఐఆర్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్
- ఎన్ఐఎన్ కాలనీలో ఇంటింటికి ఎస్ఐఆర్





**మేడిపల్లి జూన్ 27( మన ప్రజావాణి)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమాలు చురుకుగా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా ఎన్ఐఎన్ కాలనీలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో మేడ్చల్ జిల్లా బి బ్లాకు ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ పాల్గొని ఓటర్లకు ఎస్ఐఆర్ పై అవగాహన కల్పిస్తూ,పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కొత్త కిషోర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని,అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు,ఇతర వివరాల్లో ఏవైనా మార్పులు ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి సవరణలు చేయించు కోవాలని కోరారు.18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులు వెంటనే ఓటును నమోదు చేసుకోవాలని,ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా ఎప్పటికప్పుడు ఓటరు జాబితాలో తమ వివరాలను పరిశీలించుకోవడం అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ చంద్రకళ,బి ఎల్ ఓ అనిత, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్త,ఎన్ఐఎస్ కాలనీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ గౌడ్,ప్రధాన కార్యదర్శి నంగులూరి నాగరాజ్, సంయుక్త కార్యదర్శి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన సుందిల్ల గ్రామ సర్పంచ్

- గుండెపోటుకు గురైన వ్యక్తికి సకాలంలో సీపీఆర్.
- ప్రాణాలు కాపాడిన సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి.
- మంథని మార్గంలో అప్రమత్తతతో స్పందన.
- ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి సకాలంలో సహాయం.







**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జూన్ 27**మంథని మార్గంలో ప్రయాణిస్తున్న సమయంలో రోడ్డుపై ఒక్కసారిగా గుండెపోటుకు గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని గమనించిన సుందిల్ల గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి వెంటనే స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారు.పరిస్థితిని అర్థం చేసుకున్న ఆయన, ఆలస్యం చేయకుండా బాధితుడికి అత్యవసర ప్రథమ చికిత్సలో భాగంగా సీపీఆర్,కార్డియో పల్మనరీ రీససిటేషన్ అందించి ప్రాణాలను కాపాడేందుకు విశేష కృషి చేశారు. అనంతరం గుండెపోటుకు గురైన వ్యక్తి బంధువులకు సమాచారం అందించడంతో కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది.సర్పంచ్ నరేందర్ రెడ్డి చూపిన అప్రమత్తత,ధైర్యం, మానవత్వం కారణంగా బాధితుడికి సకాలంలో సహాయం అందడంతో ప్రాణాపాయం తప్పినట్లు స్థానికులు తెలిపారు.ప్రజాప్రతినిధిగా మాత్రమే కాకుండా,ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచే మానవతావాదిగా ఆయన మరోసారి తన సేవాభావాన్ని నిరూపించుకున్నారు.ఈ ఘటనపై గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు,స్థానికులు సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డిని అభినందిస్తూ,ప్రజాసేవ అంటే ఇదే,ఆపదలో ఆదుకునే నాయకుడే నిజమైన నాయకుడు అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ, అవసరమైన సమయంలో వెంటనే స్పందించే సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి,గ్రామ వార్డు సభ్యుడు రామగిరి స్టాలిన్,కుర్రి నరేష్,సేవలు సుందిల్ల గ్రామానికి గర్వకారణంగా నిలిచాయి.

# సింగరేణి కార్మికుల పిల్లలపై ఫీజుల భారం ఎందుకు....?

- కాంగ్రెస్ పాలనలో దోచుకుంటున్న బిఆర్ఎస్ నాయకుడు.
- పట్టించుకోని సింగరేణి యాజ మాన్యం.
- సిబిఎస్ఈ ఏర్పాటు చేయాలి.
- బిజెపి ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ డిమాండ్.



**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జూన్ 27**సింగరేణి సౌజన్యంతో నడుస్తున్న సెంటెనరీ కాలనీ వాణి హైస్కూల్‌లో ఇటీవల ఫీజుల పెంపు సింగరేణి కార్మిక కుటుంబాలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.పాఠశాలలో మౌలిక సదుపాయాల విస్తరణ, విద్యా ప్రమాణాల మెరుగుదల లేదా కొత్త సౌకర్యాల కల్పన వంటి అంశాలపై స్పష్టమైన వివరాలు వెల్లడించకుండా ఫీజులు పెంచడం సమంజసమేనా అనే ప్రశ్న తలెత్తుతోంది.సింగరేణి కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నడవాల్సిన విద్యాసంస్థల్లో సాధారణ కార్మిక కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం మోపడం బాధాకరం.ఈ అంశంపై సింగరేణి యాజమాన్యం,సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఫీజుల పెంపుపై పూర్తి వివరాలు వెల్లడించాలి.అలాగే తల్లిదండ్రుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని ఫీజుల పెంపును పునఃసమీక్షించాలని బీజేపీ పార్టీ పక్షాన డిమాండ్ చేయడం జరిగింది.కార్మికుల పిల్లల విద్య హక్కును కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత,చోద్యం చూస్తున్న డీఈవో,ఎంఈఓ వీరిపైన విద్యాశాఖ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామని,టిఆర్ఎస్ నాయకుడు దోచుకుంటుంటే చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తింపు సంఘం ప్రాతినిత సంఘాలు పట్టించుకోవడం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్, సెంటనరికాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, మెరుగు శ్రీకాంత్,దంతుల సురేష్,కమలాకర్,తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవునిపల్లి గ్రామంలో10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం...

- మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్..
- ప్రజా ఆది నేతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులకు ..
- సీసీ రోడ్డు నిర్మాణ పనులను లాంఛనగా ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోగురి పురుషోత్తం రెడ్డి..





**షాద్ నగర్ ప్రజావాణి జూన్ 27:**ఈ రోజు కొందుర్గు మండల పరిధిలోని లక్ష్మీదేవునిపల్లి గ్రామంలో నేషనల్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్ అనగా. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిధులు 10 లక్షల రూపాయలతో అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను శనివారం లాంఛనగా ప్రారంభించారు. ఈకార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోగురి పురుషోత్తం రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణా రెడ్డి, గోవర్ధన్ గౌడ్ ఈ నిర్మాణ పనులను. ప్రారంభించారు.గ్రామ సర్పంచ్ దామోదర్, ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్ ,మాజీ సర్పంచ్ నర్సింలు,ప్రశాంత్,పెంటయ్య,రాజు,రవి,వార్డ్ మెంబర్ రాజు,గ్రామస్తులు ,వెంకటేష్,నర్సింలు ఉషయ్య తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా స్థానిక గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి, పనులు ప్రారంభమయ్యేలా కృషి చేసినందుకు గాను మా గ్రామం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు మరి అలాగే ఆయన చేసిన మేలుకు ఎన్నడు మరువబిమని స్థానిక ఎమ్మెల్యే శంకరన్నకు, ప్రజాప్రతినిధులకు లక్ష్మీదేవునిపల్లి గ్రామస్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రోడ్డు నిర్మాణంతో గ్రామంలో రవాణా ఇబ్బందులు తొలగిపోతాయని గ్రామానికి చాలా మేలు జరుగుతుందని వారు అన్నారు ..

# బోగస్ ఓట్లను ఏరి వేసేందుకే సర్ ప్రక్రియ ప్రారంభం

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలుకు ఎమ్యూనరేషన్ పత్రాలను అందించిన ఎమ్మెల్యే
- ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అప్రమత్తంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు సూచన









**షాద్ నగర్ ప్రజావాణి జూన్ 27**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్: బోగస్ ఓట్లను ఏది వేసేందుకే సర్ ప్రక్రియను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరించారు. శనివారం ఫరూక్ నగర్ మండల పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు ఎమ్యూనరేషన్ ఫారాలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందించారు. అదేవిధంగా గ్రామంలోని కొంతమంది ఓటర్ లబ్ధిదారులకు ఎమ్మినరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ అర్హులైన ఓటర్లందరికి ఒకే చోట ఓటు ఉండే విధంగా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని వివరించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను పొందాలంటే ప్రజాస్వామ్య దేశంలో ఒకే చోట ఒకే ఓటు ఉండాలని నినాదంతోనే ఈ సర్ ప్రక్రియను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వివరించారు. కుల మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా సర్ ప్రక్రియను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. బిఎల్ఓ లు, బి ఎల్ ఏ లు బూతుల వారిగా పకడ్బందీగా విధులు నిర్వహిస్తూ అర్హుడైన ప్రతి ఒక్కరి ఓటును జాబితాలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఒక వజ్రాయుధం లాంటిదని, ఈ ఓటు హక్కుతోనే ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులుగా రాజకీయ నాయకులు వ్యవహరిస్తున్నారని వివరించారు. ఓటు అనేది లేకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థని ఉండదని, రాజ్యాంగం కల్పించిన అక్కులో భాగంగానే ఓటు హక్కు ఎంతో ముఖ్యమైందని వివరించారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా పార్టీ శ్రేణులు అప్రమత్తంగా పనిచేయాలని కోరారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదు చేసుకునేలా సహకరించాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితాలో నుంచి తప్పిపోకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరి బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, లింగారెడ్డి గూడా సర్పంచ్ ఎం సి ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ అశోక్, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, ఫరూక్ నగర్ తాసిల్దార్ నాగయ్య తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మ్యాగ్నెట్ పాఠశాల తీరుపై ఎస్ఎఫ్ఐ ఆగ్రహం..

- పాఠశాలలోనే పుస్తకాల విక్రయం నిబంధనలకు విరుద్ధమని విమర్శ..
- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్..
- విద్యను వ్యాపారంగా మార్చొద్దని హెచ్చరిక ...
- అధికారుల తక్షణ జోక్యం కోరిన ఎస్ఎఫ్ఐ..



**షాద్ నగర్ ప్రజావాణి జూన్ 27:**షాద్‌నగర్ ప్రాంతంలోని మ్యాగ్నెట్ పాఠశాల యాజమాన్యంపై విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పాఠశాల ప్రాంగణంలోనే విద్యార్థులకు నోట్‌బుక్స్, టెక్స్ట్‌బుక్స్ విక్రయించడం ద్వారా విద్యను వ్యాపారంగా మార్చుతున్నారని ఎస్ఎఫ్ఐ డివిజన్ ఇన్‌చార్జ్ శ్రీకాంత్ ఆరోపించారు. పాఠశాలను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల్లోనే పుస్తకాల విక్రయాలు నిర్వహించడం తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపే చర్య అని విమర్శించారు.విద్యాసంస్థలు విద్యాబోధనకే పరిమితం కావాలని, వ్యాపార కార్యకలాపాలకు వేదికలుగా మారడం ఆందోళనకరమని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల అవసరాలను అవకాశంగా తీసుకుని లాభార్జనే లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను బేఖాతరు చేస్తున్నాయని శ్రీకాంత్ మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తుతో వ్యాపారం చేయడం సమాజానికి మంచిది కాదని పేర్కొన్నారు. పాఠశాలల్లో పుస్తకాల విక్రయాలపై విద్యాశాఖ అధికారులు వెంటనే విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై తగిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. తల్లిదండ్రులు కూడా తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా బలవంతపు కొనుగోళ్లకు గురైతే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సంఘం సూచించింది.అయితే,ఎస్ఎఫ్ఐ చేసిన ఈ ఆరోపణలపై మ్యాగ్నెట్ పాఠశాల యాజమాన్యం నుంచి అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది. అధికారులు విచారణ అనంతరం వాస్తవ పరిస్థితులు వెల్లడయ్యే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్, రామ్ చరణ్, చరణ్ సుజనా వినోదే శ్రీకాంత్ ఆదిల్బ్ సాయి శివ రామ్ చరణ్ నాని రాకేష్ హరీష్ తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్పయాత్ర పోస్టర్లు ఆవిష్కరణ





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప యాత్ర ను కేకే కమిటీని ఏర్పాటు చేసినందుకు గాను ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిష్టర్ సంఘం ఆధ్వర్యంలో 101 కార్లతో శ్రీ జోగులాంబ పుణ్య క్షేత్రానికి తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప యాత్రకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది . తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిష్టర్ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుపులేటి నాసరయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిష్టర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె.వి కృష్ణారావు మాట్లాడుతూ ఈనెల 29వ తారీకు సోమవారం నాడు చేపట్టిన సంకల్ప యాత్రకు తెలంగాణ నలుమూల నుంచి కార్లతో బయలుదేరి తెలంగాణ ఉద్యమకారులందరూ పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయవలసిందిగా కోరారు . ఈ కార్యక్రమంలో పగడాల నరేందర్ , బచ్చల పద్మాచారి , లింగనబోయిన సతీశ్ , కేలోత్ రవిచంద్ర చౌహాన్ , మేలవెల్లి వెంకటేశ్వరరావు , రెడ్డే బోయిన వరలక్ష్మి , గాజుల రవి కుమార్ , భుక్య శ్రీనివాస్ నాయక్ , వసీం ఖాన్ , బురాన్ , ఆసిఫ్ , అల్లిక సంతోష్ యాదవ్ , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి , ఉపేందర్ , వేముల సతీష్ , స్వరూప రెడ్డి , కమలమ్మ , ధనలక్ష్మి , యక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

# డ్రంకెన్ డ్రైవ్ కేసులో దొరికితే జైలు శిక్ష

**ప్రజావాణి శాయంపేట :**పోలీసుస్టేషన్ కు చెందిన డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఒకరికి 3 మూడు రోజుల జైలు శిక్ష మరియు 2000/- జరిమానా. బైరీ శంకర్ గోవిందపూర్ , మిగతా ఆరుగురికి జరిమానా మురహరి సంపత్, వెంకటాపూర్, 2)కట్ట చంటి, కోరుట్ల 3)తుమ్మల అనిల్ ప్రగతి సింగారం,శాయంపేట, 4)లాడే తిరుపతి, వరంగల్ 5)రత్నం దేవరాజు కాళేశ్వరం ,6)దోయియిపడి రాజా శివాజీ కొత్తగాట్టు సింగారం, లకు జరిమానా గా 7500/- వేసినారు. సెకండ్ క్లాస్ ఇంచార్జ్ .మేజిస్ట్రేట్ అండ్ అడల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీవల్లి శైలజ . మరోకసారి డ్రింక్ చేసి వాహనం నడిపితే జైలుకు పంపిస్తా అని హెచ్చరించారు.

# గృహప్రవేశంలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి.





**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జూన్ 27**రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో పులి లక్ష్మి,తిరుపతి,వీరవేని మౌనిక,రమేష్ గౌడ్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి పాల్గొని గృహ యజమానులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరవడం హర్షణీయమని పేర్కొన్నారు.ఇల్లు ప్రతి కుటుంబానికి భద్రతతో పాటు ఆత్మ విశ్వాసాన్ని అందించే ఆస్తి అని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గృహప్రవేశం చేసిన కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి కుటుంబాలు సుఖ సంతోషాలు,ఆయురారోగ్యాలు,ఐశ్వర్యాలతో వర్థిల్లాలని ఆకాంక్షించారు.

# కాకినాడలో పాము కాటు కు ప్రాణాలు వదిలిన విప్లవ నేత విప్లవ కుమార్

- బొడ్డపాడు నివాసి విప్ల వకుమార్ కాకినాడ లో మృతితో విషాదం..





**పలాస ప్రజావాణి ప్రతినిధి :**శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస మండలము బొడ్డపాడుకు చెందిన బచ్చల విప్లవ కుమార్ విప్లవ నేత పాముకాటు వల్ల కాకినాడ లో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సమస్య రైతు కూలీ కుటుంబము లో. పుట్టిన విప్లవ కుమార్ విప్లవ భావాలకి ఆకర్షించి ఇండియన్ పీపుల్స్ పార్టీ లో రాజకీయ ప్రవేశము చేశారు.అనంతరము విప్లవ రాజయాలకు న్యాయం చేసేందుకు వీలుగా పూర్తి స్థాయిగా ఉద్యమ కోసము తూర్పు గోదావరి జిల్లా కు అప్పటి పార్టీ బదిలీ చేసింది. ఆనాటి నుంచి కాకినాడ లో గిరిజన , రైతు కూలీ సంఘం బోపేతనికి తన వంతు కృషి చేశారు. గత కొంత కాలంగా ఇండియన్ పీపుల్స్ పార్టీ అంటే లిబరేషన్ పార్టీ తో విబేదించినట్లు తెలిసింది. విప్లవ కుమార్ అక్కడ గిరిజున సంఘము ఏర్పాటు చేసి అక్కడ ప్రజలు కోసము పోరాటము చేస్తున్నామని ఆయన వర్గాలు వెల్లడి వ్యక్తం చేస్తున్నారు.. విప్లవ కుమార్ ఆకాల మృతి పట్ల పలాస మండల తెలుగు దేశము పార్టీ నేత కిక్కర దిల్లీరావు తో పాటు బోడపాడు గ్రామపెద్దలు సంతాపము తెలిపారు..

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు అవగాహన

- వివేకానంద విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆంటీ డ్రగ్స్ డే నిర్వహణ.







**సిరిసిల్ల /ప్రజావాణి** స్థానిక అశోక్ నగర్‌లోని వివేకానంద విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా ఆంటీ డ్రగ్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు "మత్తు వదులు -- ముందుకు కదులు", "మందు వద్దు -- ఆరోగ్యమే ముద్దు", "ద్వేషించు మత్తు -- ప్రేమించు భవిష్యత్" వంటి నినాదాలతో పట్టణంలోని ప్రధాన వీధుల్లో మాదకద్రవ్యాల నిరోధక అవగాహన ర్యాలీ చేపట్టారు. ర్యాలీ ద్వారా మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, వాటికి దూరంగా ఉండాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు.అదేవిధంగా విద్యార్థులు యాంటీ డ్రగ్స్ అంశంపై ఆకర్షణీయమైన ప్లకార్డులు తయారు చేసి ప్రదర్శించారు. మాదకద్రవ్యాల నివారణపై అవగాహన పెంపొందించేలా ఉపాధ్యాయులు విద్యార్థులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దిడ్డి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ బుచ్చారావు, మహేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, చిన్నారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారుద

# కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలియజేసిన ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్



**దేవరకొండ ప్రజావాణి జూన్ 27** :గుడిపల్లి మండలం చిలుకమ్రి గ్రామానికి చెందిన మావిళ్ళ లక్ష్మీనారాయణ యాదవ్ గుడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ తొలి అధ్యక్ష పదవి స్వీకరించిన సందర్భంగా వారికి ముచ్చర్ల ఏడుకొండల యాదవ్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్ గారు మాట్లాడుతూ మీ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి మీరు మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోదండపురం సర్పంచ్ మైనం రాధిక శ్రీనివాస్, చిలకమ్రి మాజీ సర్పంచ్ దయాకర్ రెడ్డి, బాలకృష్ణ, మాజీ ఉపసర్పంచలు గజ్జల ఆంజనేయ రెడ్డి, ముచ్చర్ల సత్యనారాయణ, మందాది మల్లయ్య యాదవ్, ముచ్చర్ల శ్రీనివాస్ యాదవ్,కంబాలపల్లి బిక్షం,మైనం కొండల్,లక్ష్మణ్, నాగేష్, కృష్ణయ్య, వెంకటయ్య,శేషగిరి,సురేష్,ఈర్ల మల్లి, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి

- ఇంటింటి ఓటర్ల సర్వేను పరిశీలిస్తున్న మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్







**మేడిపల్లి జూన్ 27( మన ప్రజావాణి)** అర్హత ఉన్న ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదయ్యేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. ఈ మేరకు బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని అశోక్ నగర్‌లో జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా (ఎస్ ఐఆర్) సర్వేను మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పరిశీలించారు. బూత్ నంబర్--418లో సర్వే నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ ఐఆర్ ప్రక్రియలో అర్హులైన ఏ ఒక్కరి ఓటు కూడా తొలగిపోకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండి సర్వేకు పూర్తి సహకారం అందించాలని కోరారు. అలాగే కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు ప్రతి ఇంటిని సందర్శించి ఓటరు వివరాలను పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి, సంజీవ్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, నరసింహ, శ్రీనివాస్ గౌడ్, బీఎల్ఏలు, స్థానిక కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ విస్తరణ పనులు వేగం

- భక్తులకు మెరుగైన దర్శనం.. వసతులు ౧ కల్పించేలా ముందుకు
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- రాజన్న ఆలయం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**ప్రజావాణి వేములవాడ టౌన్ 27 జూన్ 2026**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులు వేగంగా పూర్తి అవుతున్నాయని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ లో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులు, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులను శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ ,పర్యావరణ, అటవీ శాస్త్ర మరియు సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ , జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి పరిశీలించారు. పనుల పురోగతి పై అధికారులను అడిగి తెలుసుకున్నారు.. బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనుల వద్ద ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులు వేగంగా పూర్తి అవుతున్నాయని వివరించారు. ఇప్పటి వరకు 35 శాతం పూర్తి అయ్యాయని



తెలిపారు. శృంగేరి పీఠాధిపతి సూచనలు, ఆగమ శాస్త్రం ప్రకారం భక్తుల మనోభావాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. ఆలయ విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు.. ఆలయ విస్తరణ అభివృద్ధిలో భాగంగా ఒక్కో పనికి ఒక్కో గడువు పెట్టుకొని ముందుకు పోతున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి, మంత్రుల సహకారంతో, శృంగేరి పీఠం వారి సూచనలకు అనుగుణంగా ముందుకు పోతున్నామన్నారు...ప్రస్తుతం అనిమిటి మండపంలో భాగంగా అద్దాల మండపం, బ్రహ్మణ సత్రం, నిత్య అన్నదాన సత్రం, ఇతర పనులు వేగంగా జరుగుతున్నాయని, మరో 1000 సంవత్సరాల పాటు ఉండేలా రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నమని, త్వరలోనే పనులు పూర్తి చేసి భక్తులకు మెరుగైన దర్శనం కల్పిస్తామన్నారు.. వేములవాడ పట్టణంతో పాటు రాజన్న ఆలయాన్ని సమపాళ్లలో అభివృద్ధి చేస్తామని తెలిపారు..47 కోట్లతో రోడ్డు విస్తరణ, ఆరు కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు..రాజన్న ఆలయ అభివృద్ధితో పాటు 20 కోట్లతో బద్ధీ పోచమ్మ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు..నాంపల్లి గుట్టను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని అందులో భాగంగా ఇప్పటికే నాంపల్లి ఎయిర్ ఫోర్స్ విమానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు..రానున్న రోజుల్లో నాంపల్లి గుట్టను పర్యాటక రంగంలో తీర్చి దిద్దుతామని తెలిపారు.. ఆద్యాత్మిక వాతావరణంలో సకల సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని ,భక్తుల మనోభావాలు, ఆగమ శాస్త్ర అనుగుణంగా రాజన్న ఆలయ నిర్మాణం చేపడుతున్నామన్నారు..అంతర ఆలయం అలాగే ఉంటుందని, రాజన్న ఆలయాన్ని అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించి అభివృద్ధి చేస్తున్నామని, శిలలతో నిర్మాణం ఉంటుందని తెలిపారు.. సెక్రటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ.. రాజన్న ఆలయ ఆలయ పనులు పరిశీలించడం జరిగిందన్నారు..వచ్చే ఏడాది ఆలయ విస్తరణ పనులు పూర్తి చేసి భక్తులకు స్వామి వారి దర్శనం కలిగేలా ఏర్పాటు చేస్తున్నాం అన్నారు..రాష్ట్ర ప్రభుత్వం, విప్ సూచనలతో అబివృద్ధి చేస్తున్నామన్నారు. మరిన్ని అభివృద్ధి పనులకు అంచనాలు రూపొందించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం భక్తులకు భీమేశ్వర ఆలయంలో ఆర్జిత సేవలు దర్శనాలు కల్పిస్తున్నామన్నారు..కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, డీఎస్పీ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ ఎస్ఐఆర్ ఫారాలు.. వేగంగా డోర్ టు డోర్ సర్వే.

- చేర్లగోపులారంలో సర్వేను తనిఖీ చేసిన తహసీల్దార్ అశోక్.



**కొండాపూర్, జూన్ 27 (ప్రజావాణి):**స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న డోర్ టు డోర్ సర్వే మండల వ్యాప్తంగా వేగంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కొండాపూర్ మండలంలోని చేర్లగోపులారం గ్రామంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని తహసీల్దార్ అశోక్ శనివారం పరిశీలించారు. స్థానిక బీఎల్వో అనసూయ ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను అందజేస్తూ, వాటిని ఎలా పూరించాలనే అంశంపై అవగాహన కల్పిస్తున్న విధానాన్ని తహసీల్దార్ పరిశీలించారు. ఫారాలకు అవసరమైన పత్రాలు, ఫారాన్ని మూడు భాగాలుగా ఎలా పూర్తి చేయాలి, ప్రతి కాలమ్‌లో ఏ వివరాలను నమోదు చేయాలి వంటి అంశాలను ఓటర్లకు స్పష్టంగా వివరించాలని బీఎల్వోకు సూచించారు. ఇప్పటివరకు ఫారాల పంపిణీ దాదాపు పూర్తయిందని తెలుసుకున్న తహసీల్దార్, మిగిలిన పంపిణీని ఎలాంటి కార్యాచరణతో పూర్తి చేయనున్నారో బీఎల్వో అనసూయను అడిగి తెలుసుకున్నారు. డోర్ టు డోర్ సర్వే వేగంగా సాగుతుండటంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇదే ఉత్సాహంతో కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సతీష్ మహేశ్వరి, వార్డు సభ్యులు నవీన్, వీరమణి కిష్టయ్య, గ్రామస్తులు ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలలో విత్తన మేళాను పరిశీలించిన ఏ.డి.ఏ. ఆదిరెడ్డి

**ప్రజావాణి శాయంపేట :**వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు ఆదిరెడ్డి శనివారం శాయంపేట మండలంలోని పెద్దకోడేపాక, గట్లకానిపర్తి మరియు శాయంపేట క్లస్టర్లను సందర్శించి రైతు వేదికలలో నిర్వహిస్తున్న విత్తన మేళా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, జూన్ నెల ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో జూలై నెలలో వరి సాగు చేయదలచిన రైతులు తమ ప్రాంత పరిస్థితులకు అనుగుణంగా తక్కువ కాల వ్యవధిలో పండే కేఎన్ఎమ్ 7715, కే ఎన్ ఎం-1638 వంటి వరి రకాలను సాగు చేయడం వల్ల సమయానికి కోత పూర్తిచేసుకునే అవకాశం ఉంటుందని సూచించారు. అలాగే జూలైలో వరి నాట్లు వేయదలచిన రైతులు ఆర్ ఎన్ ఆర్-15048 రకాన్ని కూడా ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా 15-06-2026 వరకు కొత్తగా పట్టాదారు పాస్‌బుక్ పొందిన రైతులు, అలాగే పాత పట్టాదారులలో రైతు భరోసా పథకానికి సంబంధించిన డీబీటీ విఫలమైన లావాదేవీలు, బ్యాంకు ఖాతా మార్పులు లేదా ఇతర బ్యాంకింగ్ సంబంధిత సమస్యలు ఉన్న రైతులు ఎటువంటి ఆలస్యం చేయకుండా 30-06-2026 లోపు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను



ఏ ఈ ఓ లను సంప్రదించాలని సూచించారు. రైతులు విచారణకు వచ్చే సమయంలో పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు మరియు బ్యాంకు పాస్‌బుక్/ఖాతా వివరాల జిరాక్స్ ప్రతులను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని కోరారు. రైతులకు పంటల ఎంపిక, నాణ్యమైన విత్తనాల వినియోగం, ప్రభుత్వ పథకాల అమలు మరియు వ్యవసాయానికి సంబంధించిన సాంకేతిక సూచనల



విషయంలో వ్యవసాయ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మార్క ప్రియదర్శిని, వ్యవసాయ విస్తరణ అధికారులు ఏఈఓ అన్వేష్, జ్యోత్స్న , రైతులు మరియు విత్తన డీలర్లు పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆలయ బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్...

- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 27:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ దుర్గమ్మ తల్లి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలేరు పట్టణ మున్సిపల్ చైర్మన్ , కౌన్సిలర్లు , ప్రజా ప్రతి నిధులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఘన స్వాగతం పలికారు. అనంతరం బీర్ల ఐలయ్య దుర్గమ్మ తల్లిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో , ఆయు రారోగ్యాలతో ఉండాలని, నియోజకవర్గ వ్యాప్తంగా సమృద్ధిగా పంటలు పండాలని , రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, తెలంగాణలో ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా సమాజం లో ఐక్యత , సంస్కృతి , సంప్రదాయాలను పరి రక్షించే పవిత్ర క్షేత్రాలని పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను అభినందిస్తూ , భక్తు లందరూ ప్రశాంత వాతా వరణంలో ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ , కౌన్సిలర్లు , స్థానిక ప్రజాప్రతినిధులు , పార్టీ నాయకులు , ఆలయ కమిటీ సభ్యులు , అధికారులు , మహిళలు , యువత , భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఊర్వశి హంతకుడిని కఠినంగా శిక్షించాలి...

- అనాథలుగా మారినపిల్లలకు న్యాయం చేయాలి ..
- ప్రజా సంఘాల డిమాండ్

**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో నీ సోంపేట మండలం గొల్ల ఊరు పంచాయితీ గొల్లూరు గ్రామానికి చెందిన పిన్నింటి ఊర్వశిని అత్యంత కిరాతకంగా హత్య చేసిన శివకుమార్ కఠినంగా శిక్షించాలని పలు ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి శనివారం నాడు గోల్లూర్ గ్రామంలో ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్యవాదులు ఉద్దాన ప్రాంతంలో విస్తృతంగా సుమారు 500 మంది పెద్దలు సమావేశం అయ్యారు ఈ సమావేశంలో రెండు నెలల కిందటే ఊర్వశి భర్త భూమి తగాధ పైనే మరణించాడు ఆయన కూడా మానసికంగా అన్నదమ్ములు వేధించారని ఆరోపించారు శివకుమార్ అత్యంత దారుణంగా నాలుగు సెంట్లు భూవివాదం పైన వదినా ఊర్వశిని చిత్రహింసలు



పెట్టి అత్యంత పాసవికంగా మానవుడు మృగంలో ప్రవర్తించి దారుణంగా హత్య చేశాడు హత్యని తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు అనాధలుగా మారిన ఇద్దరు పసిపిల్లలను న్యాయం చేయాలని డిమాండ్ చేశారు అనంతరం గ్రామంలో మృగముల ప్రవర్తించిన శివకుమార్ ని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు ఈ సమావేశని కి స్థానిక మాజీ సర్పంచ్ వహించారు ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు బధకల ఈశ్వరమ్మ ప్రగతిశీల కార్మిక సమైక్య జిల్లా అధ్యక్షులు మద్దెల ధర్మారావు అమరుల బంధుమిత్రుల కమిటీ జోగు కోదండరాం ధనలక్ష్మి అఖిల భారత రైతుకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వంకల మాధవరావు గోరకల బాలకృష్ణ జుత్తు వీరాస్వామి ప్రజా కళామండలి నీలకంఠం పిడిఎం నాయకులు గంగయ్య స్థానిక మాజీ సర్పంచులు వంకలనాగభూషణం దాసరి తిరుపతిరావు సర్పంచ్ మామిడి సింహాద్రిబత్తిని లక్ష్మణ్ రాపాక చి న్నారావు గూడ తాతారావు అంకల సరస్వతి దాసరి శ్రీరాములు జుత్తు వీరాస్వామి గోరకల బాలకృష్ణ సారా జగన్ మామిడి భీమారావు పూలరి తవిటయ్య తదితరులుసారా జగన్ మాట్లాడారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ చెలగాటం

- బి ఆర్ ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్



**సిరిసిల్ల /ప్రజావాణి** విద్యార్థుల భవిష్యత్తు తో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని కంచర్ల రవి గౌడ్ అన్నారు. తెలంగాణ భవన్ లో ప్రెస్ మీట్ ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ...రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, స్కాలర్‌షిప్‌ల పంపిణీలో తీవ్ర జాప్యం కారణంగా వేలాది మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యాసంస్థలు ఫీజుల కోసం విద్యార్థులపై ఒత్తిడి తీసుకొస్తున్నాయని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా మరిచిపోయిందని అన్నారు. విద్యార్థుల చదువుకునే హక్కునే ప్రశ్నార్థకంగా మార్చేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టే శ్రీనివాస్. బక్కని వేణు యాదవ్. సదుల శేఖర్. ఎండి సమీర్. ఎండి జమీర్. నరేష్. రాజు తదితరులు పాల్గొన్నారు.

## నందీశ్వరస్వామి వారికి విశేషపూజలు

**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 27 (ప్రజావాణి):**త్రయోదశి సందర్భంగా ఈ రోజు (27.06.2026) దేవస్థానం నందీశ్వరస్వామి వారికి పరోక్షసేవగా విశేషార్చన జరిపించబడుతుంది. ప్రతీ మంగళవారం రోజున మరియు త్రయోదశిరోజులలో దేవస్థానసేవగా (సర్కారీ సేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. అయితే ప్రతి నెలలో కూడా త్రయోదశి రోజులలో అనగా శుద్ధ త్రయోదశి మరియు బహుళ త్రయోదశి రోజులలో భక్తులు నందీశ్వరస్వామివారి పూజను పరోక్షసేవగా జరిపించుకునే అవకాశం కూడా కల్పించబడింది. కాగా ఈ రోజు మొత్తం 57 మంది భక్తులు పరోక్షసేవగా ఈ నందీశ్వరస్వామి విశేషపూజను జరిపించుకుంటున్నారు. ఈ పరోక్షసేవలో తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు తదితర ప్రాంతాల నుంచి కూడా భక్తులు ఈ విశేషపూజను నిర్వహించుకుంటున్నారు. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చక స్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతోంది.



అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహా గణపతి పూజను జరిపించబడుతోంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండం లోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభ సూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాబిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది కాగా త్రయోదశి రోజున జరిపించబడే నందీశ్వరస్వామివారి పరోక్షసేవకు భక్తులు ఆన్‌లైన్ ద్వారా రూ. 1,116/-లను సేవారుసుముగా చెల్లించాల్సి ఉంటుంది. భక్తులు సేవారుసుమును www.srisailadevasthanam.org లేదా aptemples.ap.gov.in ద్వారా చెల్లింపు చేయవచ్చు. నందీశ్వరస్వామివారి ఆరాధన వలన సంతానంలేనివారికి సంతానం కలుగుతుందని, సమస్యలు తొలగి సుఖసంతోషాలు కలుగుతాయని, ఋణబాధలు తీరుతాయని, అనారోగ్యం తొలగి ఆరోగ్యం చేకూరుతుందని, కష్టాలు నివారించబడతాయని, మానసిక ప్రశాంతత చేకూరుతుందని పండితులు పేర్కొంటున్నారు. అదేవిధంగా ఈ స్వామికి నానబెట్టినశనగలను సమర్పించడం వలన కోరిన కోరికలు నెరవేరుతాయని చెప్పబడుతోంది. అందుకే ఈ స్వామివారికి శనగలబసవన్న అనే పేరు కూడా ప్రసిద్ధంగా ఉంది. ఈ పరోక్షసేవ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేందుకు వీలుగా ప్రసార వివరాలు, ప్రసారాల సమయం మొదలైనవాటిని ఎప్పటికప్పుడు సేవాకర్తలకు తెలియజేయడం జరుగుతున్నది. సేవాకర్తలేకాకుండా భక్తులందరు కూడా వీటిని శ్రీశైలటి.వి / యూ ట్యూబ్ ద్వారా వీక్షించవచ్చును. కావున భక్తులందరు కూడా ఈ పరోక్షసేవను సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాము.

ఇతర వివరములకు దేవస్థానం సమాచార కేంద్ర ఫోన్ నంబర్లు 83339 01351 / 52 / 53 లను సంప్రదించవచ్చును.

# మద్యం సిండికేట్ దారుల నిలువు దోపిడీ...!

- చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్న అబ్కారీ శాఖ అధికారులు..
- కాసుల వర్షంలో తడిసి ముద్దవుతున్న యంత్రాంగం..?
- ప్రశ్నించే వారికి కాసుల వల..
- అక్కడ అంతా ప్యాకేజీ లే.. నా..?







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి**ఖమ్మం జిల్లా నియోజకవర్గాల్లో మండలాల్లో గ్రామంలో మద్యం విక్రయాలు యదేచ్ఛగా జరుగుతున్నాయి. మద్యాన్ని బెల్ట్ షాపులకు తరలించి అధిక రేట్లు అమ్మకాలు చేపడుతూ లక్షలాది రూపాయలు దండుకుంటున్నారు.మండలంలో విచ్చలవిడిగా మద్యం రేట్లు పెంచి అందిన కాడికి దండుకుంటున్నారు. మండలంలో మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. మండల లో లాస్ లైట్ మాత, చర్చి అభయారణ్యం మిట్టపల్లి,వ్యాప్తంగా బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా వీధికి ఐదారు చొప్పున పుట్టుకొస్తున్నాయి. వేసవికాలంలో తాగునీరు కొరత ఉందేమో కానీ మద్యం మాత్రం ఏరులై పారుతుంది. ఇదే అదునుగా భావించిన మద్యం వ్యాపారులు మందుబాబుల జేబులను ఖాళీ చేసేందుకు మద్యం మండలాలలో రేట్లు అధికంగా మద్యం ప్రియుల జేబులకు చిల్లులు పెడుతున్నారని మద్యం బాబులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.రెండు నెలల నుండి భారీగా పెరిగిన రేట్లు.. కొణి జర్ల చింతకాని బోనకల్ వైరా మండలంలో మద్యం రేట్లు అధికంగా పెంచారు. నెలరోజుల క్రితం ఓఏబీ క్వాటర్ ధర రూ. 140, ప్రస్తుతం 160, మ్యాన్షన్ హౌస్ (ఎంహెచ్) 180 నుండి 210, ఎంసీ డైట్ 180 నుండి 210, ఇంపీరియల్ బ్లూ (ఐబి) 140 నుండి 210 రూపాయలు పెంచి అమ్మకాలు కొనసాగిస్తూ కోట్లాది రూపాయలను మద్యం వ్యాపారులు దండుకుంటున్నారు. అంటే ఒక్క క్వార్టర్ కు సుమారు 30 రూపాయలకు పైగా పెంచి మందుబాబుల నుండి డబ్బులు పిండుకుంటున్నారు. వీటితోపాటు బీర్లు 180 రూపాయలు ఉంటే ప్రస్తుతం 220 రూపాయలు తీసుకుంటూ నిలువు దోపిడి చేస్తున్నారు.

సిండికేట్ గా ఏర్పడి..

నెలరోజుల క్రితం ఎమ్మార్పీ ధరలకే మద్యం అమ్మకాలు చేసిన మద్యం వ్యాపారులు అందరూ సిండికేట్ గా మారి రేట్లను విపరీతంగా పెంచారు. అంతేకాకుండా ఏన్కూర్,మండల వ్యాప్తంగా బెల్ట్ షాపులు ప్రతి వీధికి వీధికి దర్శనమిస్తున్నప్పటికీ సంబంధిత అధికారుల్లో చలనం లేకపోవడం విశేషం. సిండికేట్ గా ఏర్పడిన వ్యాపారులు ఇదే అదునుగా భావించి కోట్లాది రూపాయలను దండుకుంటున్నారని జిల్లా మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు.

చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న అబ్కారీ అధికారులు...?

వైరామండల వ్యాప్తంగా ఇంత భారీ మొత్తంలో మద్యం విక్రయాలు అధికంగా రేట్లు పెంచి అమ్మకాలు జరుగుతున్నప్పటికీ సంబంధించిన ఆబ్కారీ శాఖ అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వేరే మండలాల్లో ఎమ్మార్పీ ధరకే మద్యం అమ్ముతుంటే బోనకల్ మండలంలో రేట్లు పెంచడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించి అధిక రేట్లకు మద్యాన్ని అమ్మకాలు చేపడుతున్న మద్యం వ్యాపారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

పదివేల మద్యం కొంటే... ఉచిత డెలివరీ..!

మద్యం వ్యాపారులు ప్రస్తుతం మద్యాన్ని డోర్ డెలివరీ చేసే కార్యక్రమం చేపట్టారు. పదివేలకు పైగా మద్యం ఆర్డర్ ఇస్తే మద్యాన్ని ఇంటికి తీసుకెళ్లి సరఫరా చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మద్యం వ్యాపారులు డోర్ డెలివరీ చేపట్టి ప్రజల సొమ్మును నిలువు దోపిడీ చేస్తున్నప్పటికీ సంబంధిత ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం వెనుక పలు ఆరోపణలు విమర్శలు వినిపిస్తున్నాయి..

మా ఇలకా... అంతా మా ఇష్టం.. ఆంధ్ర తెలంగాణ వ్యాపారుల మి లాకత్...? క్యాష్ తప్ప డిజిటల్ పేమెంట్లు ఉండవు...?

మరి కొన్ని సమగ్ర వివరాలతో.. రేపటి కథనం..2లో వేచి చూడండి..!

# ఎమ్మెల్యే పేరుతో ఇష్టారాజ్యం: చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు

- ప్రశ్నించిన సర్పంచ్, గ్రామ కమిటీపై దాడి, బెదిరింపులు
- అధికార బలం చూపి ఎదురు కేసులు.. పోలీసుల తీరుపై ఆగ్రహం
- చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో దౌర్జన్యం.. కలెక్టర్‌కు విన్నపం





**చెన్నారావుపేట జూన్ 27 ప్రజావాణి** అధికార పార్టీ అండదండలు, ఎమ్మెల్యే పేరు చెప్పుకుంటూ వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో మట్టి మాఫియా రెచ్చిపోయింది. గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు విధి నిర్వహణలో భాగంగా అక్రమ తవ్వకాలను ప్రశ్నించినందుకు వారిపై లారీ రాడ్లు, కర్రలు, రాళ్లతో దాడికి తెగబడ్డారు. అంతటితో ఆగకుండా, అధికార బలంతో ప్రశ్నించిన వారిపైనే అక్రమ కేసులు పెట్టించడం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.

అసలేం జరిగిందంటే..?

జల్లి గ్రామ ఊర చెరువులో శ్రీమాత కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో, గ్రామ సర్పంచ్ యాట సుధాకర్ గురువారం (జూన్ 25) ఉదయం చెరువు వద్దకు వెళ్లారు. అక్కడ ఒక ప్రొక్లైన్, నాలుగు టిప్పర్లతో మట్టి తవ్వుతుండగా.. అనుమతి పత్రాలు చూపించాలని డ్రైవర్లను కోరారు. అనంతరం మండల ఆర్ఐ కి ఫోన్ చేయగా, ఎలాంటి అనుమతులు లేవని, పోలీసులకు ఫిర్యాదు చేయాలని సర్పంచ్‌కు సూచించారు.?తిరిగి సాయంత్రం 6 గంటల ప్రాంతంలో మళ్లీ అవే వాహనాలతో మట్టి తరలిస్తుండటంతో, సర్పంచ్ సుధాకర్ గ్రామ పరిరక్షణ కమిటీ సభ్యులతో కలిసి అడ్డుకున్నారు. ఆ సమయంలో అక్కడ ఉన్న సూదిని అజయ్ రెడ్డి, కేతిరి వీరారెడ్డిలు తమ అనుచరులతో కలిసి సర్పంచ్‌పై విరుచుకుపడ్డారు.మాకు ఎమ్మెల్యే మాధవరెడ్డి గారే అండ.. మీ గ్రామపంచాయతీ పర్మిషన్లు మాకేం అవసరం లేదు. మా ఇష్టమొచ్చిన చోట తవ్వుకుంటాం. అడ్డువస్తే ఇక్కడే మట్టిలో బొందపెడతాం అంటూ లారీ రాడ్లు, కర్రలతో దౌర్జన్యానికి దిగారు. వార్డు సభ్యులపై, సర్పంచ్‌పై రాళ్లు రువ్వుతూ నానా బూతులు తిడుతూ భయభ్రాంతులకు గురిచేశారు. సమాచారం అందుకున్న ఎస్సై ఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలను పంపించివేశారు. తీరా మరుసటి రోజు శుక్రవారం (జూన్ 26) సర్పంచ్, వార్డు సభ్యులపైనే కేసు నమోదైందని ఎస్సై తెలపడంతో గ్రామస్తులు షాక్‌కు గురయ్యారు.?ఐబీ అధికారులు కేవలం 300 క్యూబిక్ మీటర్ల మట్టికి మాత్రమే అనుమతి ఇచ్చారని తెలుస్తుం డగా, ఇప్పటికే దాదాపు 500 క్యూబిక్ మీటర్లకు పైగా మట్టిని తరలించినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. నిబంధనల ప్రకారం మైనింగ్ అధికారులు చెరువును పరిశీలించి, మట్టిని టెస్ట్ చేసి, తరలించే వాహనాల నెంబర్లతో సహా పర్మిషన్ ఇవ్వాలి. కానీ ఇక్కడ అవేమీ పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా తవ్వకాలు జరుపు తున్నారు.నర్సంపేట –నెక్కొండ ప్రధాన రహదారికి ఆనుకుని, భవిష్యత్తులో ప్రభుత్వ, ప్రజా అవసరాలకు ఉపయోగపడే సుమారు ఒక ఎకరం విలువైన చెరువు భూమిని అడ్డగోలుగా తవ్వి బొందల గడ్డగా మారుస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు లొంగి అక్రమ తవ్వకందారు లకు సహకరిస్తూ, తమపై అక్రమ కేసులు పెట్టిన చెన్నారావుపేట ఎస్సైపై,దౌర్జన్యానికి దిగిన అజయ్ రెడ్డి, వీరారెడ్డిలపై తగిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ యాట సుధాకర్ కోరారు. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు, ఫోన్ రికార్డుల ఆధారాలను ఆయన బయటపెట్టారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి,జల్లి ఊర చెరువు పరిస్థితిపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ఉమ్మడి జిల్లా తమ్మలి సంఘం అధ్యక్షునిగా తమ్మలి రామప్ప ఏకగ్రీవ ఎన్నిక.

- సంఘ బలోపేతమే లక్ష్యం -- నూతన అధ్యక్షుడు రామప్ప.





**సంగారెడ్డి, జూన్ 26(ప్రజావాణి):**ఉమ్మడి మెదక్ జిల్లా తమ్మలి కుల సంఘం అధ్యక్షునిగా సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన తమ్మలి రామప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం త్రిబుల్ ఆర్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లాల తమ్మలి కుల సంఘం సర్వసభ్య సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ సమావేశానికి రాష్ట్ర తమ్మలి సంఘం అధ్యక్షులు వటపత్ర సాయి, రాష్ట్ర కన్వీనర్ రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు బాబన్నతో పాటు ఉమ్మడి జిల్లాల కన్వీనర్లు,సంఘ ప్రతినిధులు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.కార్యక్రమం ప్రారంభంలో కుల పెద్దల ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన నిర్వహించి సమావేశాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర తమ్మలి సంఘం నూతన లోగోను ఆవిష్కరించారు.అలాగే ఉమ్మడి జిల్లాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి సంఘ అభివృద్ధికి కృషి చేసిన సంగమేష్, విక్కీ, సాత్విక్లను ఘనంగా సన్మానించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులను శాలువాలు కప్పి, మెమెంటోలు అందజేసి అభినందించారు.అనంతరం సంఘ భవిష్యత్ కార్యాచరణ, సభ్యుల సంక్షేమం, యువతకు ప్రోత్సాహం, సంఘ విస్తరణ తదితర అంశాలపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశంలో 25 మంది సభ్యులతో ఉమ్మడి మెదక్ జిల్లా నూతన కార్యవర్గాన్ని కూడా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన తమ్మలి రామప్ప మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ సభ్యుల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, రానున్న రోజుల్లో సంఘాన్ని మరింత బలోపేతం చేసి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. సభ్యుల ఐక్యతతోనే సంఘం అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, కరీంనగర్, హైదరాబాద్ జిల్లాలకు చెందిన తమ్మలి కుల సంఘం సభ్యులు, నాయకులు, యువజన ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# ముత్తన్నపేట కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా సోనవేని సత్యం నియామకం



**బెజ్జంకి,జూన్ 27 (ప్రజావాణి):**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం ముత్తన్నపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడిగా సోనవేని సత్యంను ఏకగ్రీవంగా నియమించినట్లు బెజ్జంకి మండల కాంగ్రెస్ అధ్యక్షులు లింగాల శ్రీనివాస్ ప్రకటించారు.గ్రామ స్థాయి నూతన కమిటీల ఏర్పాటు కార్యక్రమంలో భాగంగా జరిగిన సమావేశంలో పార్టీ సిద్ధాంతాలు, నిబద్ధతతో పనిచేస్తున్న సోనవేని సత్యంను పార్టీ శ్రేణుల కోరిక మేరకు అధ్యక్షుడిగా నియమించామనీ తెలిపారు. ఈ సందర్భంగా లింగాల శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం, ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పార్టీ నియమావళికి కట్టుబడి పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ నూతన గ్రామశాఖ అధ్యక్షుడు సోనవేని సత్యంతో పాటు గ్రామ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రాలఅనురాధ--బాలనర్సింహారెడ్డి, ఉపసర్పంచ్ మచ్చ కుమార్, గాజ శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు సత్యం, యూత్ ప్రెసిడెంట్ కర్రావుల సందీప్, గాజ స్వామి, రామంచ అమర్, జెల్ల ప్రభాకర్, రావుల నర్సయ్యతో తదితరులు పాల్గొన్నారు.

# బి .ఎల్. ఓ. బి.ఎల్.ఏ లకు ప్రజలు పూర్తి సహకారం అందించాలి

- :: ఉప సర్పంచ్ రవికుమార్



**ప్రజావాణి జూన్ 27పుల్కల్.** ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఓటర్ సర్వేలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొని బి.ఎల్.ఆర్ లకు అవసరమైన వివరాలు అందించి పూర్తి సహకారం అందించాలని ఉపసర్పంచ్ రవికుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఓటరు నమోదు ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే ఓటు కోల్పోయే ప్రమాదం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు పుల్కల్ మండలం ఇసోజుపేట గ్రామంలో ఇంటింటా జరుగుతున్న సర్వేలో ప్రతి ఓటర్ పాల్గొనాలని బి.ఎల్.ఓ లకు అవసరమైన సమాచారాన్ని సక్రమంగా అందించాలని కోరారు .ఎన్యూమరేషన్ పారాలను ఎలాంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని సూచించారు.( సర్ )సర్వేలపై అవగాహన కల్పించేందుకు కాంగ్రెస్ .బి.ఆర్.ఎస్ పార్టీల బిఎల్ఏలు అందుబాటులో ఉన్నారని సందేహాలు ఉంటే వారిని సంప్రదించాలని సూచించారు. ఓటర్ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఉపసర్పంచ్ బేగరి రవికుమార్ కోరారు

# ముదిగొండ గ్రంథాలయానికి మహర్దశ

- గ్రంథాలయ స్థలాన్ని సందర్శించిన చైర్మన్ ఖాదర్ బాబా



**ముదిగొండ జూన్ 27 ప్రజావాణి ప్రతినిధి:**ఖమ్మం జిల్లా ముదిగొండ మండల కేంద్రంలో గ్రంథాలయానికి మహర్దశ పట్టుకుంది. తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు సహకారంతో పాత గ్రంథాలయ స్థానంలో నూతన గ్రంథాలయం నిర్మాణానికి నిధులు మంజూరైయినాయి. ప్రభుత్వం నుంచి రెండు కుంటల స్థలం గ్రంథాలయానికి అందించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో నూతన గ్రంథాలయం రూపొందించుకుంటుంది. ఖమ్మం జిల్లాలో పలు గ్రంథాలయాల ను సందర్శించి గ్రంథాలయాల అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో గ్రంథాలయాలు అభివృద్ధి జరగనున్నది. ఈ సందర్భంగా ముదిగొండ గ్రంథాలయానికి కేటాయించిన స్థలాన్ని నిన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా శనివారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు జే భాస్కరరావు సుమలత శ్రీనివాసరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యను వ్యాపారం చేస్తే సహించం: జన్ను రమేష్



**చెన్నారావుపేట జూన్ 27 ప్రజావాణి** రాష్ట్రంలో శాస్త్రీయమైన, అందరికీ సమానమైన కామన్ స్కూల్ విద్యా విధానాన్ని అమలు చేయాలని ఏఐఎఫ్డీఎస్ అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య వరంగల్ జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్ డిమాండ్ చేశారు. శనివారం చెన్నారావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీ ఆకాశాన్ని అంటుతోందని, షూ, బెల్టులు, యూనిఫామ్‌ల పేరుతో తల్లిదండ్రులను మభ్యపెడుతూ విద్యను వ్యాపారంగా మార్చారని మండిపడ్డారు. కనీస సౌకర్యాలు, ఆటస్థలాలు, ఫైర్ సేఫ్టీ, గుర్తింపు లేని పాఠశాలలపై స్థానిక డీఈఓ, ఎంఈఓలు ఎందుకు తనిఖీలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రైవేట్ ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ పాఠశాలలు, వర్సిటీలు, గురుకులాలు, హాస్టళ్లకు అధిక నిధులు విడుదల చేసి ప్రైవేటుకు దీటుగా సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేయాలని ఆయన కోరారు.

# చెన్నారావుపేట మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా వికాస్ గౌడ్



**చెన్నారావుపేట జూన్ 27 ప్రజావాణి** మండల పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫోరం మండల అధ్యక్షుడిగా ఎల్లయ్యగూడెం కార్యదర్శి గోడిశాల వికాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కత్తెరపల్లి రాజు, ఉపాధ్యక్షురాలిగా బత్తినీ ఉష ఎన్నికయ్యారు. అలాగే కోశాధికారిగా పుట్టపాక ప్రియాంక, జాయింట్ సెక్రటరీగా బైరెడ్డి ప్రదీప్, గౌరవ అధ్యక్షుడిగా ఎస్కే షాహిద్ పాషా, గౌరవ సలహాదారులుగా మల్లికార్జున్, సుప్రజ, సుమలత ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వికాస్ గౌడ్ మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి, మండల అభివృద్ధికి శ్రమిస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# శని త్రయోదశి రోజు ఈ దానాలు చేస్తే గ్రహదోషాలు తొలగుతాయట!

తెలుగు పంచాంగం ప్రకారం ద్వాదశి, త్రయోదశి, చతుర్దశి తిథులు చాలా విశిష్టమైనవి. ముఖ్యంగా త్రయోదశి తిథి రోజు వచ్చే మహా ప్రదోషంలో చేసే శివారాధన వల్ల పాప పరిహారం, కష్టనివారణ, మనోభీష్ట సిద్ధి కలుగుతుందని శివపురాణంలో వివరించి ఉంది. ఇక శనివారం త్రయోదశి కలిసి వచ్చిన రోజును శని త్రయోదశిగా వ్యవహరిస్తారు. ఈ పవిత్రమైన రోజున శనిభగవానుని ఆరాధించడం వల్ల ఏలినాటి శని, అర్ధాష్టమ, అష్టమ శని వంటి దోషాలు తొలగుతాయని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి.



**శని త్రయోదశి అంటే?**

శనివారం నాడు త్రయోదశి తిథి కలిసి వస్తే దానిని శని త్రయోదశి అంటారు. శనీశ్వరుని అనుగ్రహం కోసం, ఏలినాటి శని, అర్ధాష్టమ శని దోషాలు తొలగిపోవడానికి ఇది అత్యంత పవిత్రమైన, విశిష్టమైన రోజుగా హిందూ సనాతన ధర్మంలో పరిగణిస్తారు.

**శని త్రయోదశి ఎప్పుడు?**

జూన్ 27, శనివారం త్రయోదశి తిథి కలిసి వచ్చినందున ఈ రోజునే శని త్రయోదశిగా జరుపుకోవాలని పంచాంగ కర్తలు ఎవరు?సూర్యభగవానుడు, ఛాయాదేవి సంతానమే శనిదేవుడు. అందుకే ఆయనను సూర్యపుత్రుడనీ, ఛాయాసుతుడనీ అంటారు. నవగ్రహాల్లో అత్యంత ప్రభావవంతమైన గ్రహం శని గ్రహం. సాధారణంగా శని పేరు చెప్పగానే భయపడిపోతుంటారు కానీ నిజానికి శని న్యాయదేవత! మన పూర్వజన్మల కర్మఫలాన్ని అనుసరించి సుఖదుఃఖాలు ప్రసాదించే శనిదేవుని అనుగ్రహంతో ఉన్నత శిఖరాలు అధిరోహించిన వారు ఎందరో ఉన్నారు.

**కర్మ ఎవరినీ విడిచి పెట్టదు!**

మనం చేసిన మంచికైనా, చెడుకైన ఫలితం అనుభవించి తీరాల్సిందే! ఈ ఫలాన్ని అందజేసేది శనీశ్వరుడు. ఈ బాధ్యతలను శనీశ్వరుడికి పరమేశ్వరుడు అప్పగించాడు. అందుకే ఆయనను కర్మ ఫలదాత అంటారు. శివునికి ఇష్టమైనది 'త్రయోదశి' కాగా, శనివారం 'శనీశ్వరుడికి' ఇష్టమైనది. అందువల్ల ఈ రెండు కలిసివచ్చిన శని త్రయోదశి రోజున శివుడిని, శనిదేవుని పూజించడం వల్ల రెట్టింపు ఎఉంటాయని పురాణాలు చెబుతున్నాయి.

**శని త్రయోదశి ఆచరించాల్సిన విధివిధానాలు**

శని త్రయోదశి రోజు సూర్యోదయం తోనే నిద్ర లేచి తలారా స్నానం చేసి, నిత్య పూజ పూర్తి చేసుకోవాలి. ఆలయంలో శని పూజ పూర్తయ్యే వరకు ఉపవాస దీక్ష చేపట్టాలి. ఇంట్లో పూజ పూర్తయ్యాక నవగ్రహాలున్న ఆలయానికి వెళ్లాలి. ఈ ఆలయం శివాలయమైతే మరీ మంచిది.

**శనిదేవుని పూజ ఇలా చేయాలి!**

ముందుగా గణపతిని దర్శించాలి. అనంతరం ఆలయ అర్చకునికి గోత్రనామాలు చెప్పి శనిదేవుని నువ్వుల నూనెతో అభిషేకం జరిపించాలి. శని భగవానునికి నల్లని వస్త్రం సమర్పించాలి. అక్షింతలు బదులు నల్ల నువ్వులతో శని అష్టోత్తరం చేయించుకోవాలి. ఒక మట్టి ప్రమిదలో నువ్వుల నూనె పోసి, నల్లని వస్త్రంతో ఒత్తులు తయారు చేసి ఆ వత్తులతో దీపారాధన చేయాలి. ఒక తమలపాకులో బెల్లం ఉంచి శనికి నైవేద్యంగా సమర్పించాలి. కొబ్బరికాయ కొట్టి, హారతి ఇచ్చి నమస్కరించుకోవాలి. అనంతరం నవగ్రహాలకు సవ్యదిశలో 9 ప్రదక్షిణాలు, అపసవ్య దిశలో 2 ప్రదక్షిణాలు చేయాలి.

**ఈ దానాలు ఇవ్వడం మంచిది!**

శని త్రయోదశి రోజు శివాలయంలో అర్చకునికి నల్లని వస్త్రం, నువ్వులు, దక్షిణ తాంబూలం ఇచ్చి నమస్కరించుకోవాలి. ఈ రోజు ఆలయంలో అన్నదానం నిర్వహించడం వల్ల సకల గ్రహ దోషాలు తొలగుతాయని శాస్త్రం చెబుతోంది. శివ దర్శనంసాధరణంగా నవగ్రహాలకు ప్రదక్షిణాలు చేస్తే కాళ్లు కడుక్కోవాల్సిన అవసరం లేదు కానీ శని త్రయోదశి వంటి ప్రత్యేక రోజుల్లో బ్రాహ్మణులకు దానాలు సమర్పించినప్పుడు మాత్రం కాళ్లు కడుక్కొని శివుని దర్శించడం వల్ల శని దోషాలు పూర్తిగా తొలగుతాయి.

**ఈ నియమాలు తప్పనిసరి!**

ఆలయంలో ఇలా శనిగ్రహ పూజ పూర్తయ్యాక ఇంటికి వచ్చి ఉపవాసాన్ని విరమించవచ్చు. ప్రత్యేకించి ఏలినాటి శని దోషాలు తొలగడం కోసం శనికి తైలాభిషేకం, దానాలు చేసిన వారు ఈ రోజు ఆహారంలో ఉల్లి వెల్లుల్లి తీసుకోరాదు. మద్యం, మాంసం నిషిద్ధం. బ్రహ్మచర్యం విధిగా పాటించాలి.

**ఈ పాంయణాలు చేయడం శుభకరం**

శని త్రయోదశి రోజు విశేషించి శని దోషాలు పోగొట్టే దశరథ ప్రోక్త శని స్తోత్రం పఠించడం సర్వదా శ్రేయస్కరం. అలాగే ఈ రోజు నల దమయంతి చరిత్ర చదివినా, విన్నా శని దోషాలు తొలగుతాయి. "ఓం శం శనైశ్చరాయ నమః" అనే మంత్రాన్ని లేదా శని గాయత్రి మంత్రాన్ని 21 సార్లు పఠించడం మంచిది. హనుమాన్ చాలీసా, సుందరకాండ పారాయణ చేయడం కూడా సత్ఫలితాన్నిస్తుంది. అలాగే రావిచెట్టు కింద నువ్వుల నూనెతో కానీ, ఆవనూనెతో కానీ దీపారాధన చేయడం మంచిది.

**ఆలయానికి వెళ్లడం వీలు కాలేదా!**

కొన్ని కారణాల వల్ల ఆలయానికి వెళ్లడం వీలు కాని వారు ఇంట్లోనే నువ్వుల నూనెతో దీపారాధన చేసి, శని దేవుని మూల మంత్రాన్ని 11 సార్లు జపించుకోవాలి. హనుమాన్ చాలీసా, సుందరకాండ పారాయణ చేయడం, శివాష్టోత్తర శతనామావళి పఠించడం వంటివి చేయడం వల్ల శని దోషాల నుంచి ఉపశమనం లభిస్తుంది. భక్తి ముఖ్యం ప్రధానంగా శని దోషాలు పోగొట్టుకోవడానికి

# నీలి మేఘమాలవో, నీలాల తారవో!

నీలి మేఘ మాలవో, నీలాల తారవో! నీ సోయగాలలో మదినీ దోచిపోదువో.. రాగాల తేలిపోదమే! జాగేల చాలునే! రావో యుగాల ప్రేయసీ నన్నాదరించవే!" అంటూ ఖాళీగా ఉన్నపుడు మనసులో పాడుతుంటారా? లేదంటే ఖాళీ ప్లేట్ పట్టుకుని వేళ్లతో సరిగమలు వాయిస్తుంటారా?అవేమీ కాదు! నేను మ్యూజిక్ లవర్ మాత్రమే! అంటారా? సరిగ్గా ఇలాంటి వాళ్ల కోసమే ఓ సరికొత్త ట్రెండ్ నడుస్తోందని మీకు తెలుసా ఆపాత మధురాలు మొదలుకుని ఇవాల్టి రొమాంటిక్ గీతాల వరకూ మనసుకి నచ్చిన పాటల్ని అందరితో కలిసి ఆనందంగా పాడుకోవడమే జామింగ్. సమయం శనివారం సాయంత్రం. అక్కడికి మిమ్మల్ని ఎవరూ ఆహ్వానించరు! మీకు మీరుగా వెళ్లి ఆస్వాదించడమే! పదండి! జామింగ్ సెషన్స్ అంటే ఏమిటో చూద్దాం!వీకెండ్ అండే పార్టీలు, పబ్?లే అనుకుంటుంటారు చాలా మంది. కానీ, కొంత మందికే తెలిసిన ట్రెండ్ జామింగ్ సెషన్. కేవలం శనివారం సాయంత్రం ఓ చిన్నపాటి కెఫేలో కలుస్తారు. అందరూ కొత్తవాళ్లే! సంగీత విద్వాంసులెవరూ ఉండరు. మీకు నచ్చిన పాట, నచ్చిన రాగంలో పాడుకోవడమే కాదు! మీకు నచ్చిన మ్యూజిక్ పరికరాన్ని తీసుకుని స్వరాలు పలికించొచ్చు. అందరూ కొత్తవాళ్లే కావడంతో సిగ్గు పడాల్సిందేమీ లేదు. పైగా అక్కడికి వెళ్తే చాలు! మీ ఆనందం రెట్టింపవుతుందనడంలో గ్యారెంటీ ఖాయం.మహిళలూ – మీ జీవ గడియారం సరిగానే పనిచేస్తోందా?అక్కడకి వచ్చేవాళ్లంతా కొత్తవాళ్లే. కానీ, మైక్ ముందుకు వెళ్లగానే వాళ్ల బిడియం మాయమైపోయి పాడుతుంటే ఒకరు గిటార్ మీటుతుంటారు, మరొకరు కీబోర్డ్ పై



వేళ్లను నాట్యం చేయిస్తుంటారు. మిగిలిన వారంతా మీ పాటను వింటూ, మ్యూజిక్ ఎంజాయ్ చేస్తూ లయబద్ధంగా చప్పట్లు కొడుతుంటారు. మీ ప్రతిభ ఏమాత్రం కొలమానం కాదు! పాల్గొనడమే జామింగ్ సెషన్స్? ప్రత్యేకత.మహిళలకు మాత్రమే!మీ మనసుకి నచ్చిన పాటల్ని నచ్చినట్లుగా అందరితో కలిసి ఆనందంగా పాడుకోవడమే జామింగ్ ప్రత్యేకత. ఇక్కడ ఎవరూ గొప్ప సింగర్లు, జడ్జిలు కాదు. సంగీతాన్ని ప్రేమించడమే వారి ప్రధాన అర్హత. అందుకే, గృహిణులు, విద్యార్థినులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగినులు ఈ సంగీత వేదికల వైపు అడుగులు వేస్తున్నారు. వయసుతో సంబంధం లేకుండా అన్ని వర్గాల వారూ అక్కడకు చేరుకుంటున్నారు. మోడర్న్ మహిళల 'ఎమోషనల్ డీటాక్స్' సెంటర్స్‌గా మెట్రో నగరాలకు పరిమితమైన వీటి సందడి నుంచి నేడు టైర్ 2,3 పట్టణాలకూ చేరుతోంది.ఒత్తిడిని మాయం చేసే "మ్యూజిక్ థెరపీ"ఉరుకుల, పరుగుల జీవనశైలితో మహిళలకు వ్యక్తిగత సమయం దొరకడం లేదు. ఈ జీవన ప్రయాణంలో తమని తాము కోల్పోతున్నామనే చాలామంది భావన. దీన్ని పోగొట్టేందుకు జామింగ్ సెషన్స్ వంటివి మ్యూజిక్ థెరపీగా పనిచేస్తున్నాయి. చాలామందికి పాటలు పాడాలనే కోరిక ఉన్నా 'స్టేజ్ ఫియర్' పెద్ద అవరోధంగా ఉంటుంది. 'ఎవరు, ఏమనుకుంటారో' అనే బిడియం వారిని అడ్డుగోడగా మారుతుంది. కానీ, ఈ జామింగ్ కల్చర్ వాటన్నింటినీ తుడిచేస్తుంది. తప్పులు దొర్లినా, స్వరం కాస్త అటు ఇటు అయినా పాడే ప్రతి పాటకూ చప్పట్ల రూపంలో మీకు ప్రోత్సాహం దొరుకుతుంది. సరిగ్గా ఇలాంటి ప్రోత్సాహక పూరిత స్వేచ్ఛా వాతావరణం అపారమైన ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. ఈ నేపథ్యంలో ఇంటి పనులు, ఉద్యోగాల్లో ఒత్తిడి ఫీలవుతున్న మహిళలే కాదు! విద్యార్థినులూ ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ సంస్కృతిలో భాగమవ్వడానికి గృహిణులూ ఆసక్తి చూపుతున్నారు. తమలో దాగున్న సృజనాత్మకతకు మెరుగులు దిద్దుకుంటూనే మానసిక ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారు.మనిషికీ, మనిషికీ మధ్య దూరం పెరుగుతున్న ఈ రోజుల్లో ఇలాంటి జామింగ్ సెషన్స్ (సంగీత వేదికలు) సామాజిక చొరవనూ పెంచుతున్నాయి. కేవలం పాటలే కాదు కొత్త ఆలోచనలకు సైతం వేదికవుతున్నాయి. వృత్తిపరమైన సలహాలు ఇచ్చి పుచ్చుకోవడంతో పాటు కొత్త స్నేహాలు చిగురిస్తున్నాయి. మీరూ ఈ సంగీత సాయంత్రాల్లో పాల్గొనండి, వినిపించే ప్రతి రాగంలోనూ ఒక కొత్త కథ, పలికే ప్రతి స్వరంలోనూ ఒక కొత్త స్నేహం మిమ్మల్ని

# టీనేజర్ల ఆలోచనలను పేరెంట్స్ - తల్లిదండ్రుల ప్రేమను పిల్లలు అర్థం చేసుకుంటే అన్నీ హ్యాపీడేసే!



టీనేజీలో ఉన్న పిల్లలు .. రెక్కలు తొడుకున్న పక్షుల్లా, రంగు రంగుల సీతాకోక చిలుకల్లా స్వేచ్ఛగా తమ లోకంలో విహరించాలనుకుంటున్నారు. దీంతో నిన్నటి వరకూ తమ చాటున పెరిగిన వాళ్ల వ్యవహారశైలి తల్లిదండ్రులకు ఓ పట్టాన మింగుడుపడదు. అలాగని తప్పంతా ఒకరిదే అనుకోవద్దంటున్నారు నిపుణులు. మరి, ఈ సమస్యకు పరిష్కారం తెలియాలంటే ఇరువర్గాలూ అర్థం చేసుకోవాల్సిన కొన్ని విషయాలు ఉన్నాయని చెబుతున్నారు. మరి,అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!పేరెంట్స్ గమనించండి :వాదించకండి : పిల్లల్ని దారికి తెచ్చుకోవడానికి మొండితనం వద్దంటున్నారు నిపుణులు. వాదనలకు అసలే దిగొద్దట. వాళ్లేం చెబుతున్నారో వినడానికి మీరు సిద్ధంగా ఉండాలని చెబుతున్నారు. ఏదైనా విషయాన్ని ముక్కు సూటిగా కుదరదంటే కుదరదని చెప్పవద్దని సూచిస్తున్నారు. ఒకవేళ మీకు ఇష్టం లేకపోతే కొన్నాళ్లు వాయిదా వేయామని చెప్పాలట. అవసరమైతే కొన్ని షరతులతో ఒప్పుకోమని సలహా ఇస్తున్నారు. ఒప్పుకొంటే అందుకు వారిపై ఉన్న ప్రేమే కారణమని వారికి అర్థమయ్యే విధంగా వ్యవహరించాలట.

బలవంతంగా వద్దు : పిల్లలతో ఏదైనా పనిని బలవంతంగా చేయించాలనుకునే కొద్దీ మరింతగా ప్రతిఘటిస్తారట. అలాగని వదిలేయమని కాదు. నెమ్మదిగా నచ్చజెప్పామంటున్నారు నిపుణులు. ఎందుకు ఇష్టపడటం లేదో తెలుసుకోమని చెబుతున్నారు. ఆ పనిలో అలవాటు పడే వరకూ మీరు తోడుగా ఉండమని సలహా ఇస్తున్నారు. ఎక్కడైనా తగ్గాల్సి వస్తే మీరే ముందుకు రావాలని పేర్కొంటున్నారు. అలాగైనా మీకు వారిపై ఉన్న ప్రేమని అర్థం చేసుకుంటారట.

వయస్సు పెరిగే కొద్ది వేధించే చర్మ సమస్యలు – ఇలా చేస్తే సహజంగా తగ్గించుకోవచ్చట!

ప్రత్యామ్నాయాలు ఇవ్వండి : ఎదిగే పిల్లలు, అభిప్రాయాలు, తెలుసుకోవాలంటున్నారు నిపుణులు. అలా కాకుండా ప్రతి పనిలోనూ ఇలా చేయి, అలా చేయి అని చెబుతుంటే అయిష్టత పెంచుకుంటారని హెచ్చరిస్తున్నారు. ఆ పనులు చేయకుండా ఉండేందుకు ప్రయత్నించడం లేదా వాళ్లకి నచ్చినట్లు చేయడం లాంటివి చేస్తారని తెలియజేస్తున్నారు. అందుకే, ప్రతి పనికీ కొన్ని ప్రత్యామ్నాయాలు ఇస్తే సరిపోతుందని సూచిస్తున్నారు. వారికి ఆప్షన్ ఇచ్చినట్లూ ఉంటుందని సలహా ఇస్తున్నారు. దీంతో మీరు కోరుకున్నదీ జరుగుతుందట.అజమాయిషీ వద్దు : అజమాయిషీ చేయడం వల్ల తమ ఆలోచనలకి, ఇష్టాయిష్టాలకు మీరు అడ్డుపడుతున్నారని పిల్లలు భ్రమపడే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. అలా కాకుండా, ఓ ఫ్రెండ్?గా వారితో గడపాలని సూచిస్తున్నారు. అప్పుడే, మనసు విప్పి మాట్లాడతారని తెలియజేస్తున్నారు. ఏదైనా వారికి అదే పనిగా ఉపన్యాసంలా కాకుండా సలహాలు, సూచనలు ఇస్తున్నట్లే ఏ విషయమైనా చెప్పాలని సలహా ఇస్తున్నారు. ఇంట్లో పనులు లేదా ఉద్యోగం రీత్యా మీరు టైం లేకున్నా.. రోజులో కొంత సమయం వాళ్లకు కేటాయించామంటున్నారు. ఇది మీ మధ్య బంధాన్ని బలపరుస్తుందని వివరిస్తున్నారు. పిల్లలూ ఆలోచించండి :ఆ ఉద్దేశం తెలుసుకోండి : పేరెంట్స్ అనుభవంతో చెబుతారు. సలహాలు ఇవ్వడం, ఆంక్షలు పెట్టడం వెనుక ఉద్దేశం మీ సంక్షేమమే ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే, వాళ్లేం చెబుతున్నారో ఓ సారి వినాలంటున్నారు. వారి బాధ, ఆందోళనల్ని అర్థం చేసుకోమని పేర్కొంటున్నారు. ఆ తర్వాత వాళ్లకు ఏం చెప్పాలి? ఎలాంటి భరోసా ఇవ్వాలనేది మీకే తెలుస్తుందని వివరిస్తున్నారు.ఉక్రోషం వద్దు : అనుకున్నది సాధించాలనే పంతం ఉండటం మంచిదే. కానీ, ఈ ఉక్రోషం కాస్తా కోపంగా మారితే.. మాటలే తూటాలవుతాయంటున్నారు నిపుణులు. ఆ ఒత్తిడిలో ఎదుటివారు నొచ్చుకునేలా దూసుకెళ్తాయని చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎదిరించడం, వాదించడం వల్ల సమస్య మరింత పెద్దది అవుతుందని పేర్కొంటున్నారు. మీరు చెప్పాలనుకున్న విషయం ఏదైనా శాంతంగా చెప్పామని సూచిస్తున్నారు. మీరు కోరింది ఏదైనా ఇప్పుడే కావాలని తెలియజేస్తున్నారు. ఈ రోజే చేయాలని అనొద్దట. వారికి ఆలోచించుకునే అవకాశం ఇవ్వాలని చెబుతున్నారు. మీరు టైం తీసుకోమంటున్నారు. వారి ప్రశ్నలకు సమాధానం చెప్పితే.. కచ్చితంగా మిమ్మల్ని అర్థం చేసుకుంటారట.స్పష్టంగా చెప్పండి : మీ మనసులో వంద కోరికలు, ఆలోచనలు ఉండొచ్చు. వాటిని లోపలే ఉంచుకుని బయటికి మాత్రం వేరే విషయాలపై గొడవపడటం వల్ల ఉపయోగం ఉండదంటున్నారు నిపుణులు. మీరేం అనుకుంటున్నారో వారితో ధైర్యంగా చెప్పామని చెబుతున్నారు. అంతేకాదు, ఆ పని చేయడం వల్ల మీ హద్దుల్ని మరిచిపోననే విషయంలో వారికి భరోసా ఇవ్వమంటున్నారు. అప్పుడు వాళ్లూ మిమ్మల్ని నమ్ముతారని వివరిస్తున్నారు.రాజీ పడాల్సిందే : పేరెంట్స్, టీనేజర్లు ఇద్దరూ కొన్నిసార్లు రాజీ పడాలంటున్నారు నిపుణులు. ఎలాగంటే, ఫ్రెండ్స్?తో ఎక్కువ సమయం గడపాలనుకుంటే.. పేరెంట్స్ పెట్టిన సమయ పరిమితిని అంగీకరించాలని సలహా ఇస్తున్నారు. ఎలాంటి బంధంలోనైనా సర్దుకుపోయినప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొంటున్నారు. సలహా తీసుకోండి : ప్రతి సమస్యనూ మేమే పరిష్కరించుకోగలమని అనుకోవద్దంటున్నారు నిపుణులు. కొన్నింటికి అనుభవం అవసరమని చెబుతున్నారు. అందుకే, కష్టాన్ని, ఇబ్బందుల్ని మనసులో పెట్టుకోవద్దని తెలియజేస్తున్నారు. అమ్మానాన్నలతో మనసు విప్పి మాట్లాడటం, సలహా తీసుకోవడం మంచిదట.టీనేజీ పిల్లలు స్వతంత్రంగా ఉండాలనుకోవడం, ఫ్రెండ్స్?తో గడపాలనుకోవడం సర్వసాధారణం. ఆ మార్పుని పేరెంట్స్? గుర్తించడమే కాదు, అంగీకరించాలంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో మీ పిల్లలు చేసే పనులు మీకు నచ్చకపోవచ్చుట. కానీ, అవి హానికరం కానంత వరకూ చూసి చూడనట్లు వదిలేయడమే మేలని చెబుతున్నారు. అదే సమయంలో పొరపాటు జరిగినా సరే, పిల్లలు వచ్చి చెప్పుకొనే కమ్యూనికేషన్ మీ మధ్య ఉండాలని సూచిస్తున్నారు. అలాగే, పిల్లలు కూడా ఓ విషయాన్ని అర్థం చేసుకోవాలని సలహా ఇస్తున్నారు. ఈ వయసులో ఉత్సాహం, ఉద్రేకం అన్నీ ఎక్కువగానే ఉంటాయట. మీరు చేసే పని ఏదైనా సరే.. మీ కల్చర్, విలువలు, కుటుంబ పరిస్థితులకి సరిపడుతుందా? మీ ఫ్యామిలీ అంగీకరిస్తుందా అన్నది ఆలోచించుకోవాలని పేర్కొంటున్నారు. అలా కాకుండా ఇతరుల్లా మీరు ఉండాలనుకోవడం, పీర్ ప్రెజర్?లో పడి ఎదుటి వారిలా మీరూ ఉండాలని ప్రయత్నించడం మంచిది కాదని తెలియజేస్తున్నారు. ఏ సమస్య ఉన్న పేరెంట్స్?తో చెబితే సరిపోతుందని సూచిస్తున్నారు. వాళ్లు అర్థం చేసుకోవడం లేదనిపిస్తే అవసరాన్ని బట్టి మానసిక నిపుణుల సాయం తీసుకోవడం మంచిదట.

# పౌర్ణమికి ముందు కుబేర పూజ- ఇలా చేస్తే అష్టైశ్వర్యాలు మీ సొంతం!

ఐశ్వర్యానికి అధిపతియైన కుబేరుని భక్తితో పూజించే వారికి సకల సంపదలతో పాటు ఆయురారోగ్య ఐశ్వర్య భాగ్యాలు కలుగుతాయని పురాణాలు చెబుతున్నాయి. మరి భాగ్యాలను ప్రసాదించే కుబేరుని ఎప్పుడు పూజించాలి? ఎలా పూజిస్తే అదృష్టం వరిస్తుందో ఈ కథనంతో తెలుసుకుందాం.

**ఎవరీ కుబేరుడు?**

సహజంగా కుబేరుని పేరు వినగానే వేంకటేశ్వర స్వామికి అప్పిచ్చిన వాడిగా మాత్రమే గుర్తొస్తుంది. సాక్షాత్తు శ్రీమన్నారాయణుని స్వరూపం, లక్ష్మీదేవికి పతి అయిన వేంకటేశ్వర స్వామి అంతటివానికే అప్పిచ్చాడంటే కుబేరుడు మహా ధనవంతుడని తెలుస్తోంది. మన నిత్యజీవితంలో డబ్బున్న మారాజుల్ని కుబేరులతో పోలుస్తాం. సిరి సంపదలకు, నవ నిధులకు అధిపతి అయిన కుబేరుడు ఉత్తర దిక్పాలకుడు. అథర్వణ వేదం ప్రకారం ఈయన గుహ్యాధిపుడు. కుబేరుడు అంటే 'కు' అంటే అవలక్షణాలున్న, 'బేరం' అంటే శరీరము కలవాడు అని అర్థం.

పురాణాల ప్రకారం కుబేరుని స్వరూపం కుబేరుడు పేరుకి తగ్గట్టుగానే పొట్టిగా, పెద్ద పొట్టతో, మూడు కాళ్లు, ఒకే కన్ను, ఎనిమిది పళ్ళతో ఉంటాడని, ముఖము ఎడమ వైపుకి వాలినట్టు ఉంటుందనీ మన పురాణాలలో వివరించి ఉంది. శివ పురాణం, మత్స్య, స్కంద పురాణాల ప్రకారం, కుబేరుని శరీరం వినాయకుని పోలి ఉంటుందని తెలుస్తోంది.

**కుబేరుని జననం**

కైలాసం వద్ద ఉండే అలకానగరం కుబేరుని నివాస స్థలం. భరద్వాజ మహర్షి తన కుమార్తె అయిన దేవవర్ణిని విశ్రవునికిచ్చి వివాహం జరిపించారు. వీరిరువురికి జన్మించిన వాడే . విశ్రవుని కుమారుడు కాబట్టి ఇతనికి వైశ్రవణుడని పేరు. ఈ వైశ్రవణుడే కుబేరుడు.

**సకలజన పూజనీయుడు**

హిందువులే కాక, బౌద్ధ, జైన మతాల వారు కూడా అధికంగా పూజించే దైవం కుబేరుడు. బౌద్ధులు ఈయనని వైశ్రవణుడు లేదా జంభాలుడు అని పిలుస్తారు. ఈ విశ్వంలో అనేక సంపదలున్నాయి. అయితే ఆ సంపద ఏదైనా, అది ఏ రూపంలో ఉన్నప్పటికీ దానికి అధిపతి మాత్రం కుబేరుడే !

**నవనిధులు**

మన పురాణాల ప్రకారం నవనిధులనే గొప్ప సంపదలున్నాయి. అవే పద్మనిధి, మహాపద్మ నిధి, శంఖనిధి, మకరనిధి, కచ్ఛపనిధి, ముకుందనిధి, కుందనిధి, నీలనిధి, వర్చసనిధి అనే వాటిని 'నవ నిధులు' అంటారు. ఈ




నవనిధులు కుబేరుని అధీనంలో వుంటాయి. సాక్షాత్తు శ్రీమన్నారాయణుడి అర్చావతారమైన శ్రీ వేంకటేశ్వరస్వామి కూడా తన వివాహానికి అవసరమైన ధనాన్ని కుబేరుని నుంచే అప్పుగా తీసుకున్నాడు. అలాంటి కుబేరుడి అనుగ్రహం లభిస్తే అంతకన్నా అదృష్టం ఏముంటుంది? ఐశ్వర్యానికి అధిపతియైన కుబేరుని భక్తితో పూజించుకునే వారికి సకల సంపదలతో పాటు ఆయురారోగ్య భాగ్యాలు కలుగుతాయని విశ్వాసం. మరి కుబేరుని ఎలా పూజిస్తే అదృష్టం వరిస్తుందో తెలుసుకుందాం.

**కుబేరుని పూజా విధి**

శుక్రవారం పౌర్ణమి కలిసి వచ్చిన రోజు కానీ, శుక్రవారం దశమి తిథి రోజుకాని, లేదా పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం రోజు కానీ కుబేర పూజ చేయడం శ్రేష్టం. ముఖ్యంగా అధికమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం కుబేర పూజ చేయడం అన్ని విధాలా శ్రేష్టమని పండితులు చెబుతున్నారు. మే 29, అధికమాసంలో పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం ఈ పూజ చేయడం శుభకరం. ఈ రోజు సూర్యోదయంతో తలారా స్నానం చేసి పూజామందిరాన్ని శుభ్రం చేసుకుని ఇల్లంతా సువాసన భరితమైన ధూపాన్ని వేయాలి. ప్రశాంతమైన మనసుతో పూజ ప్రారంభించాలి. రాహుకాలం, యమగండం లేని సమయంలో పూజ ప్రారంభించాలి. కుబేరుని అనుగ్రహం కోసం చేసే ఈ పూజ వీలైనంత వరకు శుక్రవారం సంధ్యా సమయంలో చేయడం అధిక ఫలాన్ని ఇస్తుందని శాస్త్రం చెబుతోంది.

**పూజకు ఇలా సిద్ధమవుదాం**

పూజామందిరంలో తూర్పు దిశలో పద్మాసనంలో కూర్చోవాలి. ముందుగా చెక్కతో చేసిన పీటపై పసుపు లేదా ఎర్రటి వస్త్రాన్ని పరచాలి. పసుపు, కుంకుమ, కొబ్బరికాయ, చందనం, అరటి ఆకు, మామిడాకులు, తమలపాకులు, ఫల పుష్పాలు, సాంబ్రాణి, కర్పూరం, నవధాన్యాలు, అరటి పండ్లు ముందుగా సిద్ధం చేసుకుని ఉంచుకోవాలి.

**కలశపూజ**

ఒక రాగి చెంబులో కానీ, వెండి చెంబులో కానీ శుద్ధ జలాన్ని నింపి, అందులో కొంచెం పసుపు, కుంకుమ, అక్షింతలు, రూపాయి నాణెం వేసి కలశాన్ని సిద్ధం చేసుకోవాలి. ముందుగా సిద్ధం చేసుకున్న పీటపై గణపతిని, కులదైవాన్ని, కుబేరుని యంత్రం, ధన్వంతరీ భగవానులను చిత్రపటాలను ప్రతిష్ఠించుకోవాలి. కలశం ఎదురుగా నెయ్యితో దీపాలు వెలిగించాలి. ముందుగా భూమి పూజ, కలశ పూజ శాస్త్రోక్తంగా చేయాలి.

**గణపతి పూజ**

ముందుగా విఘ్నాలు తొలగించమని ప్రార్ధిస్తూ గణాధిపతిని పూజించాలి. పసుపు గణపతిని తయారు చేసి గణేశుని షోడశ నామాలతో పూజించాలి. అనంతరం వినాయకుని పంచామృతాలతో అభిషేకించాలి. ఓం గం గణపతయే నమః అని ఐదు సార్లు జపించాలి. ఒక తమలపాకులో చిన్న బెల్లం ముక్కను ఉంచి గణనాథునికి నివేదించి నమస్కరించుకోవాలి.

**ఇంట్లోని నిధి పూజ**

గణపతి పూజ పూర్తయ్యాక మన ఇంట్లో ఉన్న బంగారు లేదా వెండి ఆభరణాలను పవిత్ర జలాలతో శుభ్రంగా కడిగి పూజలో ఉంచాలి. అలాగే కాంస్యం లేదా ఇత్తడి ఆభరణాలుంటే వాటిని కూడా శుభ్రం చేసి పూజలో ఉంచాలి. బంగారు వెండి ఆభరణాలను పసుపు, అక్షింతలతో పూజించాలి. అలాగే కాంస్యం లేదా ఇత్తడి ఆభరణాలను కుంకుమ, సింధూరం, అక్షింతలతో పూజించాలి.

కుబేరుని యంత్రం పూజ

కుబేరుని యంత్రాన్ని భక్తిశ్రద్ధలతో అక్షింతలతో, పారిజాత పూలతో కుబేర అష్టోత్తరాన్ని పఠిస్తూ పూజించాలి. అనంతరం ఓం శ్రీ కుబేరాయ నమః, ఓం గళ హారతి ఇచ్చి నమస్కరించుకోవాలి.

కుబేర పూజాఫలం

విశేషమైన శుభ ఫలితాలనిచ్చే ఈ కుబేర పూజ భక్తిశ్రద్ధలతో ఆచరించడం వలన ఎన్నో జన్మల నుంచి వెంటాడుతూ వస్తున్న దారిద్ర్యం తొలగుతుంది. ఈ పూజ చేసిన వారి వంశంలో

# అభిషేక్ శర్మ హాఫ్ సెంచరీ రద్దు



ఐర్లాండ్ పర్యటనను టీమిండియా ఓటమితో ప్రారంభించింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన భారత్ 34 పరుగుల తేడాతో ఓడి ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న సంగతి తెలిసిందే. ఐర్లాండ్ విధించిన 183 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా ఛేదించలేకపోయింది. 148 పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. భారత్ జట్టులో అభిషేక్ శర్మ మినహా అంతా విఫలమయ్యారు.అయితే ఈ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ హాఫ్ సెంచరీ అనూహ్యంగా రద్దయ్యింది. ఐర్లాండ్ బౌలర్ లియామ్ మెక్‌కార్తీ వేసిన 8వ ఓవర్‌లో సింగిల్ తీయడం ద్వారా అభిషేక్ శర్మ 19 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ సమయంలో అభిషేక్ శర్మ స్కోర్‌ను 50 గా చూపించడంతో అతను సెలెబ్రేట్ చేసుకున్నాడు. భారత ఆటగాళ్లు కూడా డగౌట్‌లో నిలబడి అభిషేక్‌ను అభినందించాడు.ఆ మరుసటి బంతికే డీప్ మిడ్ వికెట్‌లో బెంజమిన్ కల్లిస్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఆ సమయంలోనూ స్కోర్ కార్డులో అభిషేక్ శర్మ స్కోర్‌ను 20 బంతుల్లో 50 పరుగులుగా చూపించారు. అయితే రెండో ఓవర్‌లో లెగ్ బై సవరణ కారణంగా అభిషేక్ శర్మ హాఫ్ సెంచరీ కాస్త 49 పరుగులుగా మారింది. భారత ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లో ఐర్లాండ్ పేసర్ జయ్ మూంద్రా వేసిన ఆఖరి బంతి షార్ట్ ఫైన్ లెగ్ వైపు వెళ్లగా అభిషేక్ శర్మ సింగిల్ తీసాడు.ఆన్ ఫీల్డ్ అంపైర్ దానిని బ్యాట్‌కు తగిలిన పరుగుగా ప్రకటించాడు. కానీ అది లెగ్ బై అని తేలడంతో అభిషేక్ శర్మ హాఫ్ సెంచరీ నుంచి ఆ పరుగును తొలగించారు. దాంతో అతని హాఫ్ సెంచరీ కాస్త 49 పరుగులకు తగ్గింది.183 పరుగుల లక్ష్య ఛేదనలో అభిషేక్ శర్మ ఒక్కడే ఒంటరి పోరాటం చేశాడు. సంజూ శాంసన్(5), ఇషాన్ కిషన్(1), శ్రేయస్ అయ్యర్(3) పవర్ ప్లేలోనే వెనుదిరిగినా తనదైన శైలిలో బ్యాటింగ్‌తో చెలరేగాడు. కానీ అతన్ని మెక్‌కార్తీ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చి భారత్ పతనాన్ని శాసించాడు. ఆ తర్వాత తిలక్ వర్మ(21 బంతుల్లో 3 ఫోర్లతో 19), వాషింగ్టన్ సుందర్(12 బంతుల్లో 9) విఫలమవ్వగా.. శివమ్ దూబే(25) కాస్తా పోరాడాడు. కానీ ఐర్లాండ్ బౌలర్లు అవకాశం ఇవ్వకుండా వరుసగా వికెట్లు తీసి భారత్ పతనాన్ని శాసించారు. అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్‌పై ఐర్లాండ్‌కు ఇదే తొలి విజయం. 11 ప్రయత్నాల తర్వాత భారత్‌ను ఓడించి ఐర్లాండ్ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇరు జట్ల మధ్య రెండో టీ20 ఆదివారం జరగనుంది.

# ప్రణాళికలకు తగ్గట్లు బౌలింగ్ చేయలేదు

## టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్



మిడిల్ ఓవర్లలో ప్రణాళికలకు తగ్గట్లు బౌలింగ్ చేయకపోవడం తమ పతనాన్ని శాసించిందని టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అన్నాడు. మిడిల్ ఓవర్లలో కట్టడిగా బౌలింగ్ చేసి ప్రత్యర్థిని 140 పరుగులకు కట్టడి చేసి ఉంటే లక్ష్యాన్ని ఛేదించడం సులువయ్యేదని తెలిపాడు.రెండు టీ20ల సిరీస్‌లో భాగంగా ఐర్లాండ్‌తో శుక్రవారం జరిగిన తొలి మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన భారత్ 34 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన శ్రేయస్ అయ్యర్..బ్యాటింగ్ కంటే బౌలింగ్ వైఫల్యమే తమ ఓటమికి ప్రధాన కారణమని చెప్పుకొచ్చాడు. గ్రౌండ్‌కు తగ్గట్లు బౌలింగ్ చేయాలేకపోయామని తెలిపాడు.'ఆరంభంలో మా బౌలర్లు చాలా బాగా బౌలింగ్ చేశారు. వారికి పిచ్ నుంచి స్వింగ్ లభించింది. రెండు వికెట్లు కూడా తీశారు. దాంతో మాకు అద్భుతమైన ఆరంభం దక్కింది. కానీ మిడిల్ ఓవర్లలో మా ప్రణాళికలను సరిగ్గా అమలు చేయలేకపోయాం. ఈ గ్రౌండ్ బౌండరీలు చాలా చిన్నవని తెలిసినప్పటికీ, స్ట్రెయిట్ షాట్లు ఆడేలా బంతులు వేసాం. డెత్ ఓవర్లలో మా బౌలర్లు తిరిగి పుంజుకున్నారు. మాకు లభించిన ఆరంభాన్ని బట్టి చూస్తే.. ఐర్లాండ్‌ను 140 పరుగులకు కట్టడి చేసి ఉంటే ఛేజ్ చేయడానికి సులువయ్యేది. ఫలితం ఎలా ఉన్నప్పటికీ.. ఇక్కడ ఆడటం ఒక గొప్ప అనుభవం. ఈ వాతావరణ పరిస్థితుల్లో ఆడే అవకాశం మాకు దక్కింది. పిచ్ ఎలా ఉందనే దానిపై ఒక స్పష్టమైన అవగాహన వచ్చింది. కెప్టెన్‌గా నాకైతే ఇది మంచి అనుభవమే. సుదీర్ఘ విరామం తర్వాత ఆడటం వల్ల కూడా మా జట్టు కాస్త తడబడింది. ఈ మ్యాచ్ ఫలితాన్ని వీలైనంత త్వరగా మర్చిపోయి.. తదుపరి మ్యాచ్ కోసం సిద్ధమవుతాం. అయితే ఈ ఓటమి నుంచి మేం నేర్చుకోవాల్సింది చాలా ఉంది. తదుపరి మ్యాచ్‌లో సరికొత్త ఉత్సాహం,రెట్టింపు బలంతో బరిలోకి దిగుతాం.హర్షిత్ రాణా , శివమ్ దూబే అద్భుతంగా బౌలింగ్ చేశారు. పిచ్ నుంచి వారికి సహకారం లభించింది. శివం విషయానికి వస్తే.. అతను గతంలోనూ చాలా కీలకమైన ఓవర్లు వేశాడు. అందువల్ల నేను అతన్ని ఎల్లప్పుడూ సపోర్ట్ చేస్తాను. నేను దేశవాళీ క్రికెట్‌లోనూ అతనితో కలిసి ఆడాను కాబట్టి అతని బలాలు, బలహీనతలు నాకు బాగా తెలుసు. అలాగే హర్షిత్ రాణా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. గాయం నుంచి కోలుకుని వచ్చి.. ఈ స్థాయిలో రాణించడం చాలా గొప్ప విషయం.క్రికెట్‌లో ఈ విషయాన్ని అంత తేలికగా తీసుకోలేం. మైదానంలోకి అడుగుపెట్టగానే మ్యాచ్‌లు గెలవడం సాధ్యం కాదు. ఇక్కడ కష్టపడాలి, ఆ క్షణంలో ఆటపైనే దృష్టి పెట్టాలి. నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా.. ఎప్పుడూ ప్రస్తుతంలోనే జీవించాలి. ప్రత్యర్థిని దెబ్బతీసే అవకాశం వచ్చినప్పుడు, దాన్ని ఖచ్చితంగా ఉపయోగించుకోవాలి. ఏ ఒక్క క్షణాన్ని లేదా పరిస్థితిని కూడా ఎప్పుడూ నిర్లక్ష్యం చేయకూడదు. తదుపరి మ్యాచ్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాం.'అని అయ్యర్ చెప్పుకొచ్చాడు.ఈ గెలుపుతో ఐర్లాండ్ చరిత్ర సృష్టించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్‌పై తొలి విజయాన్ని నమోదు చేసింది. గత 8 ప్రయత్నాల్లో దక్కని విజయం ఈ మ్యాచ్‌లో వరించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 182 పరుగులు చేసింది. అనంతరం భారత్ 18.5 ఓవర్లలో 148 పరుగులకు ఆలౌటై ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. అభిషేక్ శర్మ(20 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 49) రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ఐర్లాండ్ బౌలర్లలో మ్యాట్ హోల్డ్లార్డ్(3/28), మాథ్యూ హంప్రేస్(3/38) మూడేసి వికెట్లతో భారత్ పతనాన్ని శాసించారు.



# రెండో మ్యాచ్‌కు టీమిండియాలో 3 కీలక మార్పులు

తొలి టీ20 మ్యాచ్‌లో పసికూన ఐర్లాండ్ చేతిలో తగిలిన ఘోర పరాజయం తర్వాత భారత క్రికెట్ జట్టు యాజమాన్యం అప్రమత్తమైంది. సిరీస్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే రెండో మ్యాచ్‌లో ఖచ్చితంగా గెలవాల్సిన పరిస్థితి రావడంతో, కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ తుది జట్టులో మూడు కీలక మార్పులు చేయడానికి సిద్ధమైనట్లు విశ్వసనీయ సమాచారం అందుతోంది.మొదటి పోరులో ప్రపంచ ఛాంపియన్ హోదాకు ఏమాత్రం తగని రీతిలో టీమిండియా ఓటమి పాలవ్వడం అభిమానులతో పాటు మాజీ ఆటగాళ్లను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. బౌలింగ్ విభాగంలో క్రమశిక్షణ లోపించడం, బ్యాటింగ్‌లో చేతులెత్తేయడం జట్టు పతనానికి దారితీశాయి. ఈ నేపథ్యంలోనే తప్పులను సరిదిద్దుకుంటూ శనివారం జరగబోయే రెండో పోరు కోసం భారత్ సరికొత్త వ్యూహాలతో బరిలోకి దిగుతోంది. ఇందులో భాగంగానే ఫామ్‌లో లేని ఆటగాళ్లను పక్కనబెట్టి, యువ రక్తాన్ని మైదానంలోకి దించాలని మేనేజ్‌మెంట్ గట్టి నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.తొలి మ్యాచ్‌లో ఘోరంగా విఫలమై, ప్రపంచ రికార్డు స్థాయిలో పరుగులు సమర్పించుకున్న పేసర్ ప్రసిద్ధ్ కృష్ణపై వేటు పడటం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది.

# 2027 వరల్డ్ కప్‌కు రోహిత్ శర్మ వద్దు!

## మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్



టీమ్ఇండియా వన్డే జట్టులో మార్పులు చేర్పులపై ఎప్పుడూ ఏదో ఒక కాంట్రవర్సీ నడుస్తూనే ఉంటుంది. వచ్చే నెలలో ఇంగ్లాండ్‌తో జరగనున్న వన్డే సిరీస్ కోసం సెలక్టర్లు జట్టును ప్రకటించారు. ఈ జట్టులో సీనియర్ ఆటగాడు రోహిత్ శర్మకు చోటు దక్కడంతో రాబోయే 2027 వన్డే వరల్డ్ కప్ ప్రణాళికలపై అప్పుడే ఒక టాక్ మొదలైంది. మరో ఏడాదిన్నరలో జరగనున్న ఈ మెగా టోర్నీ సమయానికి రోహిత్ ఫామ్ అలాగే ఫిట్‌నెస్ ఎలా ఉంటాయనే దానిపై రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి. యశస్వీ జైస్వాల్ లాంటి యువ ఆటగాళ్లు గట్టి పోటీ ఇస్తున్న టైమ్‌లో రోహిత్‌ను కొనసాగిస్తారా లేదా అన్నది అసలు ప్రశ్న. ఇదే విషయంపై మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.ఒక స్పోర్ట్స్ ఛానెల్‌లో జరిగిన చర్చలో '2027 వరల్డ్ కప్‌లో రోహిత్ శర్మ ఆడే ఛాన్స్ ఉందా' అని యాంకర్ అడిగిన ప్రశ్నకు మంజ్రేకర్ చాలా ఓపెన్‌గా సమాధానం ఇచ్చారు. తాను చెప్పే మాటలు వివాదాస్పదం అవుతాయని తనకు తెలుసని, కానీ తాను ఎవరి గురించీ పట్టించుకోనని ఆయన అన్నారు. మనం ఇప్పుడు 2026 మధ్యలో ఉన్నామని, కానీ ఆ వరల్డ్ కప్ 2027 చివర్లో జరుగుతుందని గుర్తుచేశారు. ఆ సమయానికి ఇండియన్ టీమ్ దగ్గర చాలా ఆప్షన్స్ ఉంటాయని విరాట్ కోహ్లీ తన ఫిట్‌నెస్‌తో గట్టి పోటీ ఇస్తున్నాడని వివరించారు.జట్టును ఎంపిక చేసేటప్పుడు కేవలం రోహిత్ శర్మ విరాట్ కోహ్లీ లాంటి సీనియర్ల గురించే ఆలోచించడం కరెక్ట్ కాదని మంజ్రేకర్ అభిప్రాయపడ్డారు. 'ఇండియన్ క్రికెట్ భవిష్యత్తుకు ఏది మంచిది' అనే కోణంలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా 50 ఓవర్ల ఫార్మాట్‌లో ఓపెనింగ్ చేయడం అనేది జట్టులో స్ఫూర్తినిచ్చే ప్రోగ్రామ్ లాగా చూడాలని ఆయన చెప్పుకొచ్చారు. ఈ నేపథ్యంలో రోహిత్ శర్మ గురించి మాత్రమే ఆలోచించడం సరైన పద్ధతి కాదని ఆయన చాలా క్లియర్‌గా చెప్పారు.వన్డే ఫార్మాట్‌లో ఓపెనింగ్ చేసే అవకాశాన్ని ఫామ్‌లో ఉన్న కుర్రాళ్లకు ఇవ్వాలని మంజ్రేకర్ అన్నారు. కనీసం మరో 5 నుంచి 10 ఏళ్ల పాటు కెరీర్ ఉన్న యువ ఆటగాళ్లను ఓపెనర్లుగా ఎంకరేజ్ చేస్తే జట్టుకు ఎంతో లాభం చేకూరుతుందని వివరించారు. ఈ లెక్కలన్నీ పరిగణనలోకి తీసుకుంటే 2027 వరల్డ్ కప్ స్క్వాడ్‌లో తన ఛాయిస్ రోహిత్ శర్మ కానేకాదని మంజ్రేకర్ చాలా క్లారిటీగా తన అభిప్రాయాన్ని బయటపెట్టారు. జట్టు ప్రయోజనాల దృష్ట్యా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే తాను ఈ మాటలు చెబుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఇంగ్లాండ్‌తో జరగనున్న ఈ వన్డే సిరీస్ కోసం బీసీసీఐ ఇప్పటికే జట్టును ప్రకటించింది. గాయం కారణంగా అఫ్గానిస్థాన్ సిరీస్‌కు దూరమైన స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మళ్లీ జట్టులోకి వచ్చాడు. రోహిత్ శర్మ విరాట్ కోహ్లీలతో పాటు స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా కూడా జట్టులో చేరాడు. బుమ్రా నేతృత్వంలోని పేస్ విభాగంలో అర్ష్‌దీప్ సింగ్ ప్రసిద్ధ్ కృష్ణ హర్షిత్ రాణా గుర్నూర్ బ్రార్ లాంటి యువ బౌలర్లు ఉన్నారు. అలాగే స్పిన్ డిపార్ట్‌మెంట్‌ను కుల్దీప్ యాదవ్ అక్షర్ పటేల్ వాషింగ్టన్ సుందర్ చూసుకోనున్నారు. వికెట్ కీపర్లుగా కేఎల్ రాహుల్ ఇషాన్ కిషన్ ఎంపికయ్యారు. సెలక్టర్లు ప్రకటించిన ఈ వన్డే జట్టులో సీనియర్లు కుర్రాళ్ల కాంబినేషన్ చాలా బాగుందని దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ ప్రశంసించారు. సీనియర్ ఆటగాళ్లతో కలిసి ఆడే అవకాశం రావడం కుర్రాళ్లకు ఎంతో కలిసి వస్తుందని ఆయన అన్నారు. రాబోయే జనరేషన్ ఆటగాళ్లు తమ టాలెంట్ నిరూపించుకోవడానికి ఈ ఇంగ్లాండ్ టూర్ ఒక అద్భుతమైన అవకాశం అని తెలిపారు. సీనియర్ ఆటగాళ్లతో కలిసి డ్రెస్సింగ్ రూమ్ పంచుకోవడం వల్ల యంగ్ ప్లేయర్లు ఎన్నో కొత్త విషయాలు నేర్చుకుంటారని గావస్కర్ చెప్పుకొచ్చారు.

# హైదరాబాద్ హ్యాట్రిక్ విజయాలు



టీజీ20 లీగ్‌లో హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసింది. ఉప్పల్ వేదికగా శనివారం మెదక్ ఫాల్కన్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. ఫలితంగా 46 పరుగుల తేడాతో విజయం సాధించింది. 241 పరుగుల భారీ ఛేదనలో మెదక్ 20 ఓవర్లలో 194-9కు పరిమితమైంది. విక్రమ్ నాయక్ (75 పరుగులు) హాఫ్ సెంచరీ చేయగా, రవితేజ (31 పరుగులు) ఫర్వాలేదనిపించాడు. హైదరాబాద్ బౌలర్లలో అజయ్ దేవ్ 4 వికెట్లతో ప్రత్యర్థిని శాంసించాడు. ప్రణవ్ వర్మ 2, శ్రీనికేత్, నితిన్ నాయక్ చెరో 1 వికెట్ పడగొట్టారు. భారీ హాఫ్ సెంచరీతో చెలరేగిన హైదరాబాద్ బ్యాటర్ సాయి వికాస్ రెడ్డికి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.భారీ ఛేదనలో మెదక్‌కు తొలి ఓవర్లోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ నమన్ అగర్వాల్ (0) ను అజయ్ దేవ్ ఔట్ చేశాడు. 6.2 ఓవర్ వద్ద ఇషాన్ శర్మను ప్రణవ్ వర్మ పెవిలియన్‌కు చేర్చాడు. కానీ మరోవైపు క్రీజులో కుదురుకున్న విక్రమ్ హాఫ్ సెంచరీ సాధించాడు. దీంతో మెదక్ గేమ్‌లోనే ఉంది. అయితే 12.1 ఓవర్ వద్ద విక్రమ్‌ను నితిన్ నాయక్‌ను ఔట్ చేశాడు. క్రీజు నుంచి బయటకు వచ్చి షాట్ ఆడిన విక్రమ్‌ను కీపర్ స్టంపౌట్ చేశాడు. ఆ తర్వాత కెప్టెన్ రవితేజ కాసేపు పోరాడాడు. అతడిని అజయ్ వెనక్కిపంపాడు. ప్రణవ్ వర్మ 16వ ఓవర్లో నౌమన్ అహ్మద్ (2)ను ఔట్ చేశాడు.17వ ఓవర్లో మరోసారి అజయ్ హైదరాబాద్‌కు బ్రేక్ ఇచ్చాడు. ఒకే ఓవర్లో రెండు వికెట్లు తీశాడు. తొలి బంతికి బన్ని జగన్ (1)ను ఔట్ చేయగా, మూడో బంతికి శృంజిత్ రెడ్డి (2)ని పెవిలియన్‌కు చేర్చాడు. ఇలా క్రీజులోకి వచ్చిన బ్యాటర్లను స్వల్ప వ్యవధిలోనే ఔట్ చేయడంతో మెదక్ కష్టాల్లో పడింది. ఒక దశలో ఆలౌట్ అవుతుందని అనిపించింది. కానీ ఎర్రం వరుణ్ (38 పరుగులు) మెరుపు ఇన్నింగ్ ఆడాడు. అతడు 18వ ఓవర్లో నాలుగు ఫోర్లు, ఒక సిక్స్ బాదాడు. దీంతో ఆ ఓవర్లో మెదక్‌కు 23 పరుగులు వచ్చాయి. జోరుమీదున్న అతడిని తర్వాతి ఓవర్ రెండో బంతికి అజయ్ బోల్తా కొట్టించాడు. దీంతో మెదక్ తొమ్మిదో వికెట్ కోల్పోయింది. ఇక ఆఖరి ఓవర్లో నాలుగు పరుగులే వచ్చాయి. ఓవరాల్‌గా నాలుగు ఓవర్ల కోటాలో అజయ్ 20 పరుగులిచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టాడు.అంతకుముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 240 పరుగులు చేసింది. ఓపెనర్లు సాయి వికాస్ రెడ్డి (93) భారీ ఇన్నింగ్స్‌తో రాణించగా, కెప్టెన్ అభిరథ్ రెడ్డి (59) మరోసారి హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. గణేశ్ గడుగు (22 పరుగులు, 7 బంతుల్లో) మెరిశాడు. మెదక్ బౌలర్లలో విక్రమ్ నాయక్, అబ్బాస్ చెరో 2, ఎర్రం వరుణ్, కార్తికేయ, రవితేజ, అశ్విన్ రామ్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు.కాగా, ఈ విజయంతో టీజీ20 లీగ్ చరిత్రలో హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసిన తొలి జట్టుగా హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ రికార్డు సృష్టించింది. ఇప్పటిదాగా ఈ టోర్నీలో హైదరాబాద్ మూడు మ్యాచ్‌లు ఆడగా, మూడింట్లోనూ నెగ్గింది. మరే ఇతర జట్టు కూడా ఇప్పటిదాకా వరుసగా మూడు విజయాలు నమోదు చేయలేదు. ఇర ఈ విజయంతో పాయింట్ల పట్టికలో హైదరాబాద్ జట్టు అగ్రస్థానానికి దూసుకెళ్లింది. ప్రస్తుతం 6 పాయింట్లతో హైదరాబాద్ టాప్‌లో ఉంది. మరోవైపు, ఇప్పటిదాకా నాలుగు మ్యాచ్‌లు ఆడిన మెదక్‌కు ఇది హ్యాట్రిక్ ఓటమి. ఆ జట్టు తొలి మ్యాచ్‌లో వరంగల్‌పై నెగ్గింది. ఆ తర్వాత వరుసగా ఆడిన మూడు మ్యాచ్‌ల్లో రంగారెడ్డి, పాలమూరు, హైదరాబాద్ జట్లపై ఓడిపోయింది.



# సరికొత్త చరిత్ర సృష్టించిన కేప్ వెర్డే

2026 ఫిఫా ప్రపంచ కప్‌లో కేప్ వెర్డే సరికొత్త చరిత్ర సృష్టించింది. గ్రూప్ హెచ్ నుంచి ఈ జట్టు నాకౌట్ దశకు అర్హత సాధించింది. ఇప్పటిదాకా మూడు మ్యాచ్‌లు ఆడిన కేప్ వెర్డే ఒక్క మ్యాచ్‌లోనూ ఓటమి లేకుండా అన్నీ డ్రా చేసుకుంది. ఫలితంగా మూడు పాయింట్లతో ఈ గ్రూప్ నుంచి నాకౌట్‌కు దూసుకెళ్లింది. ఈ క్రమంలో ఫిఫా ప్రపంచ కప్‌లో నాకౌట్ దశకు అర్హత సాధించిన అత్యంత చిన్న దేశంగా కేప్ వెర్డే రికార్డు కొట్టింది. ఈ దేశ జనాభా 5 నుంచి 5.50 లక్షల మధ్యే కావడం గమనార్హం! ఈ ఫిఫా వరల్డ్‌కప్‌లో ఆడడం కేప్ వెర్డెకు ఇదే తొలిసారి కావడం విశేషం. ఫిఫాలో తొలిసారే ఆడుతున్న ఆ జట్టు అద్భుత ప్రదర్శన కనబరుస్తుంది. గ్రూప్ హెచ్ లో స్పెయిన్, ఉరుగ్వే, సౌది అరేబియా జట్లతో పాటు కేప్ వెర్డే ఉంది. ఇప్పటికే స్పెయిన్, ఉరుగ్వే లాంటి బలమైన జట్లను నిలువరించిన వెర్డే తాజాగా సౌది అరేబియాతో మ్యాచ్‌ను కూడా డ్రా చేసుకుంది. దీంతో ఆడిన మూడు మ్యాచ్‌ల్లో మూడు డ్రాలతో పట్టికలో (3 పాయింట్లు) రెండో స్థానం సొంతం చేసుకుంది. అలాగే ఒక్క మ్యాచ్‌లో కూడా విజయం సాధించకుండానే నాకౌట్‌కు చేరిన జట్టుగానూ కేప్ వెర్డే అరుదైన ఘనత సాధించింది. ఇలాంటి సందర్భాలు ఫిఫా చరిత్రలో చాలా అరుదుగా నమోదు అయ్యాయి. 1958లో వేల్స్, 1990లో ఐర్లాండ్, నెదర్లాండ్స్ అలాగే 1998లో చిలీ జట్లు 3 పాయింట్లతో నాకౌట్ దశకు చేరుకున్నాయి. ఇక 2010లోనూ ఇలాంటి సందర్భం జరిగినా, అప్పుడు న్యూజిలాండ్ నాకౌట్‌కు వెళ్లలేదు.



# రాకాలో లో రష్మిక

## నెగెటివ్ షేడ్‌లో ఉంటుందని ప్రచారం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'రాకా' గురించి ప్రస్తుతం సోషల్ మీడియాలో ఒక క్రేజీ అప్‌డేట్ తెగ హల్‌చల్ చేస్తోంది. 'పుష్ప', 'పుష్ప 2' చిత్రాలతో ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసిన అల్లు అర్జున్, రష్మిక మందన్న హిట్ కాంబో ఈ సినిమాతో మరోసారి రిపీట్ కాబోతున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో బలమైన వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈసారి వీరిద్దరి కాంబినేషన్ మరింత విభిన్నంగా ఉండబోతోందని సమాచారం.




ఇప్పటివరకు బన్నీతో కేవలం రొమాన్స్ చేసిన రష్మిక, ఈ సినిమాలో సరికొత్తగా నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతుందని ప్రచారం సాగుతోంది. కథను పూర్తిగా మలుపు తిప్పే ఒక కీలకమైన పాత్ర కోసం దర్శకుడు అట్లీ ఆమెను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ముంబైలో జరుగుతున్న భారీ యాక్షన్ షెడ్యూల్‌లో రష్మిక కూడా జాయిన్ అయినట్లు బాలీవుడ్ వర్గాల సమాచారం. 'పుష్ప' సిరీస్ బ్లాక్‌బస్టర్ హిట్ అవ్వడంతో అల్లు అర్జున్‌కి రష్మిక ఒక 'లక్కీ చార్మ్' అని, అందుకే ఆమెను ఈ ప్రాజెక్ట్‌లోకి తీసుకున్నారని ఫ్యాన్స్ భావిస్తున్నారు. కాగా, ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె ప్రధాన నాయికగా నటిస్తుండగా, రష్మికతో పాటు మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్ కూడా కీలక పాత్రలు పోషిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు బాలీవుడ్ కింగ్ ఖాన్ షారుక్ ఖాన్ కూడా ఈ సినిమాలో ఒక పవర్‌ఫుల్ క్యామియో రోల్‌లో మెరవనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రేజీ తారాగణంతో అంచనాలను పెంచేస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై చిత్ర యూనిట్ నుండి త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

# మైత్రీ మూవీ మేకర్స్‌లో నవీన్ పోలిశెట్టి

ద



టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నవీన్ పోలిశెట్టి తన తదుపరి క్రేజీ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించేందుకు సర్వం సిద్ధం చేసుకున్నాడు. 'అనగనగా ఒక రాజు' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, వంద కోట్ల క్లబ్‌లో చేరి తన మార్కెట్ స్టామినాను నిరూపించుకున్న నవీన్.. తన కొత్త సినిమాను లైన్‌లోపెట్టాడు. అగ్ర నిర్మాణ సంస్థ అయిన మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతుంది. నవీన్ పోలిశెట్టి మార్కెట్ పరిధిని దృష్టిలో ఉంచుకుని ఈ కలయికపై మైత్రీ సంస్థ చాలా నమ్మకంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన రాకముందే నవీన్ పోలిశెట్టి సోషల్ మీడియా వేదికగా చేసిన ఒక వినూత్న ప్రమోషన్ ప్రస్తుతం నెట్టింట సంచలనంగా మారింది. సినీ ఇండస్ట్రీలోని నలుగురు టాప్ కమర్షియల్ డైరెక్టర్స్ ప్రశాంత్ నీల్, సుకుమార్, లోకేష్ కనగరాజ్, మరియు రిషబ్ శెట్టిలతో కలిసి దిగిన ఒక అదిరిపోయే ఫన్నీ రీల్‌ను ఆయన షేర్ చేశాడు. ఈ దర్శకుల సినిమాల బాక్సాఫీస్ వసూళ్లను ఉద్దేశిస్తూ.. దీనిని తన కెరీర్‌లోనే అత్యంత ఖరీదైన 'రూ. 5000 కోట్ల ఫ్రేమ్' అని నవీన్ చమత్కరించాడు. ఈ వైరల్ వీడియో ద్వారా మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో తన తదుపరి చిత్రం రాబోతోందని నవీన్ క్లారిటీ ఇచ్చాడు. దీనికి స్పందనగా మైత్రీ మూవీ మేకర్స్ కూడా నవీన్‌ను తమ ప్రొడక్షన్ ఫ్యామిలీలోకి ఆహ్వానిస్తూ.. ఒక ఫుల్-ఆన్ ఎంటర్‌టైనర్ లోడింగ్ అవుతోందని వెల్లడించింది. అయితే ఈ సరికొత్త ప్రాజెక్ట్‌ను పూర్తి స్థాయి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించ నున్నారు. 'సైరన్' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న తమిళ దర్శకుడు ఆంటోనీ భాగ్యరాజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నట్లు సినీ వర్గాల్లో గట్టి ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం స్క్రిప్టింగ్, ప్రీ-ప్రొడక్షన్ పనులను వేగవంతం చేసిన చిత్ర బృందం, త్వరలోనే షూటింగ్‌ను ప్రారంభించి, వచ్చే ఏడాది ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ప్లాన్ చేస్తోంది. నవీన్ పోలిశెట్టి అద్భుతమైన కామిక్ టైమింగ్, ఆంటోనీ భాగ్యరాజ్ టేకింగ్, మరియు మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ విలువల కలయికలో రాబోతున్న ఈ చిత్రంపై ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# ఇరుముడి కట్టు పాట 29న విడుదల




మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా టాలెంటెడ్ డైరెక్టర్ శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న డివోషనల్ డ్రామా 'ఇరుముడి'. మైత్రీ మూవీ మేకర్స్, టి-సిరీస్ సంయుక్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్‌ను చిత్ర బృందం ప్రకటించింది. ఈ సినిమా నుంచి మొదటి పాట 'ఇరుముడి కట్టు' పాటను జూన్ 29వ తేదీన ఉదయం 11:07 గంటలకు విడుదల చేయబోతున్నట్లు ప్రకటించింది. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని ఈ ఆగస్ట్ 21న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తుండగా, సాయి కుమార్, బేబీ నక్షత్ర, విష్ణుశర్మ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాలో రవితేజ సరికొత్త డివోషనల్ లుక్‌లో కనిపించనున్నారు. ఒక తండ్రి, కూతురి మధ్య ఉండే ఎమోషనల్ బాండింగ్, అయ్యప్ప స్వామి మాల ధారణ ద్వారా ఒక వ్యక్తి జీవితంలో వచ్చే ఆధ్యాత్మిక మార్పుల చుట్టూ ఈ కథ తిరగనుంది. రవితేజ కెరీర్‌లోనే ఇదొక విభిన్నమైన చిత్రంగా నిలవబోతోంది.

# తమిళ చిత్ర పరిశ్రమలో మరో విషాదం

## నటుడు, దర్శకుడు భాగ్యరాజ్ హఠాన్మరణం



తమిళ చిత్ర పరిశ్రమలో మరో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ నటుడు, దర్శకుడు కె.భాగ్యరాజ్ (73) కన్నుమూశారు. గుండెపోటుతో శనివారం ఉదయం చెన్నైలో తుదిశ్వాస విడిచారు. తమిళ, తెలుగు భాషల్లో 75కు పైగా చిత్రాల్లో ఆయన నటించారు. 25 సినిమాలకు దర్శకత్వం వహించారు. అంతేకాదు.. సంగీత దర్శకుడిగా సింగర్‌గా కూడా ఆయన అలరించారు. చివరిగా ఆయన '35 చిన్న కథ కాదు', శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన 'కుబేర' చిత్రంలో సాధు పాత్రలో కనిపించారు. తమిళనాడులోని ఈరోడ్ జిల్లా వెల్లాంకోయిల్‌లో ఆయన జన్మించారు. 1981లో నటి ప్రవీణను వివాహం చేసుకున్నారు. కామెర్ల వ్యాధితో ఆమె 1983లో మరణించారు. ఆ తర్వాత 1984లో పూర్ణిమ జయరామ్‌ను పెళ్లాడారు. వీరిద్దరికీ ఇద్దరు సంతానం. కొడుకు శంతను భాగ్యరాజ్ హీరోగా చేస్తున్నారు. కూతురు శరణ్య 'పారిజాతం' వంటి కొన్ని సినిమాల్లో హీరోయిన్‌గా నటించారు. ప్రముఖ దర్శకుడు భారతీరాజా వద్ద '16 వయదినిలే' (తెలుగులో పదహారేళ్ల వయసు) చిత్రానికి సహాయ దర్శకుడిగా కెరీర్ ప్రారంభించారు భాగ్యరాజ్. ఆ సినిమాలో ఒక చిన్న పాత్రలోనూ మెరిశారు. 1979లో 'సువరిల్లాద చిత్రంగళ్' సినిమాతో దర్శకుడిగా మారారు. ఆ తర్వాత హీరోగా, దర్శకుడిగా ఆయన చేసిన ప్రయోగాలన్నీ సక్సెస్ అయ్యాయి. 'అన్థా 7 నాట్కళ్' (రాధా కళ్యాణం), 'ముంధానై ముడిచ్చు' (మూడు ముళ్ళు), 'దూరల్ నిన్ను పోచ్చు' వంటి చిత్రాలు బ్లాక్‌బస్టర్స్‌గా నిలిచాయి. తమిళంలో ఆయన రూపొందించిన ఎన్నో కథలు తెలుగు, హిందీ భాషల్లోకి రీమేక్ అయ్యాయి. అమితాబ్ బచ్చన్ నటించిన 'ఆఖరి రాస్తా' చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే భాగ్యరాజ్ అందించడం విశేషం. భాగ్యరాజ్ కేవలం సినీ రంగానికే పరిమితం కాలేదు. ఆయన 'భాగ్యవారపత్రిక'కు సంపాదకుడిగా వ్యవహరించడమే కాకుండా పలు నవలలు కూడా రచించారు. కథా రచయితగా, దర్శకుడిగా, నటుడిగా బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించి దక్షిణ భారత సినీ పరిశ్రమలో ప్రత్యేక స్థానం సంపాదించారు. భాగ్యరాజను ఇండియన్ సినిమాలో 'కింగ్ ఆఫ్ స్క్రీన్ ప్లే' అని పిలుస్తుంటారు. భాగ్యరాజ్ మరణంతో తమిళ సినీ పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతిపట్ల సినీ ప్రముఖులు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ నివాళులు అర్పించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ సోషల్ మీడియా వేదికగా సంతాపం ప్రకటించారు.

# ఇడుపు కాయితం మూవీ టైటిల్‌పై రచ్చ

## టైటిల్ మార్చేది లేదన్న బన్నీవాసు

ఒక సినిమా విడుదలైన తర్వాత అందులోని పాత్రలు, సన్నివేశాలు, సంభాషణలపై చర్చ.. వివాదాలకు దారి తీయడం ఇప్పటివరకూ చూశాం. ఇటీవల కాలంలో టైటిల్‌తోనే చర్చకు దారితీసిన మూవీ 'ఇడుపు కాయితం'. సోషల్ మీడియాలో పనిగట్టుకుని కొందరు పెట్టిన పోస్టులు వివాదానికి దారితీశాయి. సినిమా భాష, యాస, టైటిల్స్ విషయంలో రెండు వర్గాలుగా విడిపోయి.. ఒకరిపై ఒకరు ఆరోపణలు, విమర్శలకు దిగారు. ఈ క్రమంలో చిత్ర నిర్మాత బన్ని వాస్ స్పందించారు. ఇది ఒక ప్రాంతానికి పరిమితమయ్యే కథ కాదని, కథను బట్టే టైటిల్ ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం వివాదం నేపథ్యంలో టైటిల్, కథను మార్చే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఏ సినిమాకైనా కథ, దాని నేపథ్యం బట్టే టైటిల్ ఉంటుంది. దీనిపై ఇక చర్చ అనవసరం. షూటింగ్ పూర్తయి విడుదలైన తర్వాత సినిమానే మాట్లాడుతుంది. ఆంధ్రా, తెలంగాణ ఎవరైనా సరే సినిమా నచ్చితేనే చూస్తారు. నచ్చకపోతే చూడరు. నేను చేయాల్సింది సినిమాను బాగా తీయడంపై దృష్టి పెట్టడమే. ప్రస్తుతం ఈ వివాదం వల్ల సినిమాకు కొంత ఇబ్బంది కలిగిన మాట వాస్తవం. రేపు సినిమా బాగుంటే అన్నీ సర్దుకుంటాయి. ఇది ఒక ప్రాంతానికి పరిమితమయ్యే కథ కాదు. నాకు పూర్తి నమ్మకం ఉంది. దర్శకుడు వచ్చిన ప్రాంతం, చూసిన వాస్తవ సంఘటనల నుంచి రాసుకున్న కథ ఇది అన్నారు. ప్రియదర్శి, నాగదుర్గ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీకి వంశీరెడ్డి దొండపాటి దర్శకుడు. ఇడుపు కాయితం అంటే విడాకుల పత్రం.. భార్యాభర్తలు విడిపోవడానికి పెద్దల సమక్షంలో కుదుర్చుకున్న ఒప్పంద పత్రం. ఇప్పుడు దంపతులు విడిపోవాలనుకుంటే కోర్టులు చుట్టూ తిరుగుతున్నారు. కానీ, కొద్ది కాలం కిందట కలిసి బతకలేమని నిర్ణయించుకున్న దంపతులు పెద్ద మనుషుల సమక్షంలో విడిపోవడానికి ఒక ఒప్పందం చేసుకునే వారు. దీన్నే ఇడుపు కాయితం అని పిలిచేవారు. ఇప్పటికీ తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇడుపు కాయితం రాసుకొని విడిపోతున్న జంటలున్నాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కువగా వినిపిస్తున్న పదాల్లో 'ఇడుపు కాయితం' ఒకటి. ప్రియదర్శి హీరోగా తెరకెక్కుతున్న కొత్త సినిమా టైటిల్‌గా ఈ పదాన్ని ప్రకటించిన తర్వాత దీనిపై పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. కొందరు ఈ పదానికి అర్థం ఏమిటని వెతుకుతుండగా, మరికొందరు దీనిపై సోషల్ మీడియాలో చర్చలు, వాదోపవాదాలు మొదలుపెట్టారు. దీంతో 'ఇడుపు కాయితం' అనే పదం ఒక్కసారిగా ట్రెండింగ్‌లోకి వచ్చింది.




-----------

# టాలీవుడ్‌లో అదృష్టాన్ని పరీక్షించుకోనున్న 'వందేమాతరం' తనయుడు



టాలీవుడ్‌లో వారసుల రాక కొత్తేమీ కాదు. ఇప్పటికే ఎంతో మంది స్టార్లు, టెక్నీషియన్ల పిల్లలు ఇండస్ట్రీలో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఇప్పుడు ఈ జాబితాలోకి మరో యువకుడు చేరాడు. ప్రముఖ సంగీత దర్శకుడు వందేమాతరం శ్రీనివాస్ కుమారుడు సుస్వర తరంగ్ హీరోగా వెండితెరకు పరిచయం కాబోతున్నాడు.సుస్వర తరంగ్ హీరోగా వీరేష్ కోకా దర్శకత్వంలో ఓ రొమాంటిక్ థ్రిల్లర్ తెరకెక్కుతోంది. సురవి విజన్స్ బ్యానర్‌పై పి. చక్రధర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా శుక్రవారం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ దర్శకుడు డాలీ క్లాప్ కొట్టగా, గంటా రవితేజ (టీడీపీ నేత గంటా శ్రీనివాసరావు కుమారుడు) కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ప్రముఖ నిర్మాత నల్లమలుపు బుజ్జి చిత్రబృందానికి స్క్రిప్ట్ అందజేశారు. ఈ చిత్రంలో సుస్వర తరంగ్ సరసన దివ్యాని మొండల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఎస్. చంద్రశేఖరన్ సినిమాటోగ్రాఫర్‌గా, బిబిన్ అశోక్ సంగీత దర్శకుడిగా, నిరంజన్ దేవరమానే ఎడిటర్‌గా వ్యవహరించనున్నారు. ఈ నెల 29 నుంచి సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని చిత్ర యూనిట్ వెల్లడించింది. తండ్రిలాగే తనయుడు కూడా ఇండస్ట్రీలో మంచి పేరు తెచ్చుకుంటాడో లేదో చూడాలి.



Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com